
నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 24, ఆగష్టు 2025 | 16 పేజీలు





2 లో..

## వ్యవసాయ కళాశాలకు మా భూములు వద్దు

మంత్రిగారు మా పొట్టలు కొట్టొద్దు ... ఆర్డీవో కార్యాలయం ముందు రైతుల ధర్నా, నిరసన





ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు

# పాఠశాలలకు స్వచ్ఛ పురస్కారాలు

సెప్టెంబర్ 30 లోపు రిజిస్ట్రేషన్‌కు గడువు

పరిశీలనకు ప్రత్యేక బృందాలు

**రూ. లక్ష చొప్పున నగదు బహుమతులు**

జిల్లా నుండి 8 పాఠశాలలు రాష్ట్ర స్థాయికి ఎంపిక

20 పాఠశాలలను జాతీయస్థాయికి ఎంపిక

ఉత్తర్వులు జారీ చేసిన విద్యాశాఖ

2 లో..

ప్రతిచోట పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎలాంటి వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత అవసరం. ప్రభుత్వాలు కూడా పరి శుభ్రతకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ పురస్కారాలను సైతం అందజేస్తుంది. స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ పోటీ పడాలని ఉద్దేశంతో నగదు పురస్కారాలను అందజేస్తూ ప్రోత్సహి స్తుంది. గృహాలతో పాటు దుకాణాలు, విద్యాసంస్థలు, గ్రామాల, పట్టణాల వీధులు పరిశుభ్రంగా ఉండాలి. లేనిపక్షంలో రకరకాల క్రిమి కీటకాలు, దోమలు చేరి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛతను ప్రోత్సహిం చేందుకుగాను నగదు పురస్కారాలు అందిం చేందు కు కేంద్ర ప్రభుత్వము నిర్ణయించింది. స్వచ్ఛతలో ప్రథమ స్థాయిలో నిలిచిన పాఠశాలలకు నగదు పురస్కారాలను అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వ ము కార్యాచరణ రూపొందించి ఉత్తర్వులు జారీ చేసింది.

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

## ఏడాది కావస్తున్న ఎదురుచూపులే

డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అందని వేతనాలు

9 నెలలుగా నిలిచిన రెమ్యునరేషన్

**యాదాద్రి భువనగిరి జిల్లాలో 84 లక్షల బకాయిలు**

భువనగిరి, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో కీలక పాత్ర పోషిం చిన డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఇప్పటికీ తమకు హామీ ఇచ్చిన రెమ్యునరేషన్ ,వేతనాలు అందక ఆవేదన చెందుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా 17 మండలాల పరిధిలోని 428 గ్రామ పంచాయతీల పరిధిలో గత సంవత్సరం నవంబర్ చివరివారం నుంచి డిసెంబర్ మొదటి వారంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 2 లక్షల 60 వేల కుటుంబాల నుంచి సర్వే చేపట్టారు. సర్వే చేసిన దరఖాస్తు ఫారాలను కంప్యూటర్లలో పొందుపరిచినందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లకు రెమ్యునేషన్ చెల్లించాల్సి ఉంది. జిల్లాలో 2724 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లకు 73 లక్షల 25 వేల 933 రూపాయలు చెల్లింపులు గత తొమ్మిది నెలలుగా నిలిచిపోయాయి.

2వ పేజీలో..



2వ పేజీలో..

## కోదాడ టు జడ్చర్ల

కోదాడ టు జడ్చర్ల జాతీయ రహదారి

- నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- 40 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ
- అవసరమైన చోట ఫ్లై ఓవర్,బైపాస్
- డిపిఆర్ నివేదికకు అధికారుల కసరత్తు
- హుజూర్నగర్, నేరేడుచర్లకు బైపాస్....?
- నాలుగు లైన్ల రోడ్డు లేనిచోటే విస్తరణ

హుజూర్‌నగర్ (గరిడేపల్లి), ఆగస్ట్ 23, ప్రభాతవార్త : కోదాడ నుంచి జడ్చర్ల వరకు జాతీయ రహదారి ఎన్ హెచ్ 167 పూర్తిస్థాయి నాలుగు లైన్ల రోడ్డుగా నిర్మాణం కానున్నది. ప్రస్తుతం పట్టణాలు మండల కేంద్రాలు గ్రామాల వద్ద ఉన్న నాలుగు లైన్ల రోడ్డును మినహాయించి మిగిలిన డబల్ రోడ్డును పూర్తిస్థాయి డివైడర్ తో కూడిన నాలుగు లైన్ల రహదారిగా విస్తరించనున్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వ ఉపరితల రవాణా శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



న్యాయమూర్తులు రాధాకృష్ణ చౌహాన్, మారుతీ ప్రసాద్, ఆయేషా సరీనా

16 లో..

# పాఠశాలలకు స్వచ్ఛ పురస్కారాలు

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ప్రతిచోట పరిశుభ్రత పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎలాంటి వ్యాధులు దరిచేరకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత అవసరం. ప్రభుత్వాలు కూడా పరిశుభ్రతకు ప్రత్యేక నిధులు కేటాయిస్తూ పురస్కారాలను సైతం అందజేస్తుంది. స్వచ్ఛతలో ప్రతి ఒక్కరూ పోటీ పడాలని ఉద్దేశంతో నగదు పురస్కారాలను అందజేస్తూ ప్రోత్సహిస్తుంది. గృహాలతో పాటు దుకాణాలు, విద్యాసంస్థలు, గ్రామాల, పట్టణాల వీధులు పరిశుభ్రంగా ఉండాలి. లేనిపక్షంలో రకరకాల క్రిమి కీటకాలు, దోమలు చేరి వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. ఈ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో స్వచ్ఛతను ప్రోత్సహించేందుకుగాను నగదు పురస్కారాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వము నిర్ణయించింది. స్వచ్ఛతలో ప్రథమ స్థాయిలో నిలిచిన పాఠశాలలకు నగదు పురస్కారాలను అందజేసేందుకు కేంద్ర ప్రభుత్వము కార్యాచరణ రూపొందించి ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అధికారులు పాఠశాలల ఎంపికకు చర్యలు తీసుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలో1,029 పాఠశాలలు, నల్లగొండ జిల్లాలో 1483 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 948 పాఠశాలలు ఉన్నాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో స్వచ్ఛత ను క్షేత్రస్థాయిలో పరిశీలించి నగదు పురస్కారాలకు ఎంపిక చేయనున్నారు. పాఠశాలల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తారు. సెప్టెంబర్ 30 వరకు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు గడువు నిర్ణయించారు. ఎంపికైన పాఠశాలలకు లక్ష రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేస్తారు. స్వచ్ఛ ఏవమ్ హరిత విద్యాలయ రేటింగ్ పేరుతో కేంద్ర ప్రభుత్వము నిర్వహిస్తున్న పురస్కారాలకు 202526 విద్యా సంవత్సరానికి పాఠశాలలు రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు విద్యాశాఖ దరఖాస్తులు కోరుతుంది. స్వచ్ఛ పాఠశాలల ఎంపిక కై నాలుగు ప్రధాన అంశాలను పరిగణలోకి తీసుకొని రేటింగ్ ఇస్తారు. ఆన్ లైన్ లో వివరాలను నమోదు చేసిన అనంతరం క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తారు. ఈ మేరకు ప్రత్యేక బృందాలను నియమించి పంపుతారు. సదరు బృంద సభ్యులు క్షేత్రస్థాయిలో పాఠశాలలను పరిశీలిస్తారు. స్వచ్ఛత విషయంలో మార్కులు నిర్ణయించి రేటింగ్ ఇస్తారు. ఒక్కొక్క జిల్లా నుంచి ఎనిమిది పాఠశాలలను రాష్ట్రస్థాయి పరిశీలనకు ఎంపిక చేసి పంపుతారు. ఆ తర్వాత రాష్ట్రస్థాయిలో పరిశీలన చేసి 5 స్టార్ రేటింగులు సాధించిన 20 పాఠశాలలను జాతీయ స్థాయికి ఎంపిక చేస్తారు. జాతీయస్థాయిలో ఎంపికైన పాఠశాలలకు లక్ష రూపాయలు చొప్పున నగదు ప్రోత్సాహక బహుమతులను అందజేస్తారు. ఈ మేరకు విద్యాశాఖ జిల్లా, మండల విద్యాశాఖ అధికారులకు ప్రధానోపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో కార్యాచరణ అమలుకు చర్యలు తీసుకుంటున్నారు. ఆయా పాఠశాలల్లో ఉన్న అంశాలను నమోదు చేయడంతో పాటు సౌకర్యాలకు సంబంధించి ఫోటోలను కూడా ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలి. 60 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేసి ఫోటోలను అప్లోడ్ చేయాలి. నాణ్యమైన మధ్యాహ్న భోజనం, పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, ఇంకుడు గుంతలు, మూత్రశాలలు, పచ్చదనం తదితర అంశాలకు సంబంధించి 60 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేయాల్సి ఉంటుంది. 125 మార్కులు కేటాయించారు. 90 శాతానికి పైగా మార్కులు సాధించిన పాఠశాలలకు 5 స్టార్ రేటింగు ఇస్తారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల, ఉపాధ్యాయుల ఆసక్తి మేరకు దరఖాస్తులు చేసుకుంటే స్వచ్ఛతను పాటిస్తే నగదు ప్రోత్సాహక బహుమతులను పొందే అవకాశం ఉంటుంది. ప్రోత్సాహక బహుమతులకు సంబంధించిన పైకం పాఠశాలల అభివృద్ధికి ఉపయోగించుకోవచ్చు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాఠశాలల్లో చదువుకుంటున్న నేపథ్యంలో స్వచ్ఛత పాటించాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో ప్రజల నుండి, తల్లిదండ్రులు, విద్యార్థుల నుండి విమర్శలు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఎప్పటికప్పుడు మరుగుదొడ్లు, పాఠశాలల పరిసరాలు, తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి వినూత్న కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. మధ్యాహ్నం భోజనం అమలతో పాటు పలు పథకాల కింద పాఠశాలల్లో సౌకర్యాలను కల్పిస్తుంది. స్వచ్ఛత విషయంలో కూడా చర్యలు తీసుకుంటుంది. శిథిలావస్థలో ఉన్న భవనాల మరమ్మతులకు నిధులు కేటాయించడము సౌకర్యాలు కల్పించడం పై ఫోకస్ పెట్టింది. నాణ్యమైన విద్యాబోధన జరిపించేలా ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తూ నూతన బోధన పద్ధతులపై అవగాహన కల్పిస్తుంది. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన చేస్తున్న నేపద్యంలో విద్యార్థుల సంఖ్య పెరిగింది. దీంతో విద్యార్థుల సంఖ్య కనుగుణంగా ఉపాధ్యాయులను నియమించింది. విద్యార్థులు నష్టపోకుండా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేలా అడుగులు వేస్తుంది.



# కోదాడ టు జడ్చర్ల.....

## నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
## 40 కిలోమీటర్ల రోడ్డు విస్తరణ
## అవసరమైన చోట ఫ్లై ఓవర్,బైపాస్
## డిపిఆర్ నివేదికకు అధికారుల కసరత్తు
## హుజూర్నగర్, నేరేడుచర్లకు బైపాస్....?
## నాలుగు లైన్ల రోడ్డు లేనిచోటే విస్తరణ

**హుజూర్నగర్ (గరిడేపల్లి), ఆగస్ట్ 23, ప్రభాతవార్త :**

కోదాడ నుంచి జడ్చర్ల వరకు జాతీయ రహదారి ఎన్ హెచ్ 167 పూర్తిస్థాయి నాలుగు లైన్ల రోడ్డుగా నిర్మాణం కానున్నది. ప్రస్తుతం పట్టణాలు మండల కేంద్రాలు గ్రామాల వద్ద ఉన్న నాలుగు లైన్ల రోడ్డును మినహాయించి మిగిలిన డబల్ రోడ్డును పూర్తిస్థాయి డివైడర్ తో కూడిన నాలుగు లైన్ల రహదారిగా విస్తరించనున్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వ ఉపరితల రవాణా శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించి పూర్తిస్థాయి నివేదికను సిద్ధం చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. దీంతో అధికారులు డిపిఆర్ (డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్) ను తయారు చేసే పనిలో పడ్డారు. ఆరు నెలల్లో ఈ నివేదికను తయారుచేసి కేంద్ర ప్రభుత్వానికి సంబంధిత శాఖ అధికారులు పంపనున్నారు. 2018 సంవత్సరంలో అప్పటి గణాంకాల ప్రకారం డబల్ రోడ్డు నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణ సమయంలో పట్టణాలు మండల కేంద్రాలు కొన్ని గ్రామాల వద్ద నాలుగు లైన్ల రోడ్డు నిర్మించారు. దీనికి ఇరువైపులా ఫ్లాట్ఫారం మధ్యలో డివైడర్ కూడా నిర్మించారు. ప్రస్తుతం ఉన్న నాలుగు లైన్ల రోడ్డును వదిలి ఎక్కడైతే డబల్ రోడ్డు ఉన్నదో అక్కడ నుంచి నాలుగు లైన్ల రోడ్డు ఉన్నంతవరకు విస్తరణ చేపట్టనున్నారు. ఉదాహరణకు మండల కేంద్రమైన గరిడేపల్లి లో ఇండియన్ బంక్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణమై ఉంది. వచ్చిన ప్రాజెక్టులో ఈ రోడ్డును వదిలి ఎంపీడీవో కార్యాలయం నుంచి కీతవారిగూడెం గ్రామ శివారు వరకు కొత్తగా నాలుగు లైన్ల రోడ్డును నిర్మించనున్నారు. ఇదేవిధంగా అన్నిచోట్ల డబల్ రోడ్డు ఉన్న ప్రాంతాన్ని మొత్తం నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించనున్నారు. ఈ రోడ్డు నిర్మాణం అనంతరం గణనీయంగా ట్రాఫిక్ పెరిగింది. దీంతోపాటు అనేక ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నాయి. ఎంతోమంది వ్యక్తులు మృత్యువాత పడ్డారు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం రెండు వరుసల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా నిర్మించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ కొత్త రోడ్డు నిర్మాణం 2028వ సంవత్సరం వరకు పూర్తి చేయాలని ఆదేశించింది. ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా హుజూర్నగర్, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో బైపాస్ రోడ్డు వచ్చే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. మిగిలిన మండల కేంద్రాలు గ్రామాల్లో సర్వీసు రోడ్లు నిర్మిస్తారని ప్రచారం జరుగుతుండగా అధికారులు మాత్రం దానిని కొట్టిపారేస్తున్నారు. ఎక్కడైతే ఫ్లై ఓవర్ నిర్మిస్తారో అక్కడ మాత్రమే సర్వీస్ రోడ్డు ఉండే అవకాశం ఉంటుందని అధికార వర్గాల ద్వారా తెలుస్తుంది. డి పి ఆర్ నివేదిక పూర్తి అయిన అనంతరం ఈ రోడ్డు నిర్మాణం పై స్పష్టత వస్తుందని అధికార వర్గాలు తెలిపారు. ప్రస్తుతం ఖమ్మం జోన్ పరిధిలో ఉన్న హాలియా నుంచి కోదాడ వరకు 40 కిలోమీటర్ల పాటు కొత్తగా నాలుగు వరసల రోడ్డు నిర్మాణం చేయనున్నారు. దాదాపు ప్రస్తుతం ఉన్న నాలుగు లైలా రోడ్డును యధాతరంగా ఉంచి అవకాశం ఉందని, డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ పూర్తి అయిన తర్వాత పూర్తి వివరాలు తెలుస్తాయని జాతీయ రహదారి ఖమ్మం జోన్ ప్రాధికార సంస్థ అధికారి ఈ ఈ యుగంధర్ తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి కావడానికి మూడు సంవత్సరాల కాలం పడుతుందని, ఆరు నెలల కాలంలో డిపిఆర్ నివేదిక సిద్ధమవుతుందని, దీని కనుగుణంగా సంబంధిత అధికారులు ఇప్పటికే సమాచార సేకరణ చేపట్టినట్లు ఆయన వివరించారు. ఏది ఏమైనప్పటికీ కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో కోదాడ నుంచి జడ్చర్ల వరకు పూర్తిస్థాయి నాలుగు లైన్ల రహదారి నిర్మిస్తే ఈ ప్రాంత ప్రజలందరికీ ఎంతో ప్రయోజనంగా ఉంటుంది.

# ఏడాది కావస్తున్న ఎదురుచూపులే

## డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అందని వేతనాలు
## 9 నెలలుగా నిలిచిన రెమ్యునరేషన్
## యాదాద్రి భువనగిరి జిల్లాలో 84 లక్షల బకాయిలు

**భువనగిరి ,ఆగస్టు 23 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో కీలక పాత్ర పోషించిన డాటా ఎంట్రీ ఆపరేటర్లు ఇప్పటికీ తమకు హామీ ఇచ్చిన రెమ్యునరేషన్ ,వేతనాలు అందక ఆవేదన చెందుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా 17 మండలాల పరిధిలోని 428 గ్రామ పంచాయతీల పరిధిలో గత సంవత్సరం నవంబర్ చివరివారం నుంచి డిసెంబర్ మొదటి వారంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారు .ఈ సర్వేలో యాదాద్రి భువనగిరి జిల్లాలో 2 లక్షల 60 వేల కుటుంబాల నుంచి సర్వే చేపట్టారు. సర్వే చేసిన దరఖాస్తు ఫారాలను కంప్యూటర్లలో పొందుపరిచినందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లకు రెమ్యునేషన్ చెల్లించాల్సి ఉంది. జిల్లాలో 2724 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లకు 73 లక్షల 25 వేల 933 రూపాయలు చెల్లింపులు గత తొమ్మిది నెలలుగా నిలిచిపోయాయి. తమ రెమ్యూనేషన్ తక్షణమే చెల్లించాలని కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు జిల్లా కలెక్టర్ కు విన్నపించుకున్నారు .ఇది ఇలా ఉంటే సమగ్ర కుటుంబ సర్వే నిర్వాణ నిమిత్తం చేపట్టిన ఖర్చులకు సంబంధించిన మరో 10 లక్షల రూపాయలు సంబంధిత శాఖ అధికారులకు చెల్లింపులు చేయాల్సి ఉంది .అదే నల్గొండ జిల్లాలో 4012 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సుమారుగా 50 లక్షలు రెమ్యూనరేషన్ చెల్లింపులు జరగాల్సి ఉన్నట్లు సమాచారం .అదే సూర్యాపేట జిల్లాలో మూడు లక్షల 71 వేల 196 దరఖాస్తుల కంప్యూటర్లలో పొందుపరిచిన డాటా ఎంట్రీ ఆపరేటర్లకు సైతం రెమ్యునరేషన్ చెల్లింపులు నిలిచిపోయినట్లు సమాచారం.ఈ సర్వేలో జిల్లా వ్యాప్తంగా వందలాది మంది యువకులు, యువతులు తాత్కాలికంగా నియమించబడి, రోజూ గంటల తరబడి కష్టపడి కుటుంబాల వారీగా వివరాలను కంప్యూటర్లో నమోదు చేశారు. అయితే సర్వే పూర్తయ్యి నెలలు గడిచినా, వారికి గౌరవ వేతనం ఇప్పటివరకు అందలేదు.డాటా ఎంట్రీ ఆపరేటర్లు కలసి జిల్లా కలెక్టర్కు వినతిపత్రాలు అందజేశారు.రోజూ ఉదయం నుంచి రాత్రి వరకు సర్వే డేటా నమోదు,ఇంటర్నెట్ సదుపాయం లేకుండా పనిచేయాల్సిన పరిస్థితులు,కొంతమంది తమ స్వంత ల్యాప్టాప్లు, మొబైల్ నెట్ ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి ఎదుర్కొని పనులు నిర్వహించారు.ఇప్పటికే వారికి ఆర్థిక భారమయ్యింది. ఈ పరిస్థితుల్లో వేతనం ఆలస్యం కావడం మరింత ఇబ్బంది కలిగిస్తోంది.మేము ప్రభుత్వ పనిలో భాగస్వాములమై సమగ్ర కుటుంబ సర్వే విజయవంతం కావడానికి కష్టపడ్డాం. కానీ ఇప్పటికీ వేతనం ఇవ్వకపోవడం అన్యాయం. మా ఆర్థిక పరిస్థితి దెబ్బతింటోంది" అని వారు వాపోతున్నారు.ప్రభుత్వంపై బకాయి వేతనాలు చెల్లించాలని ఒత్తిడి పెరుగుతోంది. తాత్కాలిక సిబ్బందిని ఉపయోగించుకుని, తరువాత వేతనం ఇవ్వకుండా నిరక్ష ్యం చేయడం తగదని విద్యావంతులు, ఉద్యోగ సంఘాలు వ్యాఖ్యానిస్తున్నాయి. సమగ్ర కుటుంబ సర్వేలో పనిచేసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లకు వేతనాల చెల్లింపులో ఆలస్యం పెద్ద సమస్యగా మారింది. దీనిపై ప్రభుత్వం, అధికారులు త్వరగా స్పందించకపోతే ఆందోళనలు, నిరసనలు ముదురే అవకాశముంది.

# వ్యవసాయ కళాశాలకు మా భూములు వద్దు

## మంత్రిగారు మా పొట్టలు కొట్టొద్దు ...
## ఆర్డీవో కార్యాలయం ముందు రైతుల ధర్నా, నిరసన

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 23 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రమైన పట్టణానికి సమీపంలో మగ్దూంనగర్ గ్రామం వద్ద ప్రభుత్వం వ్యవసాయ కళాశాల నిర్మించడం కోసం తమ భూ ములు ఇవ్వమని మాకు ఉపాధి లేకుండా చేసి పొలాలు లాక్కొని పొట్టలు కొట్టవద్దంటూ రైతులు సర్వేనెం.1041లో సర్వే నిర్వహించడానికి వచ్చిన అధికా రులను అడ్డుకొని అనంతరం ర్యాలీగా వచ్చి శనివారం ఆర్డీవో కార్యాలయం ఎదుట పురుగుల మందు డబ్బాలు చేతిలో పట్టుకొని ఆందోళన, నిరసనకు ది గారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత 60, 70 సంవత్సరాలుగా చిన్న, సన్నకారు రైతులు సేద్యం చేసుకుంటున్న భూమిని తమ నుంచి లాక్కొని వ్యవసాయ కళాశాల నిర్మించాలని చూడటం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ ఎడమ కాలువ ప్రారంభమైన సమయంలో బీ డు భూములను చదును చేసుకొని అనేక సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటూ ఈ భూమే ఆధారంగా బతుకుతున్నామని, ఆడపిల్లలకు కట్న కానుకల రూపంలో భూములు ఇచ్చామని ఇప్పుడు అధికారులు మా భూములు లాగేసుకుంటే మా పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ ప్రాంత ఎమ్మెల్యేగా, మంత్రిగా అభివృద్ధి చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని కానీ అభివృద్ధి కోసం చిన్న, సన్నకారు రైతుల భూములు స్వాధీన ం చేసుకోవద్దని ప్రాధేయపడుతున్నామన్నారు. మండలంలో కానీ, నియోజకవర్గంలో ఇతర ప్రాంతంలో కళాశాల నిర్మించే విధంగా కృషి చేసి తమ కుటు ంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# యూరియా కోసం బారులు..

### క్యూలైన్‌లో చెప్పులు, పాస్ పుస్తకాలు....

### ఆందోళన చెంద వద్దంటున్న అధికారులు



**పెద్ద అడిశర్లపల్లి, 23 ఆగస్టు ప్రభాతవార్త:** మండలంలో రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదు. పొద్దున్నే పొలంకాడికి పోవాల్సిన అన్నదాతలు చేతిలో గొడుగు, సద్ది, పాసు పుస్తకాలు పట్టుకుని సహకార సంఘాల వద్ద పడిగాపులు కాస్తున్నారు. రైతులు యూరియా కోసం క్యూలైన్లో చెప్పులు పాసు పుస్తకాలు పెట్టుకొని పడిగాపులు కాస్తూ రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ పనులు ఊపందుకోవడంతో యూరియా అవసరం మండలంలో భారీగా పెరిగింది. దీంతో రైతులు మండలాల్లో శనివారం నాడు ఎరువుల దుకాణాలు, సొసైటీల వద్ద బారులు తీరారు. సొసైటీకి 440 బస్తాలు, యూరియా రావడంతో సమాచారం అందుకున్న రైతులు భారీగా తరలివచ్చి క్యూలైన్‌లో నిలబడ్డారు. సొసైటీలో పరిమితంగానే యూరియా ఇవ్వడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు అందరికీ యూరియాను అందిస్తామని చెబుతున్నారు. రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేసి నిలువ ఉంచుకోవద్దని మండల వ్యవసాయ అధికారి రావుల పాండు సూచించారు. మండలంలో రైతులందరికి సరిపడా యూరియాను సరఫరా చేయడానికి వ్యవసాయశాఖ సిద్ధంగా ఉందన్నారు. ఉమ్మడి పీఏపల్లి మండలంలో మొత్తం సాగు విస్తీర్ణం 58000 ఎకరాలకు 1600 టన్నుల యూరియా అవసరం ఉండగా, ఇప్పటి వరకు 800 టన్నులు వచ్చిందన్నారు. ఒక్కో రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు. ఆలస్యంగా వచ్చిన రైతులకు యూరియా అందక పోవడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులకు యూరియా బస్తాలు ఇవ్వకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు.

# నేరాలు-దారుణాలు

## సాగర్ బుద్ధవనం సందర్శించిన పలువురు ప్రముఖులు

ప్రభాతవార్త ఆగస్టు 23 నాగర్జున సాగర్:







పర్యాటక ప్రాంతం నాగార్జున సాగర్ ను శనివారం నాడు పలువురు ప్రముఖులు సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భీమిలి నియోజకవర్గ శాసనసభ సభ్యులు శ్రీనివాసరావు, ప్రముఖ సినీ నటులు ఒసేయ్ రాములమ్మ సినిమా ఫేమస్ యాక్టర్ అశోక్ కుమార్ లు తమ మిత్రబృందంతో కలిసి సాగర్ ని సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జున సాగర్ ప్రధాన డ్యామ్ ను, ఎత్తిపోతల జలపాతాన్ని సందర్శించారు. అనంతరం తెలంగాణ టూరిజం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధ వనం లోని బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యానవనం, స్తూప వనాలను సందర్శించిన అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు. వీరికి బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రులు ఘనంగా స్వాగతం పలికి బుద్ధవనం కండువాలతో సత్కరించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ సాగర్ డ్యాం వివరాలను, బుద్ధవనం విశేషాలను వివరించారు. వీటితోపాటు రెవెన్యూ ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ అబ్బాస్, తిరుమలగిరి సాగర్ ఎస్సై వీరశేఖర్. తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

*పెద్దవూర,ఆగష్టు 23 ప్రభాతవార్త*



పి ఆర్ టి యు టి ఎస్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చే స్తానని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి, తమ ఎంఈఓ తరి రాములును పి ఆర్ టి యు టి ఎస్ శాఖ తరపున సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళిశ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాలం నారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, క్రమశిక్షణ కమిటీ సంఘం అధ్యక్షులు కోమటిరెడ్డి నరసింహారెడ్డి, సంపాదకులు గాదె వెంకటరెడ్డి, మండల అధ్యక్షులు ఇరుమాది పాపిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు వీరారెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షులు బిక్షం గౌడ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బసిరెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పల్ రెడ్డి నరసింహారెడ్డి, రాష్ట్ర నాయకులు: వెంకటేశ్వర్ రెడ్డి, చిన్న నారాయణ రెడ్డి, వెంకట్రామ్, రూపారెడ్డి, సక్రనాయక్, రామచంద్ర , నామిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు దేవేందర్, హిమవంత రెడ్డి, జానారెడ్డి, వెంకటరెడ్డి, కాసం శ్రీను, రహీం పాషా అనుముల మండల ఎంఈఓ కృష్ణమూర్తి, తిరుమలగిరి సాగర్ మండల అధ్యక్షులు శ్రీనివాస్, ప్రముఖ సీనియర్ నాయకులు కళా రామ్మూర్తి, శైలేష్, అనుముల మండల అధ్యక్షులు మంచికంటి మధు,ప్రధాన కార్యదర్శి చెన్ను వెంకటరెడ్డి, తిరుమలగిర్ సాగర్ అధ్యక్షులు పరశురామ్ ప్రధాన కార్యదర్శి సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## భువనగిరి ఎంపీ చామల, ఎమ్మెల్యే వీరేశం



*కట్టంగూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త*

గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్యసేవలు అందించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమారెడ్డి పేర్కొన్నారు. కట్టంగూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపి నిధులు రూ. 2లక్షలతో ఏర్పాటు చేసిన (ఆర్వో ప్లాంట్) నీటి శుద్ధి కేంద్రాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఎంపి చామల మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు శుద్ధి జలాన్ని అందిచేందుకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పేద ప్రజలకు కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందించన్నుట్లు పేర్కొన్నారు. ఆసుపత్రిలో సమస్య లుంటే తన దృష్టి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ వర్షాల కాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా వైద్య సిబ్బంది పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలు సిబ్బంది స్వచ్ఛమైన, సురక్షితమైన నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలన్నారు. నూతనంగా నిర్మించిన ఆసుపత్రికి ఫర్నిచర్ మంజూరు చేయాలని వైద్యాధికాలని శ్వేత తన సిబ్బందతో కలిసి ఎంపీ, ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల, డిప్యూటీ డీఎంహెచ్ఓ లోకసాని వేణుగోపాల్ రెడ్డి, వైద్యాధికారి బి. శ్వేత, మండల ప్రత్యేక అధికారి సతీష్, మండల తహశీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్ రావు, డీటీ ఆల్బట్ ఫ్రాంక్లిన్, సీహెచ్ఓ నర్సింహ్మారావు, మాజీ జడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ్మ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండు పరమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లపు శ్రీనివాస్ రెడ్డి, అయితగోని నర్సింహ్మ , బుచ్చాల వెంకన్న, మిట్టపల్లి శివ, ముక్కామల శేఖర్, రెడ్డిపల్లి వీరస్వామి, మర్రి రాజారత్నం, కుంభం అనిల్ రెడ్డి, నంద్యాల వెంకటరెడ్డి, చౌగోని సాయిలు, గోశిక అంజన్ కుమార్, సోమగాని రామకృష్ణగౌడ్, గంటెకంపు లింగయ్య, పిన్నపురెడ్డి మధురెడ్డి, కత్తుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి:

### హాలియా సీఐ, ఎస్ఐ



**హాలియా, ప్రభాతవార్త, ఆగస్టు 23:** హాలియా పట్టణం అనుముల మండల పరిధిలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా నిర్వహించుకోవాలని హాలియా సీఐ సతీష్ రెడ్డి, ఎస్సై సాయి ప్రశాంత్ లు తెలిపారు. శనివారం హాలియా పోలీస్ స్టేషన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాం తంగా, శాంతి భద్రతగా నిర్వ హించేందుకు గణేష్ మండప నిర్వాహకులు మండల పెద్దలు సమాజ ప్రముఖులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన, శోభాయాత్రలు, నిమజ్జనం కార్యక్రమాల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన సూచనలను వివరించారు. ప్రతి మండప నిర్వహకులు తప్పనిసరిగా అనుమతి పత్రం తీసుకోవాలని, శబ్ద కాలుష్యం కలిగించే డీజే లను వాడకుండా ఉత్సవాలను నిర్వహించాలన్నారు. శాంతి భద్రతలను కాపాడటానికి పోలీస్ శాఖతో సమన్వయం కలిగి ఉండాలని ఏవైనా సమస్యలు తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆయా మండపాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నాం

### మంత్రి కోమటిరెడ్డి సహకారంతో రోడ్లకు మహర్దశ

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 23** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తున్నామని నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు. శనివారం మండలంలోని నార్కెట్‌పల్లి నుండి మాండ్ర వరకు 14 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూమండల అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని అన్నారు. చెర్వుగట్టు ఆలయ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్‌ను ఎర్పాట్లు చేశామని, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌ల సహకారంతో అభివృద్ధి చేస్తామని అన్నారు. నార్కెట్‌పల్లి చెరువును 80శాతం నిపామని, త్వరలో చెరువు వద్ద ఆహ్లాదకరమైన వాతావరణం రూపొందించడం జరిగుతుందని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలనే ముందుకు పోతున్నామని అన్నారు. నేడు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడుతున్నామని, త్వరలో అంబులెన్స్ కూడా అందిస్తామని అన్నారు. ఇంట్రిగెటెడ్ స్కూల్ ను త్వరలో నిర్మాణం చేపడుతామని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీల అలసత్వం వల్లనే నేడు రైతులు ఇబ్బందులు పడుతున్నారనీ, కమీషన్ల కోసమే కాళ్లేశ్వరం నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. నేడు ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచ్చిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించి ఇచ్చిన హామీలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో మండల వైద్య అధికారి, ఎంపిడిఓ , మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, మాజి జడ్‌పిటిసి దూదిమెట్ల సత్తయ్య, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, పట్టణ అధ్యక్షుడు జెరిపోతుల భరత్, వడ్డె భూపాల్ రెడ్డి, మాజి ఎంపిటిసి పాశం శ్రీనివాస్ రెడ్డి, మాజి సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్న, సట్టు సత్తయ్య, అచ్చాలు, సత్యనారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గ అభివృద్ధి

**కోదాడ, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

కోదాడ నియోజక వర్గ అభివృద్ధి లో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లు రాజీ లేని కృషి చేస్తున్నారని కోదాడ మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకట్ రత్నం బాబు అన్నారు. శనివారం మునిసిపల్ పరిధి లోని లక్ష్మీపురం కాలనీ లో ఎమ్మెల్యే పద్మావతి నిధులనుండి మంజూరు చేసిన 3లక్షల రూ.లతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. పట్టణం తో పాటు నియోజకవర్గం లో మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి లు రైతులకు సాగునీటికోసం,గ్రామాల్లో,పట్టణాల్లో రోడ్లు, డ్రైనేజీలు, మంచి నీరు, విద్యుత్ ,పాఠశాలలు,అంగన్వాడీ, ప్రభుత్వ కార్యాలయాల భవనాల కోసం వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయిస్తున్నారన్నారు.నేడు జిల్లా లో కోదాడ నియోజకవర్గం అన్ని రంగాల్లో అగ్రస్థానం లో ఉందన్నారు.పనుల జాతర తో నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు ముమ్మరం



గా జరుగుతున్నాయన్నారు. కోదాడ పట్టణం లో ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే పద్మావతి దృష్టి కి తీసుకెళితే వెంటనే పరిష్కరిస్తున్నారన్నారు.కోదాడ ప్రజలు అభివృద్ధి లో భాగ స్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రావెళ్ల కృష్ణారావు,లైటింగ్ ప్రసాద్,మేకపోతుల సత్యనారాయణ,ముస్తఫా, నిజాం,కృష్ణబాబు,వీరబాబు,జానీ, పగ్గిళ్ల వెంకన్న,రఫీ,లక్ష్మి,బొబ్బమ్మ, పున్నమ్మ, అపరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## వంకాయలపాటి నరసయ్య సేవలు మరువలేని

**ఘనంగా వంకాయలపాటి నరసయ్య 14వ వర్ధంతి**

**అనంతగిరి ,ఆగష్టు 23 :**



మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో స్వర్గీయ మాజీ సర్పంచ్ వంకాయలపాటి నరసయ్య 14వ వర్ధంతి సందర్భంగా గ్రామస్తులంతా కలిసి గాంధీ సెంటర్ లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి వచ్చేలా స్ఫూర్తి నింపిన నేత వంకాయలపాటి నరసయ్య అని అన్నారు. గోండ్రియాల గ్రామానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని రెండు పర్యాయాలు సర్పంచ్ గా,రెండు పర్యాయాలు నీటి సంఘం చైర్మన్ గా,రెండు పర్యాయాలు సహకార సంఘం చైర్మన్ గా తన జీవితకాలంలో నిస్వార్థంగా అనేక సేవలను అందించి జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేశారన్నారు.కాంగ్రెస్ వాదిగా పదేళ్లు ఉమ్మడి మండల పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీకి అనేక సేవలందించారని అన్నారు. జీవితకాలం కాంగ్రెస్ జెండాను విడవకుండా కోదాడ నియోజకవర్గంలో విశిష్ట సేవలందించారని అన్నారు.అదేవిధంగా గ్రామంలో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో పాటు గ్రామ అభివృద్ధిలో తన మార్కును చూపిస్తూ గ్రామస్తులు రాకపోకలతో ఇబ్బంది పడుతున్న తరుణంలో 20111 రెండు కోట్ల రూపాయలతో పాలేరు వారు మీదుగా బ్రిడ్జిని నిర్మించడంతోపాటు చిమిర్యాల వైపుగా బీటీ రోడ్డ్,1985 అంతకు ముందుగానే సహకార సంఘం స్థాపించి నూతన భవనాలు నిర్మించారాన్నారు.గ్రామంలో ఉన్నత పాఠశాల,సిసి రోడ్లు నిర్మాణం,కమ్యూనిటీ హాల్ ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో మూలిక వసతులు వారి హయంలో నిర్మించారని అన్నారు.ప్రజల అవసరాలను తీర్చిన నాయకుడు వంకాయలపటి నరసయ్య అన్నారు. గ్రామానికి వంకాయలపటి నరసయ్య చేసిన. సేవలు చిరస్మరణీయంగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు తెలిపారు.రాష్ట్ర స్థాయిలో రైతుల సంక్షేమం కోసం అనేక పోరాటాలు ఉద్యమాలు చేసిన మహా నాయకుడని తెలిపారు.ఈ కార్యక్రమంలో వంకాయలపాటి రమేష్,వంకాయలపాటి శ్రీనివాసరావు,గొండ్రియల మాజీ సర్పంచ్ నెల్లూరి లీలావతి బాబురావు,మాజీ ఎంపీటీసీ గొట్టెముక్కల నాగమణి బాబురావు,మాజీ దేవాలయ చైర్మన్ గంగూరి శ్రీనివాసరావు,గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొట్టుముక్కల బాబురావు,నెల్లూరి వెంకటేశ్వర్లు,ఏలూరి వెంకటేశ్వర్లు,గంగూరి వెంకటేశ్వర్లు,బండారు తిరుమలరావు,కాటూరి రమాదేవి,నెల్లూరి సత్యనారాయణ,ఎడ్లపల్లి రామారావు,అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తో మృతి

**నడిగూడెం,ఆగస్టు 23,ప్రభాతవార్త:**

మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన మొలుగూరి నరసయ్య(38) శనివారం కరెంట్ షాక్ తో మృతి చెందినట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. వ్యవసాయ పొలంలో విద్యుత్ మోటార్ స్టార్టర్ బాక్స్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్తు షాక్ కు గురై మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య నరసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. వర్షాకాలంలో రైతులు తమ పొలాల వద్ద విద్యుత్ మోటార్లు ఆన్ చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్ఐ సూచించారు.

## వయోవృద్ధులు చట్టాలు ఉపయోగించుకోవాలి

**కోదాడ, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



వయోవృద్ధులు చట్టంలోని తమ హక్కులను తెలుసుకొని ఉపయోగించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ పేర్కొన్నారు. వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక పెన్షనర్స్ భవన్లో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. సీనియర్ సిటిజ న్స్ తమకు ఉన్న హక్కులు, చట్టాలు తెలుసుకొని ఉపయోగించుకోవాలని కోరారు. సమాజంలో మానవతా విలువలు తగ్గి,ఆర్థిక సంబంధాలు ప్రధానంగా మారినాయన్నారు. ఆస్తుల పంపకాలు, ఇతర ఆర్థిక పరమైన విషయాల్లో సమస్యలు వస్తున్నాయని,వయోవృద్ధులుగా ఉన్న వారిని నిర్లక్ష్యం చేస్తున్నారని, ఆయా సందర్భాలలో ట్రిబ్యునల్, కోర్టు లను ఆశ్రయించి న్యాయం పొందాలన్నారు.వయోవృద్ధుల సమస్యలు పరిష్కారం కోసం చట్టాలను ఉపయోగించుకోవాలన్నారు. ఆర్డీవో ఆధ్వర్యంలో ట్రిబ్యునల్ వయోవృద్ధుల సంక్షేమం కోసం,హక్కుల కోసం పని చేస్తుందన్నారు. 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎండి ఉమర్ మాట్లా డుతూ వయోవృద్ధుల కోసం ప్రభుత్వాలు అనేక రాయితీలు కల్పిస్తున్నాయ న్నారు.ఆదాయ పన్ను,బ్యాంక్ లలో రాయితీలు,ఆర్టి సి,రైల్వే,ఇతర ప్రయాణ సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. కోర్టుల్లో జీవనభృతి కోసం కేసులు వేసుకోవచ్చని, ప్రాపర్టీ గిఫ్ట్ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ న్యాయ విజ్ఞాన సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ సిహెచ్ సత్యనారాయణ, బార్ అసోసియేషన్ కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, పెన్షనర్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య,నాయకులు బొల్లు రాంబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు,గడ్డం నర్సయ్య, న్యాయవాదులు గట్ల నర్సింహారావు, యడ్లపల్లి వెంకటేశ్వరరావు,మంద వెంకటేశ్వర్లు, హేమలత, లీగల్ సర్వీస్ కమిటీ సిబ్బంది, సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న ఆశయాలు ఆదర్శం కావాలి

**నడిగూడెం, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



మండలంలోని బృందావనపురం గ్రామంలో శనివారం బహుజన సామాజిక ఐక్యవేదిక ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను నిర్వహించారు. వేదిక నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆ వేదిక రాష్ట్ర కన్వీనర్ గుండువిజయరామారావు మాట్లాడుతూ సర్వాయి పాపన్న ఆశయాలు నేటి యువతకు, విద్యార్థులకు ఆదర్శం కావాలన్నారు. ఆయన పోరాట పటిమను పునికి పుచ్చుకొని ముందుకు సాగాలన్నారు. 12 రాజ్యాలను జయించి చక్రవర్తిగా వెలుగొంది పీడిత తాడిత వర్గాల ప్రజలను విముక్తి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వేదిక నాయకులు లక్ష్మీకాంత్, కాసాని వినోద్, సోమయ్య, సత్యం, కాసాని రాంబాబు, లోకేష్, వెంకటనారాయణ, వినయ్, అంజయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## లెక్చరర్ల నిరసన

**నడిగూడెం, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



పెన్షన్ విగ్రహ దినోత్సవం లో భాగంగా నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు,అధ్యాపకేతర సిబ్బంది శనివారం విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సిపిఎస్ రద్దు ఓపిఎస్ ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుచేసి ప్రభుత్వం వెంటనే ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిజిఓ జాయింట్ సెక్రెటరీ ఎస్కేజానీపాషా,సూర్యాపేట జిల్లా జేఏసీ సెక్రెటరీ కృష్ణ, ఈశ్వర్ కొల్లు శ్రీనివాస్ ,తేరాల ఉపేందర్ , మాదారు,రాములు , మహేష్,ఉపేందర్ ,వెంకటేశ్వర్లు,రజిత, దొంగరి శ్రీనివాస్ ,వెంపటి వెంకటేశ్వర్లు, కర్నాటి శ్రీధర్ ,నాగరాజు, తేజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు అనుమతి తప్పనిసరి

**ఎస్సై నవీన్ కుమార్**

**అనంతగిరి ఆగష్టు 23 ప్రభాత వార్త:**



రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో వినాయక మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్లైన్ దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందాలని శనివారం ఎస్సై నవీన్ కుమార్ ఓ ప్రకటన లో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తుగా మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.శాంతి భద్రతలకు అనుగుణంగా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని కోరారు.వినాయక మండపాలు ఏర్పాటుకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని పోలీస్ స్టేషన్లో దరఖాస్తు కాపీ సమర్పించాలన్నారు.ప్రధాన రోడ్లల్లో మండపాలు ఏర్పాటు చేయవద్దన్నారు. రహదారులను క్లియర్ గా ఉంచాలన్నారు. విద్యుత్ కనెక్షన్ సురక్షితంగా అమర్చాలని అగ్ని ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.డీజేలకు ఎలాంటి అనుమతి ఉండదని స్పష్టం చేశారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమించి సౌండ్‌సిస్టం పెడితే చట్టపరమైనచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బిసి రిజర్వేషన్ల పెంపునకు 25న సత్యాగ్రహ దీక్ష

**మునగాల, ఆగస్టు 23, ప్రభాతవార్త :**



బీసీ రిజర్వేషన్ పెంపుకు ఈ నెల 25న ఆర్ కృష్ణన్న ఆధ్వర్యంలో హైదరాబాద్ ఇందిరాపార్కు వద్ద సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నట్టు బీసీ యువ జన సంఘం కోదాడ నియోజకవర్గం అధ్యక్షులు గడ్డం లక్ష్మీనారాయణ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశపరిచి, బిసి రిజర్వేషన్ల అమలుకు ప్రత్యా మ్నాయ నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తన అధికారాన్ని ఉపయోగించి, రాజ్యాంగంలో ని 246 డి6 టి6 ప్రకారం స్థానిక సంస్థల్లో బిసిరిజర్వేషన్లను పెంపునకు జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు.రాజకీయ పార్టీలు సిద్ధాంతపరమైన విభేదాలతో వాస్తవాలు మాట్లాడకుండా రాజకీయ ఘర్షణ వైఖరితో కేంద్రాన్ని విమర్శిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఇది సరికాదన్నారు.రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన రెండుబిసి బిల్లులు గవర్నర్ ఆమోదించడం కానీ,తిరస్కరించడం కానీ చేయలేదన్నారు.కోర్టులు కూడా బిసి రిజర్వేషన్కు వ్యతిరేకంగా ఉన్నాయనే వాదనకూడా వినపడుతుందని,అలా అయితే,దీనిపై న్యాయ పోరాటం చేయాల్సిందేనన్నారు.42శాతం బిసి రిజర్వేషన్లతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించని పక్షంలో పోరాటం తప్పదు అన్నారు. ఈ కార్యక్రమం లో అమరగాని వంశీ, మండవ వీరబాబు,రెస్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# కలుపు నివారణలో రైతాంగం జాగ్రత్తలు పాటించాలి

*గరిడేపల్లి, ఆగష్టు 23, ప్రభాతవార్త :*

వ్యవసాయంలో కలుపు నివారణ కోసం రైతాంగం అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అఖిలభారత సమన్వయ కలుపు యాజమాన్య విభాగం ప్రధాన శాస్త్రవేత్త లు డాక్టర్ పద్మజ, డాక్టర్ అంజయ్యలు సూచించారు. మండలంలోని గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించిన వరిలో కలుపు యాజమాన్యాలపై శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. గడ్డిపల్లి కృషి విజ్ఞాన్ కేంద్రం, ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం లోని అఖిలభారత సమన్వయ కలుపు యాజమాన్య విభాగం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి వారు



మాట్లాడుతూ వరి పంటల రెండు నుంచి నాలుగు ఆకులు దశలో ఉన్న సమయంలో తలుపులు నివారించుకునే అవకాశం ఉంటుందన్నారు. మూడు నుంచి నాలుగు రకాల కలుపు మందులు పిచికారి చేసినప్పుడు రైతాంగం మోతాదు తగ్గించుకుని వినియోగించాలని సూచించారు. నేరుగా విచ్చే పద్ధతి వరి సాగుపై చేసే రైతులకు వరిలో డ్రమ్స్ సీడర్, వెదజల్లే పద్ధతుల లో డ్రోన్ ద్వారా కలుపు మందును పిచ్చికారి చేసే విధానంపై వారు అవగాహన కల్పించారు. దీంతోపాటు చీడపీడల సమస్య, నీటి యాజమాన్య పద్ధతులు, కలుపు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నేరుగా వరి విత్తనం ద్వారా కూలీల సమస్యను అధిగమించవచ్చని తెలిపారు. అనంతరం పార్ధీ నియం కలుపు మొక్కను ఎలా నివారించాలో రైతులకు వివరించారు డాక్టర్ కిరణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్, డి ఆదర్శ్. పి అక్షి త్, ఏ. నరేష్ తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# పేరుకే ఆదర్శం ....అంతా అస్తవ్యస్తం...!...

**..నీళ్ల పాలు, అర గుడ్డుతో అరకొర భోజనం..**
**...అపరిశుభ్ర టాయిలెట్స్ దోమల బెడదా... వార్తాపత్రికకు తమ గోడును వెళ్ళ పోసుకున్న విద్యార్థినులు.**
**.సమస్యలతో సతమతమవుతున్న విద్యార్థినులు**
**....పర్యవేక్షణ లోపంతో ఇష్టారాజ్యంగా వసతి గృహం నిర్వహణ**



*చింతపల్లి ఆగష్టు 23 ప్రభాత వార్త :*

మండల కేంద్రంలోని ఆదర్శ బాలికల పాఠశాల వసతి గృహం పేరుకే ఆదర్శం అని,అరకొర వసతులతో విద్యార్థినులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది.వసతి గృహంలో సమస్యలు తిష్ట వేసాయి.ప్రభుత్వం ఆదర్శ మోడల్ పాఠశాలల్లో, వసతి గృహాల్లో అన్ని వసతులు కలిపిస్తున్నప్పటికి మండల స్థాయి, జిల్లా స్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా వసతి గృహంలో విద్యార్థులు తమ గోడును శనివారం ఆదర్శ పాఠశాల మోడల్ స్కూల్ సందర్శనకు వెళ్లిన వార్త పత్రికకు ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహం విద్యార్థినులు తమ గోడును వెళ్ళబోసుకున్నారు.పూర్తి వివరాల్లోకి వెళితే..మండల కేంద్రంలోని మోడల్ బాలికల వసతి గృహంలో మెనూ ప్రకారం ఉదయం పాలు, నెలలో నాలుగుసార్లు చికెన్, రెండుసార్లు మటన్,ప్రతి రోజు సాయంత్రం ఫ్రూట్స్, నెలలో ఒక శనివారం ఎగ్ బజ్జి,ఒక రోజు పకోడీ,మిగతా రోజుల్లో ప్రతి రోజు గ్రుడ్డును అందచేయాల్సి వుండగా శనివారాలలో అందించే ఎగ్ బజ్జి సగం గుడ్డుతో అందిస్తున్నారని,విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ఉల్లిపాయలు రాకపోవడంతో పకోడీ వేయడం లేదని,చికెన్ కర్రీ ఒక్కటి రుచిగా అందిస్తున్నప్పటికి,మటన్ కర్రీ మాత్రం మటన్ తక్కువ చేసి దోసకాయలు ఎక్కువగా వేసి అందిస్తున్నారన్నారని, ఇక హాస్టల్లో పిల్లలు తిరుగుతూ ఉదయం పాల ప్యాకెట్లను తాగి నేలపాలు చేయడంతో 40 ఎంల్ నీళ్ల పాలే మాకు ఇస్తున్నారని, పిల్లలను వెళ్లగొట్టండని చెపితే మీరు తిని బ్రతుకుతునట్టే అవి కూడా తిని బ్రతుకుతాయని బెదిరిస్తున్నారన్నారని,ఇచ్చే ఆహారం కూడా అరకొరగా ఇస్తున్నారని వాపోయారు. వసతి గృహం ఆవరణలో పిచ్చిచెట్లు విపరీతంగా పెరిగి విష పురుగులు,పాములు, తేళ్ళకు ఆవాసంగా మారాయని,టాయిలెట్స్ అపరిశుభ్రంగా ఉండడంతో దోమల బెడదా విపరీతంగా వుందని,ఫ్యాన్లు వున్నా సరిగ్గా తిరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.హాస్టల్ ఆవరణలో ఏపుగా పెరిగిన గడ్డి మొక్కలను మాతోటే క్లిన్ చేయిస్తున్నారని,మేము చేయమంటే మమ్మల్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు.ఇదిలా వుండగా హాస్టల్ లో వంట చేసే వర్కర్లకు గత మూడు నెలలుగా జీతాలు అందకపోవడంతో ఇబ్బందులు పడుతుండగా, హాస్టల్ ఎస్ఓ ఆవరణలో గడ్డి మొక్కలు తొలగిస్తేనే జీతాలు చేస్తానంటూ బెదిరిస్తున్నారని,హాస్టల్లో పని చేసే సిబ్బంది సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇంత జరుగుతున్నా హాస్టల్లో కనీసం పర్యవేక్షణ లేదని,అడిగేవారు లేకపోవడంతోఅంతా మా ఇష్టం అన్నట్లుగా ఆదర్శ పాఠశాల నడుస్తుందని,పేదల పిల్లలంటే అందరికీ చులకన భావమే ఉందని,ఏది పెట్టినా తినాలి,పెట్టకపోతే ఉపవాసం ఉండాలి అన్నట్లుగా హేళనగా చూస్తున్నారని,ఎవరికి చెప్పుకోవాలో తెలియక రోజూ నరకం చూస్తున్నామని పిల్లలు కన్నీటి పర్యంతమయ్యారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిరుపేద విద్యార్థునులకు మెనూ ప్రకారం మంచి పౌష్టికాహారం అందేలా చర్యలు చేపట్టి,హాస్టల్లో సీసీ కెమెరాలను పరశీలించి సమయపాలన పాటించని సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## క్షేత్ర పర్యటనలు విజ్ఞానంతో పాటు వినోదాన్ని ఇస్తాయి

*రాజాపేట, ఆగష్టు 23 ప్రభాతవార్త:*

క్షేత్ర పర్యటనలు విద్యార్థులలో విజ్ఞానంతో పాటు వినోదాన్ని కలిగిస్తాయని సెయింట్ జకారియాస్ పాఠశాల కరస్పాండెంట్ బిషప్ జాన్ గొల్లపల్లి, డైరెక్టర్ తిమోతి జాన్ గొల్లపల్లి అన్నారు. శనివారం సెయింట్ జకారియస్ పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో వివిధ ప్రదేశాలను సందర్శించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్ర పర్యటనల ద్వారా విద్యార్థులు వివిధ అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకుంటారన్నారు.పర్యటనలో భాగంగా విద్యార్థులు రాజపేట పోలీస్ స్టేషన్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,చేనేత మగ్గాలు, రాజపేట కోటను సందర్శించారు. పోలీసులు డాక్టర్లు కార్మికులను ప్రత్యేకంగా కలిసి మాట్లాడటం ద్వారా ఎంతో నేర్చుకున్నామని విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## విశ్రాంతి ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఏర్పాటు

*గరిడేపల్లి, ఆగష్టు 23, ప్రభాతవార్త :*



గరిడేపల్లి మండలంలోని విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. శనివారం నూతన సంఘం మండల అధ్యక్షులు గా ఎన్నికైన సుందరి నాగయ్య శనివారం విలేకరులతో మాట్లాడుతూ మండల విశ్రాంతి ఉద్యోగుల సంగం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షులుగా సుందర నాగయ్య, కార్యదర్శిగా అందే సత్యనారాయణ, కోశాధికారిగా నరహరి చారి, సహా అధ్యక్షులు ఆర్ సత్యం, ఉపాధ్యక్షులు మదన్మోహన్ రెడ్డి, బి శేషమ్మ, సంయుక్త కార్యదర్శిగా పిచంద్రారెడ్డి, కే చిన్నప్ప, ప్రచార కార్యదర్శిగా ఐ చంద్రయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

## వైభవంగా శివపార్వతులకు పూలంగి సేవ ఉత్సవం



*మేళ్లచెరువు ఆగష్ట్ 23 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శనివారం శ్రావణ మాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగా పూలంగి సేవ ఉత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి. శ్రీగోదా భూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకృష్ణ ఆలయంలో శ్రావణ చివరి శనివారం సందర్భం గా శ్రీవిష్ణుసహస్ర నామపారాయణములు, ప్రత్యేక అభిషేకములు, పల్లకీ సేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నాగెళ్ల శంభిరెడ్డి,చా గంరెడ్డి శంభిరెడ్డి,కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డి,సుదర్శనం ప్రసాదాచా ర్యులు,మోహన కృష్ణమాచార్యులు,నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు,చెట్లూరి వాసుదేవాచార్యులు,బట్టర్ శేషు,స్వర్ణ యాజి వెంకట నారాయణ, వామదేవ శివాచార్య,మారేపల్లి పవన్‌కుమారాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలు దైవభక్తితో జరుపుకోవాలి



*మేళ్లచెరువు ఆగష్ట్ 23 ప్రభాతవార్త*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం మండలస్థాయి గణపతిస్వామివారి ఉత్సవ కమిటీల సభ్యుల సమావేశంలో తహసిల్దార్ నూకలరాజేందర్‌రెడ్డి, ఎంపిడివో ఖాజా అజ్గర్ అలీ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో గణపతిస్వామివారి నవరాత్రుల ఉత్సవములు దైవభక్తితో, క్రమశిక్షణతో, ప్రశాంతంగా, శాస్రోక్తంగా ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ భక్తి వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి అనుమతి పొందాలన్నారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు పాటించాలన్నారు. ఉత్సవ కమిటీల సభ్యులంతా క్రమశిక్షణతో దైవకార్యక్రమాలనునిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ఏపివో కన్నెకంటి శైలజ,మహ్మద్ అబ్దుల్ ఫరీద్,ఆకాశపు పవన్‌కుమార్,షేక్ మోసిన్,గురవారెడ్డి,ఉపేందర్,నా గేంద్రబాబు,రషీద్, రామకృష్ణ,సునిత,వెంకటేశ్వర్లు,శ్యాంకుమార్,దీప్తి,రాజశేఖర్‌రెడ్డితోపాటు అన్ని శాఖల అధికారులు,ఉత్సవ కమిటీల సభ్యులుపాల్గొన్నా రు.

## విద్యార్థులంతా మండలస్థాయి ఆటలలో పాల్గొనాలి



*మేళ్లచెరువు ఆగష్ట్ 23 ప్రభాతవార్త*

స్థానిక మండల విద్యాకార్యాలయంలో శనివారం జరిగిన మండలస్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశంలో మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ మండలస్థాయి క్రీడల పోటీలలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులంతా క్రీడల పోటీ లలో పాల్గొని డివిజన్ స్థాయి క్రీడల పోటీలకు ఎంపిక కావాలని కోరారు. 26వ తేదీ స్థానిక కృషి ఉన్నత పాఠశాలలో ఖోఖో, కబడ్డీ పోటీలు జరుగుతా యని సెప్టెంబర్ 1వ తేది రామాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ పోటీలు జరుగుతాయని తెలిపారు. 14 సంవత్సరాలలోపు బాల,బా లికలు మరియు 17సంవత్సరాలలోపు బాల, బాలికలు మండలంలోని విద్యార్థులంతా ఈ ఆటల పోటీలలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో పొన గండ్ల నారపురెడ్డి,కొండా ఉపేందర్‌రరావు, గంధం రంగారావు,దొంగరి నాగేశ్వరరావు, రాజ్యలక్ష్మి, బసవయ్య, కిరణ్,రవి, రమేష్‌తోపాటు అన్ని గ్రామాలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్సవకమిటీ సభ్యులతో సిఐ రాజుసమావేశం



*మర్రిగూడ,23ఆగష్టు,ప్రభాతవార్త:*

మర్రిగూడ పోలీస్‌స్టేషన్‌నందు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పీస్‌కమిటీ సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి సిఐ డి.రాజు,మర్రిగూడ ఎస్ఐ కృష్ణారెడ్డిలు మండలంలోని 18 గ్రామపంచాయతీకి సంబందించిన ఉత్సవ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. వినాయక మండపాల నిర్వాహకులు ఆన్‌లైన్‌లో పోలీస్‌శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని,ఉత్సవ కమిటీ సభ్యుల వివరాలు,విగ్రహ ఏర్పాటు,నిమజ్జన వివరాలు తెలియజేయాలన్నారు. ఆయా మండపాలకు సంబందించిన పూర్తి వివరాలను తెలిపాలన్నారు. నిబంధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని వారు అన్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగించేవిదంగా విగ్రహాల ఏర్పాటు చేయవద్దని,డిజెలకు అనుమతి లేదని తెలిపారు. ఎలాంటి అవాంచనీయ కార్యక్రమాలకు తావులేకుండా సంయమనంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని వారు సూచించారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలి



*నాంపల్లి,23ఆగష్టు,ప్రభాతవార్త:*

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని ఇంటర్‌బోర్డు అధికారి,జిల్లా పరిశీలకులు భీమ్‌సింగ్ అన్నారు. శనివారం నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి,తనిఖీ చేశారు. అధ్యాపకులతో సమావేశం నిర్వహించారు. కళాశాలలో మౌలిక సౌకర్యాల కల్పనకు ఇంటర్‌బోర్డు కార్యదర్శి ప్రత్యేక శ్రద్ధవహించాలన్నారు. కళాశాలకు అవసరమైన నిధులు మంజూరు చేశారని,ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాలలో నీట్,ఎప్‌సెట్,క్లాట్ తరగతులు ప్రారంభించాలని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమయానికి అనుకూలంగా విద్యార్థులు కళాశాలకు చేరుకోవడానికి రవాణాసౌకర్యంకోసం ఆర్టీసి అధికారులను కోరనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 100 కళాశాలల్లో మద్యాహ్న భోజనం ఏర్పాటుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు,ఇందులో ఈకళాశాలను కూడా చేర్చుతామని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులకు క్రీడాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకబృందం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గంధం మోహన్‌రావు,అధ్యాపకులు రజనీకాంత్, శ్రీనివాస్, ముత్యాలు,సైదయ్య, బ్రహ్మాచారి, లోకేష్, మధుసూదన్, సృజన్‌కుమార్, రజియా సుల్తానా,నరసింహ,శివ,తదితరులుపాల్గొన్నారు.

## సుధాకర్‌రెడ్డికి ఘన నివాళులు

*గట్టుప్పల్,23ఆగష్టు,ప్రభాతవార్త:*



సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ,మాజీ ఎంపి సురవరం సుధాకర్‌రెడ్డి మరణం వామపక్ష,ప్రజాస్వామ్య ఉధ్యమాలకు తీరని లోటని సిపిఐ మండల కార్యదర్శి వేమనపల్లి రమేష్ అన్నారు. గట్టుప్పల్ మండలసమితి ఆధ్వర్యంలో గట్టుప్పల్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆయన కృషిని కొనియాడారు. వివిద హోదాలలో పనిచేసిన సుధాకర్‌రెడ్డి .మంచి వక్తగా,వాగ్దాటి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి కారింగు శ్రీను,ఐతరాజు లక్ష్మయ్య,చేనేత సంఘం జిల్లా అధ్యక్షుడు ధనుంజయ,కట్ట రమేష్, దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలి



*చింతపల్లి,23ఆగష్టు,ప్రభాతవార్త:*

సిపిఎస్‌ను రద్దుచేసి ఓపిఎస్ అమలు చేయాలని తపస్ మండల అధ్యక్షుడు సోనగంటి వేణుగోపాల్ అన్నారు. శనివారం చింతపల్లి తహసీల్దార్‌కు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగష్టు 23వ తేదీన జివో నెంబర్ 28ద్వారా సిపిఎస్‌ను అమలు చేసిందని,ఈ రోజును పెన్షన్ విద్రోహదినంగా పరిగణిస్తున్నామని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇది చీకటిరోజన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు ఉద్యోగులకు సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ నేలంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రాజ్యాంగ సవరణబిల్లుతో అవినీతిపరులకు చెక్

*గట్టుప్పల్,23ఆగష్టు,ప్రభాతవార్త:*



కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన 130వ రాజ్యాంగ సవరణబిల్లుతో కూడిన అంశాలతో జైలుజవితం,శిక్ష పడిన కేంద్ర రాష్ట్ర మంత్రులకు తక్షణమే ఉధ్వాసన పలికే చట్టమని,కేంద్రం ఈ చట్టం అమలు చేసే తరుణంలో కాంగ్రెస్‌పార్టీ అడ్డుకోవడం సిగ్గుచేటని బిజెపి కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు వీరమల్ల రాజుగౌడ్ అన్నారు. ప్రజా స్వామ్య పరిరక్షణ,ప్రజలకు విశ్వాసంకలగించే దిశగా కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఈ బిల్లును కాంగ్రెస్‌పార్టీకి చెందిన సభ్యులు వ్యతిరేకించడం దురదృష్టకరమన్నారు. కుంభకోణాలకు నిలయంగా,అనేక కుంభకోణాలకు పాల్పడిన కాంగ్రెస్‌పార్టీ రాజ్యాంగ సవరణ బిల్లును అడ్డుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఈ బిల్లుకు దేశవ్యాప్తంగా మేధావులు,ప్రజల మద్దతు సంపూర్ణంగా ఉంటుందని తెలియజేస్తూ,మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల్లో మౌలిక సదపాయాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలి



*గట్టుప్పల్,23ఆగష్టు,ప్రభాతవార్త:*

స్థానిక సమస్యలను విస్మరించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని సిపిఎంపార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం ఆరోపించారు. గట్టుప్పల్ మండల పరిధిలోని తేరటుపల్లి గ్రామంలో సిపిఎం బృందం శనివారం సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో సిసిరోడ్లు,డ్రైనేజి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెల్మకన్నె ,శేరిగూడెం,తేరటుపల్లి గ్రామాలకు బిటి రోడ్డు నిర్మించాలని అన్నారు. ఆయా గ్రామాల్లో డ్రైనీజీ,రోడ్లు,తదితర సమస్యలను పరిష్కరించాలని,మౌలిక సదుపాయాలకోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్నికోరారు. రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని ,గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిభిరాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అచ్చిన శ్రీనివాసులు,పగిళ్ల శ్రీనివాస్,వల్లూరి శ్రీశైలం,కట్ట యాదగిరి,వల్లూరి జంగయ్య,అచ్చిన బీరప్ప. పబ్బు లింగస్వామి,జోగు మల్లయ్య,గిరి భిక్షం,పోలోజు సక్కుబాయి,గిరి సువర్న,మాజీ వార్డు మెంబర్ వల్లూరి కొండమ్మ,పోలోజు రవీంద్రచారి,బండ ముత్తమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి ధరఖాస్తు చేసుకోవాలి



*చండూరు రూరల్,23ఆగష్టు,ప్రభాతవార్త:*

జాతీయ కుటుంబ ప్రయోజన పథకంకింద కుటుంబ యజమానిని కోల్పోయిన కుటుంబానికి 20వేల రూపాయలు అందజేయబడుతుందని, అర్హులైనవారు తహసీల్దార్ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ చంద్రశేఖర్ శనివారం తెలిపారు. 18 సంవత్సరాలనుండి 59 సంవత్సరాల మద్యవయస్సులై,కుటుంబ యజమానిగా ఉండాలని, మరణ ధృవీకరణపత్రం,60వేలలోపు ఆదాయండున్నవారు ఆధార్‌కార్డు,బ్యాంకు అకౌంట్,రేషన్‌కార్డు జీరాక్స్‌లను ధరఖాస్తుఫారానికి జత చేసి ధరఖాస్తు చేయాలని ఆయన తెలిపారు.

## డాన్‌బోస్కో కళాశాలలో హెల్త్ క్యాంపు

*చండూరు,23ఆగష్టు,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపల్‌లో గల డాన్‌బోస్కో కళాశాలలో తులసి హాస్పిటల్ చండూరు, నల్లగొండ వారి ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా డా.మాలె సంతోష్‌రెడ్డి విద్యార్థులకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలంటే క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని,క్రీడల్లో రాణించినవారు విద్యలో కూడారాణిస్తాని వివరించారు. విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి,అవసరమైనవారికి మందులను పంపిణీ చేశారు. భవిష్యత్తులో కళాశాల విద్యార్థులకు,స్టాఫ్‌కు ఉచితంగా వైద్యసేవలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది,కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విల్సన్,స్టాఫ్ పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్‌రెడ్డి మృతి వామపక్ష ఉధ్యమానికి తీరనిలోటు



*చండూరు,23ఆగష్టు,ప్రభాతవార్త:*

సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ ఎంపి అమరజీవి సురవరం సుధాకర్‌రెడ్డి మృతి వామపక్ష ఉధ్యమానికి ,సిపిఐ పార్టీకి తీరనిలోటని సిపిఐ చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ సహాయ కార్యదర్శి పల్లె యాదయ్య,కార్యవర్గ సభ్యులు తిప్పర్తి రాములు,దోటి వెంకన్న,బరిగల వెంకటేష్,బండమీది వెంకన్న,సిహెచ్ ఉషయ్య,గంటా రమేష్,ఇరిగి సంజీవ, బోయపల్లి భిక్షమయ్య,ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కురుపాటి పరమేష్,బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఆదోని వెంకటేశం,జక్కలి రవీందర్,నాయకులు పల్లె నరసింహ, మల్లేశం,యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులు వారంలో అందచేయాలి

*చిట్యాల, ఆగస్టు 23, ప్రభాతవార్త*

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద అర్హులైన దరఖాస్తులను వారం రోజుల్లో గుర్తించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలాఆ త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శనివారం ఆమె టెలికాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమావేశమయ్యారు. కుటుంబంలో 18 నుండి 59 ఏళ్ల మధ్య వయసు గల ప్రాథమిక సంపాదన దారుడు సహజ, అనుకోని మరణం చెందిన పేద కుటుంబాలకు ఒకేసారి రూ.20 వేల ఆర్థిక సహాయం అందించే విధంగానే ఈ పథకం అమలవుతుందని కలెక్టర్ తెలిపారు. మరణం జరిగిన రెండు సంవత్సరాల లోపు కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అయితే అంత్యోదయ అన్నా భీమా యోజన, జన శ్రీ భీమా యోజన కింద ఇప్పటికే లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అర్హులు కాదని స్పష్టం చేశారు. అర్హత నిర్ధారణ కోసం మరణ ధృవీకరణ పత్రం, రేషన్ కార్డు, బీపీఎల్ ధృవపత్రం, వ్యక్తిగత గుర్తింపు పత్రాలు, చిరునామా రుజువు, ఆధార్ లింక్ బ్యాంకు లేదా పోస్టాఫీస్ ఖాతా వివరాలు, కుటుంబ సభ్యుని ధృవపత్రం, ఒక పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో తప్పనిసరిగా జత చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ పథకం కింద నల్గొండ జిల్లాకు 3,500 లబ్ధిదారులు కేటాయించబడ్డారని ఆమె పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు 2024 జనవరి 1 నుంచి మరణించిన వారి వివరాలను మరణ రిజిస్టర్ ఆధారంగా వెంటనే ఎంపీడీవోలకు పంపాలని, ఎంపీడీవోలు పరిశీలన అనంతరం తహసిల్దార్లకు జాబితా అందించాలని ఆదేశించారు. మున్సిపాలిటీల పరిధిలో మున్సిపల్ కమిషనర్లు వివరాలు పంపాలన్నారు. తహసిల్దార్లు అన్ని దరఖాస్తులను పూర్తి పరిశీలన చేసి వచ్చే శనివారానికి ముందు ఆర్డీవోలకు పంపాలని, ఆర్డీవోలు వాటిని ఆన్లైన్ ద్వారా జిల్లా రెవెన్యూ అధికారికి, ఆ తర్వాత కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపబడుతాయని తెలిపారు. ఈ పథకం కింద జిల్లాలో అర్హులైన ఒక్క కుటుంబం కూడా మిగలకుండా అధికారులు కృషి చేయాలని, సమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

# కామ్రేడ్ సురవరం మరణం తీరని లోటు

*కట్టంగూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త*



సుప్రసిద్ధ కమ్యూనిస్టు యోధుడు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటేరి యన్ సురవరం సుధాకరరెడ్డి మరణం వామపక్ష, ప్రజాస్వామ్య ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ నాయకులు తమ ప్రగడ సంతాపం వ్యక్తం చేశారు. సిపిఐ డిండి మండల సమితి ఆధ్వర్యంలో సీపీఐ ప్రజాభవన్ కార్యాలయంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన నేతృత్వంలో పనిచేసిన ఆనేక మంది విద్యార్థి, యువజన నాయకులు తరువాత కాలంలో వివిధ రాష్ట్రాల్లో రాజకీయ నాయకులుగా ఎదిగారన్నారు. సురవరం సుధాకరరెడ్డి చక్కని వాగ్దాటి, విషయ స్పష్టత కలిగిన వక్త. ఒకతరం విద్యార్థి, యువజనులకు ఆయనో ఆకర్షణ.గుర్తింపు పొందిన పార్లమెంటేరియన్ గా కీర్తి గడించారన్నారు. 2012లో పాట్నాలో పార్టీ 21వ మహాసభలో ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. పుదుచ్చేరి (2015), కొల్లాం(2018) మహాసభలో తిరిగి ఎన్నుకోబడిన సుధాకరరెడ్డి 2019 జులై 24న పార్టీ జాతీయ సమితి సమావేశంలో ఆరోగ్య కారణాలతో రిలీవ్ అయ్యారన్నారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పార్టీ తరపున తెలియజేస్తున్నామన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో సిపిఐ తవక్లాపూర్ కార్యదర్శి వంకేశ్వరం చక్రి, సాగర్, ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మహేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురుగి వినయ్, ఎడ్ల శ్రీను,జంగయ్య, జగన్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు అనుమతి పత్రం.. క్యూఆర్ కోడ్ తప్పనిసరి

**ఆన్లైన్‌లో దరఖాస్తు.. పరిశీలన తర్వాతే అనుమతి!!**

**పోలీసు అనుమతులుంటేనే ఏర్పాటుకు అవకాశం**

**చిట్యాల రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త :** వినాయక నవరాత్రి ఉత్సవాలు సమీపిస్తుండటంతో జిల్లాలో మండపాల నిర్మాణాలు ఊపందు కున్నాయి. ప్రధాన రహదారులు, కూడళ్లు, వీధులు, బస్తీల్లో.. గణనాథులను ప్రతిష్ఠించేందుకు వీలుగా మండపాల నిర్మాణాలు తుదిదశకు చేరాయి. నిర్వాహకులు భారీ వినాయక ప్రతిమలను తెచ్చి మండపాల్లో ప్రతిష్ఠిస్తున్నారు. వాటిని అందంగా తీర్చిదిద్దే పనులను కొనసాగిస్తున్నారు. నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో కొనసాగేలా.. జిల్లా పోలీసు ఉన్నతాధికారులు మండపాల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. వినాయక మండపాలకు ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్ ను జారీచేయనున్నారు. ఆన్లైన్ లో వచ్చే దరఖాస్తులను పరిశీలించి, అన్నింటినీ నిర్ధారించుకొని పోలీసులు ఈ ప్రక్రియ చేపట్టనున్నారు. దీనికోసం మండప నిర్వాహకులు విధిగా దరఖాస్తు చేయాలి. ప్రతిష్ఠించే విగ్రహం ఎత్తు, మండప ప్రదేశం, నిమజ్జనం తేదీ, నిమజ్జన ప్రదేశం తదితర వివరాలతో దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుంది. అన్నీ సక్రమంగా ఉంటే అనుమతితో పాటు క్యూఆర్ కోడ్ ను జారీచేస్తారు.అంతా ఆన్లైన్ లోనే... మండప ఏర్పాటుకు పోలీసుశాఖ అనుమతి పొందడానికి పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగాల్సిన పనిలేదు. https://policeportal.tspolice.gov.in వెబ్సైట్ లో అనుమతి కోసం వివరాలను నమోదు చేసుకోవాలి. ఇది ఓ రకంగా దరఖాస్తు ప్రక్రియే. వీటి ఆధారంగా అనుమతులు జారీ అవుతాయి. అనంతరం ఆయా మండపాల్లో పోలీసుల అనుమతి పత్రం, క్యూఆర్ కోడ్, పోలీసు సూచనలను విధిగా ప్రదర్శించాలి. మండపాల వద్ద తప్పనిసరి నిబంధనలు.. జాగ్రత్తలివీ..!! జిల్లాలో వర్షాలు కురుస్తున్న తరుణంలో మండపాల నిర్మాణానికి నాణ్యమైన టార్పాలిన్లతో పాటు ఇతర భద్రత పరికరాలను వాడాలి.!! రాకపోకలకు ఇబ్బందులు కలిగేలా రోడ్డుకు అడ్డుగా మండపాలు ఏర్పాటు చేయకూడదు.!! తప్పనిసరిగా విద్యుత్తు శాఖ అధికారుల అనుమతితో పాటు వారు సూచించిన విధంగానే కనెక్షన్ తీసుకోవాలి.!! నాణ్యతగల వైర్లు వినియోగించాలి. విద్యుదాఘాతానికి అవకాశం లేకుండా చూడాలి.!! అగ్నిప్రమాదాల నివారణకు నీటి బకెట్లు, ఇసుక బస్తాలు సిద్ధంగా ఉంచాలి.!! మండపం వద్ద ఏర్పాటుచేసే ఫ్లెక్సీల్లో కమిటీ సభ్యుల పేర్లు, బాధ్యత వహించే వ్యక్తుల ఫోన్ నంబర్లు ఉండాలి. 24 గంటల పాటు కనీసం ఒక వాలంటీర్ అయినా మండపంలో అందుబాటులో ఉండాలి. !! నిమజ్జన సమయం లో ప్రతి విగ్రహానికి ఐదుగురు బాధ్యులుగా ఉండాలి.!! రెండు స్పీకర్లు మాత్రమే వినియోగించాలి. మండపం వద్ద పోలీసు తనిఖీ కోసం పాయింట్ పుస్తకం ఉంచాలి.!! రాత్రి పది తర్వాత సౌండ్ బాక్సులను వాడొద్దు. సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టొద్దు.!! మండపాల్లో మద్యం తాగడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడటం, అసభ్య నృత్యాలు, ఇతరులను కించపరిచే పాటలు ప్రసంగాలు నిషేధం.!! అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే డయల్ 100కు సమాచారం అందించాలి.

### వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

**మామిడి రవి కుమార్, ఎస్ఐ చిట్యాల**



వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో అందరూ సంతోషంగా నిర్వహించుకోవాలి. పోలీసుశాఖ తరపున అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నాం. మండప నిర్వాహకులు విధిగా అనుమతులు పొందాలి. నిబంధనలను పాటించాలి. పుకార్లను వ్యాప్తి చేయకుండా, మత సామరస్యానికి పాటు పడాలి. ఉత్సవ సమయంలో ప్రజలు, కమిటీ సభ్యులు, పోలీసు శాఖకు సహకరించాలి. ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవిస్తూ పోలీసుల సూచనలను పాటించాలి. అత్యవసర వేళల్లో పోలీసులకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటాం.

# మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శ



**చిట్యాల, ఆగస్టు 23, ప్రభాతవార్త** మున్సిపాలిటీ లోని 1వ వార్డ్ శివనేనిగూడెం గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి డాక్టర్ కన్నెబోయిన కాటమయ్య యాదవ్ అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతదేహాన్ని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్, బొబ్బల శివశంకర్ రెడ్డి, ఆగు అశోక్, రుద్రవరం యాదయ్య తదితరులు ఉన్నారు.




# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 23** నల్గొండ జిల్లా నకిరేకల్ పట్టణం లో శనివారం రోజు వాసవి క్లబ్స్ ఆధ్వర్యంలో అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నకిరేకల్ మెయిన్ రోడ్డులోని మహాలక్ష్మి ఎంటర్ ప్రైజెస్, ఫర్నిచర్స్ వద్ద అన్నదానం కార్యక్రమం చేసినారు, ఈ కార్యక్రమానికి దాతలుగా కందగట్ల రామన్న భాగ్యలక్ష్మి, దంపతులు సహకరించినారు. ఇట్టి కార్యక్రమంలో 200 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించినారు, ఇట్టి కార్యక్రమంలో వాసవి క్లబ్స్ అధ్యక్షులు గుడిపాటి రవి, తేలుకుంట్ల రాజు, కందగట్ల శ్వేత, ఉపాధ్య క్షులు కొండ్లె శైలజ, ప్రధాన కార్యదర్శి శ్రీకాకోళ్ల వెంకన్న, రేపాలపరిమళ, కోశాధికారి రేపాల మనోజ్ కుమార్, బ్రహ్మదేవర వేణు, జోన్ చైర్మన్ గుండా నరేందర్, వీరవెల్లి రఘునాథ్, తదితరులు తదితరులు ఈ అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకం దరఖాస్తులకి ఆహ్వానం

ప్రభాతవార్త కేతేపల్లి ఆగస్టు 23

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం ఎన్ఎఫ్ బిఎస్ ద్వారా 01/01/2024 నుండి 23/08/2025 ఈరోజు వరకు,18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సు కలవారు చనిపోయినచో వారి కుటుంబాలకు ఇరవై వేలు రూపాయలను ఏక మొత్తంలో చెల్లించుటకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది,తేదీ 25 8 2025 రోజున రెవెన్యూ అధికారులు గ్రామాలకు విచ్చేస్తున్నారు,కావున మన మండలం లోని అన్ని గ్రామాల కు సంబంధించి ఎవరైనా లబ్ధిదారులు దరఖాస్తు ఫారాన్ని నింపి సంబంధిత ధ్రువపత్రాలతో తేదీ 25/08/2025 అనగా సోమవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో సమర్పించగలరు,కావలసిన ధ్రువ పత్రాలుచనిపోయిన వారి మరణ ధ్రువీకరణ పత్రం, దరఖాస్తుదారుని ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు, లేదా ఓటర్ కార్డు,లేదా డ్రైవింగ్ లైసెన్స్,ఇన్కమ్ సర్టిఫికెట్.రేషన్ కార్డుపాస్ ఫోటోలు2బ్యాంక్ ఎకౌంట్ జిరాక్స్ కాపీ.పైవన్నీ రెండు సెట్ల జిరాక్స్ కాపీలు గ్రామపంచాయతీ కార్యాలయంలో సమర్పించాలి.

# ఉద్యోగ భద్రతపై ఆశ వర్కర్ల ఎంపీ, ఎమ్మెల్యేలకు వినతి



**కట్టంగూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త,** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ కట్టంగూర్ మండల్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం కట్టంగూరు మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవానికి వచ్చిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంలకు పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం ఆశా వర్కర్లకు ప్రకటించిన వేతనంతో కలుపుకొని కనీస వేతనం రూ.18వేల ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించి, ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, ఏఎంసీ టార్గెట్లతో ఆశలను వేధింపులకు గురి చేయొద్దని వినతిపత్రం సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ (సీఐటీయూ) యూనియన్ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి తవిటి వెంకటమ్మ, కట్టంగూరు మండల యూనియన్ అధ్యక్ష,కార్యదర్శులు చౌగొని ధనలక్ష్మి, భూపతి రేణుక, సబ్ సెంటర్ లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్**
**వినాయక చవితి ఉత్సవాలకు జిల్లాలో డి.జె ఏర్పాటుకు అనుమతులు లేవు**
**ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను రోడ్డుకు ఇరుపక్కల ప్రతిష్టించుకోవాలి**
**సోషల్ మీడియాపై ప్రత్యేక మానిటరింగ్ సెల్ ఏర్పాటు**
**ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలి..**



**నల్గొండ టౌన్ ఆగస్టు 23, ప్రభాతవార్త:** రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు జిల్లాలో శాంతియుత వాతావరణం భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని, ప్రజలకు ఇబ్బంది కలిగించే అధిక శబ్దం కలిగించే లౌడ్ స్పీకర్లు, డి.జె లకు అనుమతి లేదని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. డి.జే నిర్వాహకులు ఎట్టి పరిస్థితుల్లోనూ వినాయక మండపాల వద్ద గాని ఊరేగింపులకు గాని డి.జేలు ఏర్పాటు చేయకూడదని అన్నారు. గణేష్ విగ్రహాల వద్ద నిర్వాహకులు స్పీకర్లను తక్కువ సౌండ్ తో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని, ఎవరైనా నిర్వాహకులు లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా పాఠశాలలు, కళాశాలలు, ఆసుపత్రులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలకు మరియు ఇతర ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలిగేలా చేయరాదు అన్నారు. మండప నిర్వాహకులు ప్రజలకు వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా విగ్రహాలను రోడ్డుకు ఇరుపక్కల ప్రతిష్టించుకోవాలనీ సూచించారు. వినాయక విగ్రహాల ఏర్పాటు చేయుటకు నిర్వాహకులు నందు వివరాలు పొందుపరిచి అప్లికేషన్‌ను సంబంధిత పోలీస్ స్టేషన్‌లో అందజేయాలని సూచించారు. వినాయక ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసు వారి చూచనలు పాటిస్తూ సహకరించగలరని కోరారు...గణేష్ మండప నిర్వాహకులు పాటించవలసిన నిబంధనలు:.. మండపం ఏర్పాటు చేయు స్థలం వారి యాజమానుల అనుమతులు తీసుకోవాలని,గణేష్ మండపాల కొరకు విద్యుత్ శాఖ అనుమతితోనే కనెక్షన్ తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ జరుగకుండా మంచి నాణ్యత గల వైరు ఉపయోగించాలి, గణేష్ మండపాల నిర్వాహకులు వారి మండపాల కమిటీ వివరాలు, మండపాల బాధ్యత వహించే వారి వివరాలు, ఫోన్ నెంబర్లను మండపంలో ఏర్పాటు చేయాలని తెలిపారు. గణేష్ మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట అడటం, అసభ్యకరమైన నృత్యాల ఏర్పాటు, అన్యమతస్తులను కించపరిచే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడటంపై పూర్తిగా నిషేధమని విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి, పోలీసు అధికారుల తనిఖీకి వచ్చినప్పుడు అందులో వ్రాసి సంతకం సూచనలు చేస్తారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు విధిగా ఏర్పాటు చేసుకోవాలని మండపాల్లో ఏదైనా అనుమానాస్పదంగా బ్యాగులు, ప్లాస్టిక్ సంచులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినట్లయితే తక్షణమే డయల్ 100 గాని లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎలాంటి రూమర్స్, వదంతులను నమ్మకూడదు, ఎవ్వరికైనా ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత పోలీసు వారికి లేదా డయల్ 100 కి సమాచారం అందించాలని సూచించారు.

# నల్గొండలో అట్టహాసంగా ఈశా గ్రామోత్సవం వేడుకలు..

**పోటీలను ప్రారంభించిన ఏఎస్పి రమేష్**



**నల్లగొండ, ప్రభాతవార్త, ఆగస్టు 23 :** నల్గొండలో పట్టణంలోని మేకల అభినవ్ స్టేడియంలో 17వ ఈశా గ్రామోత్సవం శనివారం అట్టహాసంగా జరిగింది. ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ క్రీడా పోటిల్లో పురుషుల వాలీబాల్‌లో 15 జట్లు, మహిళల త్రోబాల్‌లో 10 జట్లు ప్రాతినిధ్యం వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీలను నల్గొండ జిల్లా అదనపు ఎస్పీ జి. రమేష్ ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. ఆటగాళ్ళు, ఇంకా పోటీలను చూడడానికి వచ్చిన గ్రామస్థులు అందరూ ఎంతో ఉత్సాహంగా వేడుకలో పాల్గొన్నారు. 2004లో సద్గురు ప్రారంభించిన ఈశా గ్రామోత్సవం, గ్రామీణ భారతదేశ స్ఫూర్తిని పునరుజ్జీవింప జేయడానికి ఉద్దేశించదని నిర్వాహకులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో 22 జిల్లాలలో ఈ పోటీలు నిర్వహించబడతాయని పేర్కొన్నారు. ఆగస్టు 15 నుండి సెప్టెంబర్ 21 వరకు క్లస్టర్(జిల్లా స్థాయి), డివిజనల్(రాష్ట్ర స్థాయి), ఫైనల్(దక్షిణ భారత దేశ రాష్ట్రాల పోటీ) 3 దశల్లో మ్యాచ్‌లు నిర్వహించబడతాయని తెలిపారు. ప్రతీ స్థాయిలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లకు మెరిట్ సర్టిఫికెట్, నగదు బహుమానం ఉంటుందన్నారు. సద్గురు, వేలాది మంది సమక్షంలో ఫైనల్ ఈవెంట్ సెప్టెంబర్ 21న ఈశా యోగా సెంటర్, కోయంబత్తూరులోని ఆదియోగి వద్ద జరగనుందన్నారు. విజేత జట్లకు ఈశా రిజువినేషన్ ట్రోఫీ, నగదు బహుమతులు వాలీబాల్ (పురుషులు) రూ.5 లక్షలు, త్రోబాల్ (మహిళలు) రూ.5 లక్షలు. మొత్తంగా కోటి రూ.1 కోటికి పైగా నగదు బహుమతులు ఉంటాయన్నారు. డి ఎస్ వై ఓ అక్బర్ అలీ, లయన్స్ క్లబ్ వైస్ గవర్నర్ కె.సతీష్, కేబినెట్ సెక్రెటరీ రామకృష్ణ, ఎస్జిఎఫ్ సెక్రెటరీ విమల, పెటా సెక్రెటరీ శ్రీమతి కవిత గారు, పెటా సెక్రెటరీ శ్రీనివాస్, పెటా సెక్రటరీ వెంకట్ రామ్ రెడ్డి విచ్చేసి ఆటగాళ్ళను ఉత్తేజపరిచారు.

# ఎన్జీ కళాశాలలో మెగా రక్తదాన శిబిరం

**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 23 :** విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా శనివారం నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్స్, సోషల్ సర్వీస్ వింగ్ బ్రహ్మ కుమారిస్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ



సంయుక్తంగా మెగా రక్తదానం శిబిరాన్ని శనివారం నిర్వహించారు. శిబిరాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథిగా లైన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ ఆర్. మదన్ మోహన్, ఎంజియూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ పి. మద్దిలేటి పాల్గొనీ ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఆర్.మదన్ మోహన్ మాట్లాడుతూ రక్తదానంతో మరొక జీవితాన్ని నిలబెట్టి ప్రాణం పోస్తున్నారని అన్నారు. మద్దిలేటి మాట్లాడుతూ ఎంజియూ పరిధిలో నాగార్జున ప్రభుత్వ కళాశాలలో ప్రజలకు అత్యవసర, ప్రాణాపాయ సమయాల్లో రక్తదానం చేయడం ద్వారా అనేక మంది ప్రాణాలు మీరు నిలబెడుతున్నారన్నారు. బ్రహ్మ కుమారి ఈశ్వరీయ నల్గొండ ఇంచార్జ ధనలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయాలన్నారు. శిబిరంలో ఎన్ఎస్ఆర్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థిని విద్యార్థులు ఇతరులు 60 బ్లడ్ యూనిట్స్ రక్తాన్ని ఇచ్చారు. ఈ కార్య క్రమంలో డాక్టర్ పుల్లారావు, సైదిరెడ్డి, బ్రహ్మకుమారి సభ్యులు,యన్ ఎస్ ఎస్ యూనిట్స్ నర్సింగ్ కోటయ్య, ఎం. వెంకటరెడ్డి, డాక్టర్ బొజ్జ అనిల్ కుమార్, డాక్టర్ మల్లేశం, సావిత్రి బోధన, సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు


# మృతి చెందిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందజేసిన దైద రవీందర్....!!

*ప్రభాతవార్త నకిరేకల్ ఆగస్టు 23*



ఈరోజు నకిరేకల్ మండలం టేకులగూడెం గ్రామ నిరుపేద కుటుంబానికి చెందిన పన్నాల శివరెడ్డి (25) అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి దహన సంస్కారాలకు నిమిత్తం ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, పాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చింత పున్నయ్య, టేకులగూడెం తాజా మాజీ ఉపసర్పంచి మల్లారెడ్డి, ఏకుల శ్రీశైలం, ఎలిజాల నాగరాజు, సంజీవరెడ్డి, సత్తిరెడ్డి, రాములు, అంజయ్య, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి,సత్తయ్య, లింగారెడ్డి, సాయి, రాజు, మహేష్, నాగరాజు, తదితరులు శివారెడ్డి దహన సంస్కారాలలో పాల్గొన్నారు, నమస్కారాలు పాల్గొన్నారు.

## నల్లగొండ వార్త



# గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

**– నల్లగొండ డీఎస్పీ కె. శివరాం రెడ్డి**



**నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 23 :** రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఉద్దేశించి, నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం నల్లగొండ సబ్ డివిజన్ డి.ఎస్.పి కె శివరాం రెడ్డి నల్గొండ పట్టణంలోని శాంతి సంఘం సభ్యులతో, గణేష్ నిర్వాహకులతో పట్టణంలోని స్టార్ ఫంక్షన్ హాల్లో శాంతి సంఘ సమావేశం ఏర్పాటు చేసి, మాట్లాడుతూ, నల్లగొండ పట్టణ ప్రజలు గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, అదేవిధంగా గణేష్ మండప నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. గణేష్ ఏర్పాటు వివరాలను విధిగా ఆన్లైన్ చేసుకోవాలని, గణేష్ మండపం వద్ద మైక్ సెట్ ల సౌండ్ వల్ల ఇతరులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. అనంతరం పీస్ కమిటీ సభ్యులు ఇచ్చిన సూచనలను, సలహాలను గణేష్ మండప నిర్వాహకులు పాటించాలని సూచించారు. సమావేశంలో నల్గొండ ఆర్డీఓ అశోక్ రెడ్డి, సీఐలు ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, రాఘవరావు, మహాలక్ష్మయ్య, ఎస్ఐలు గోపాలరావు, ఎర్ర సైదులు, సైదాబాబు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, గ్రంథాలయ ఛైర్మెన్ హాఫీజ్ ఖాన్, అబ్బగోని రమేష్, లక్ష్మయ్య, ఖలీం, హాశం , వీరెల్లి చంద్ర శేఖర్, కర్నాటి యాదగిరి, కౌన్సిలర్స్, పట్టణ పీస్ కమిటీ సభ్యులు, గణేష్ మండప నిర్వహకులు పాల్గొన్నారు.

# సిపిఐ నేత సురవరం మృతికి మంత్రి కోమటిరెడ్డి సంతాపం

*నల్లగొండ ప్రభాతవార్త ఆగస్టు 23:*

భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు, లోక్‌సభ మాజీ సభ్యుడు, కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల నల్గొండ శాసన సభ్యులు, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలం కలిగిన సురవరం సుధాకర్ రెడ్డి చివరి వరకు నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేశారని గుర్తుచేసుకున్నారు. విద్యార్థి దశ నుంచే అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్నారని, దేశ రాజకీయాల్లో ముఖ్యంగా వామపక్ష రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషించారని, ఆయన మరణంతో దేశం ఒక గొప్ప ప్రజాస్వామిక వాదిని కోల్పోయిందని పేర్కొన్నారు. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎన్నికైన సురవరం ప్రజా సమస్యల విషయంలో నిరంతరం ముందుండి పోరాటం చేశారన్నారు. నిబద్ధతగల నాయకునిగా దేశ రాజకీయాల్లో సురవరం సుధాకర్ రెడ్డి తనదైన ముద్ర వేసుకున్న గొప్ప నాయకుడు వారినీ కోల్పోవడం చాలా బాధాకరమన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం కల్పించాలని ప్రార్థించారు. సురవరం కుటుంబ సభ్యులు, అభిమానులకు మంత్రి కోమటిరెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# కుటుంబ ప్రయోజన పథకంను సద్వినియోగం పరుచుకోవాలి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 23*

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (వినీతీళీ ) కింద ఇంటి పెద్ద తేదీ 24.8.2023 నుండి 23.8.2025 లోపు మరణించిన వారి కుటుంబ సభ్యులు తహసిల్దార్ కార్యాలయం నార్కెట్‌పల్లి నందు ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకోవాలని,మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని మండల తహశిల్దార్ ఒక ప్రకటనలో కోరారు.

# రాఘవపురం రోడ్డుకు మరమత్తులు చేయాలి

బీబీనగర్, ఆగస్ట్ 23 ప్రభాతవార్త:




మండల పరిధిలోని వెంకిర్యాల గ్రామంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యువజన సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్వే అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలపై పరిశీలన చేయడం జరిగింది. రాఘవపురం నుండి వెంకిర్యాలకు వచ్చే రోడ్డు గుంతల మాయంగా మారి ప్రమాదాలకు జరుగుతున్నాయని రోడ్డుకు మరమ్మత్తులు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్,నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పదవులు కాపాడుకోవడం తప్ప ప్రజా సమస్యలపై కనీస దృష్టి లేకుండా పరిపాలన చేస్తున్నారని అన్నారు. రాఘవపురం నుండి వెంకిర్యాల గ్రామం మీదుగా అనేకమంది విద్యార్థులు పరిశ్రమలలో పనిచేసే కార్మికులు గ్రామస్తులు రాత్రి సమయాలలో ప్రయాణాలు చేస్తుంటారని, రోడ్డు గుంతలుగా మారి వర్షం కారణంగా అనేక ప్రమాదాలు జరిగిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. అనేకమంది ప్రాణాలు సైతం కోల్పోయిన పరిస్థితి ఉన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారుతున్న పాలకులు మారుతున్న రోడ్డు మాత్రం మారడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అనేక వాగ్దానాలు చేసి గెలవగానే ప్రజా సమస్యలను పక్కన పెడుతున్న నాయకులకు గ్రామాలకు అభివృద్ధిపై కనీసం దృష్టి లేదని విమర్శించారు. ఓట్ల సమయంలో తప్ప మిగతా సమయాలలో గ్రామాల పర్యటన చేయడంలో ప్రజా ప్రతినిధులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తే తప్ప అభివృద్ధిలో గ్రామాలు ముందుకు సాగవని పేర్కొన్నారు. నాయకులకు అధికారులకు కనీసం చిత్తశుద్ధి ఉంటే రోడ్డు మరమ్మతుల పనులను వెంటనే పూర్తిచేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మాదారం శివకుమార్, గ్రామ యువత ఎదులాబాద్ లక్ష్మీనారాయణ, శివకుమార్, జీవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు దిగ్గజం సురవరం మరణం తీరని లోటు

భువనగిరి రూరల్ ఆగస్టు 23 ప్రభాతవార్త

:సిపిఐ అగ్ర నాయకులు, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో కీలక పాత్ర పోషించిన సురవరం సుధాకరరెడ్డి మరణం యావత్ భారత దేశ ప్రజానీకానికి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం సుధాకర్ రెడ్డి మరణం పట్ల సీపీఐ కార్యాలయ ఆవరణలో, జిల్లా కేంద్రంలోని వినాయక చౌరస్తాలో సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర 4వ మహాసభలు ముగిసిన కొద్ది నిమిషాలకే తమ ఆత్మీయ నేత సురవరం మరణించిన వార్త సిపిఐ నాయకులు, పార్టీ శ్రేణులకు తీవ్ర దిగ్భ్రాంతిని మిగిల్చిందని అన్నారు. 1942, మార్చి 25న ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కాన్‌రేవ్‌పల్లిలో జన్మించిన ఆయన జాతీయ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిగా



ఢిల్లీలో ఉంటూ దేశవ్యాప్త విద్యార్థి, యువజన ఉద్యమాల వ్యాప్తికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. సురవరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సీపీఐ పార్టీ తరపున తెలియజేస్తున్నామన్నారు. ఈ నివాళి కార్యక్రమంలో సీపీఐ సహాయ కార్యదర్శులు బోలగాని సత్యనారాయణ, చెడే చంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, ఎండీ ఇమ్రాన్, ఏశాల అశోక్, బిఎస్పి రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, సిపిఐ మండల కార్యదర్శులు గాదెగాని మాణిక్యం, కల్లేపల్లి మహేందర్, దాసరి లక్ష్మయ్య, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శులు కూరెళ్ల మచ్చగిరి, గనబోయిన వెంకటేష్, కార్యవర్గ సభ్యులు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదివాసీలపై ఆపరేషన్ కగార్ అత్యాకాండను నిలిపివేయాలి

బట్టు రామచంద్రయ్య ఆదివాసి హక్కుల పోరాట కన్వీనర్

భువనగిరి రూరల్ ఆగస్టు 23 ప్రభాతవార్త



:ఆదివాసీలపై ఆపరేషన్ కగారు హత్యకాండను ఆపివేయాలని, కాల్పుల విరమణ పాటించాలని కోరుతూ నేడు వరంగల్ పట్టణంలో నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ బట్టు రామచంద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం భువనగిరి పట్టణంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించి మాట్లాడుతూ దేశంలో ఆదివాసులు జీవించే హక్కు పూర్తిగా ప్రమాదంలో పడిందని, తర తరాలుగా దట్టమైన అడవులు, కొండలతో, జంతువులతో గడిపిన ఆదివాసీల సాంస్కృతిక జీవన వ్యవస్థ, వారసత్వం ధ్వంసం చేయబడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన అనుయాయులైన అంబానీ, అదాని లాంటి కార్పొరేట్ శక్తులకు అడవి సంపదను దోచి పెట్టడానికి ఈ ఆపరేషన్ కగారు పేరుతో హత్యాకాండను కొనసాగిస్తున్నారని ఈ విధానాలకు వ్యతిరేకంగా నేడు వరంగల్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో నిర్వహిస్తున్న బహిరంగ సభలో ప్రజాతంత్ర వాదులు, లౌకికవాదులు, అభ్యుదయవాదులు, ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కొండమడుగు నర్సింహ్మా, దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, అశోక్, నాగమణి, మైసయ్య, వెంకటేశ్, ఎల్లయ్య , యాదగిరి, లీల, బాల్ నరసింహ, లక్ష్మీనరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవెల్లి నూతన బ్రిడ్జి నిర్మాణాలను పూర్తి చేయాలి

బీబీనగర్, ఆగస్టు 23 ప్రభాతవార్త:



రుద్రవెల్లి నూతన బ్రిడ్జి నిర్మాణాలను పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీబీనగర్ మండల పార్టీ అధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, బూత్ అధ్యక్షులు కాటం మైసయ్య ఆధ్వర్యంలో శనివారం రుద్రవెల్లి బ్రిడ్జి వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కొప్పుల యాదిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ బీబీనగర్ భూదాన్ పోచంపల్లి మార్గమధ్యలో గల రుద్రవెల్లి గ్రామం వద్ద రాకపోకలకు ప్రజలు ప్రాణాల అరచేతిలో పెట్టుకొని ప్రయాణం సాగిస్తున్నారని అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను మరిచారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బోయపల్లి గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గూడూరు నరోత్తం రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శిలు కాసుల శ్రీకాంత్ గౌడ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు అప్పిరెడ్డి శ్రీధర్ రెడ్డి, ధరావత్ బాల్య నాయక్, బర్ల ఐలయ్య, మండల కార్యదర్శి మో మోటే మహేష్, రాంపల్లి రేణుక, గాడి రమేష్, కోశాధికారి పాదం గణేష్ రావు, జిల్లా ఓబీసీ కార్యదర్శి పసులాది రామ్ చందర్, ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బిట్ల రవి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గాదె లింగారెడ్డి, సీనియర్ నాయకులు ముసుకే సుధాకర్ రెడ్డి, పొట్ట నవీన్ కుమార్, దేవరపల్లి శ్రీధర్, దాసబోయిన వెంకటేష్ ఉప్పల చారి, యాస బాలకృష్ణ రెడ్డి, శ్రీకాంత్ మండల యువ మోర్చా ఉపాధ్యక్షులు కసగొని వంశీ గౌడ్, ఉపాధ్యక్షుడు కోతి ప్రదీప్ గౌడ్, బూతు అధ్యక్షులు పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఎయిమ్స్ లో స్థానికులకే ఉద్యోగాలు కల్పించాలి



బీబీనగర్, ఆగస్టు 23 ప్రభాతవార్త:

బీబీనగర్ ఎయిమ్స్ లో స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని ఈనెల 25వ తేదీన శాంతియుత నిరసన దీక్ష చేపట్టనున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు పిట్టల అశోక్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీ గోలి సంతోష రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాలవేసి దీక్షకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఎయిమ్స్ ఏర్పాటు కొరకు భూములు త్యాగాలు చేసి, గాలి నీటి కాలుష్యాన్ని భరిస్తున్న బీబీనగర్ వాసులకు ఉద్యోగాలు దక్కాల్సిన అవసరం ఉందని అన్నారు . ఎయిమ్స్ కాంట్రాక్టర్లు దొంగ చాటున ఇతర ప్రాంతాల వారికి ఉద్యోగాలు అమ్ముకుంటున్నారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ తరఫున ఇంటింటికి కరపత్రం పంపిణీ చేస్తామని, ప్రజలకు వివరించి దీనిపై ప్రత్యక్ష పోరాటం చేస్తామని అన్నారు. కేంద్రం,రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి పార్టీలు ఈ సమస్యను పట్టించుకోకపోవడం దారుణమని ఈ సందర్భంగా తెలియజేశారు. సోమవారం రోజు ఎయిమ్స్ గేటు ముందు జరిగే దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లగారి శ్రీనివాస్, అమృతం శివకుమార్, దేవరకొండ శ్రీనివాస్, దవాడి బాలయ్య, పంజాల మహేష్ గౌడ్, దేవరుప్పుల పృథ్వీరాజ్,పొట్ట శ్రీనివాస్, పొట్ట రాజు, కుశంగల మురళి, పేరబోయిన నరేష్, వంగరి పరాంశం , బోయిన కృష్ణ, మిట్టు, మహమ్మద్ జానీ పాషా, ముతోజు అశోక్ చారి, మర్రి శ్రీకాంత్, రాంపల్లి కుమార్ పాండురంగ చారి, ఉడుత మహేష్, గోరుకొండ శివ, వేముల శ్రీకాంత్, ఎండి ఫసివుద్దీన్ , ఆకుల సాయి జడ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి అవసరమైన సమాచారాన్ని అందించడంలో వార్త కీలక పాత్ర

బీబీనగర్, ఆగస్టు 23 ప్రభాతవార్త




:సమాజానికి అవసరమైన సమాచారం అందించడంలో వార్త దినపత్రిక కీలక పాత్ర పోషిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండం ప్రభాకర్ అన్నారు. మండలంలోని మహాదేవపురం గ్రామంలో శనివారం వార్త 29వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య సౌధానికి మూలాధారంలో వార్త దినపత్రిక ఒకటని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా వ్యవహరిస్తూ ప్రభుత్వ పథకాలతో పాటు ప్రభుత్వ పనితీరును ఎప్పటికప్పుడు ఎండగడుతూ ముందుకు సాగుతున్నదని అన్నారు. ప్రజల పక్షాన ప్రత్యామ్నాయ శక్తిగా వార్త దినపత్రిక ప్రతిరోజు తనదైన శైలిలో ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. ప్రజల శ్రేయస్ కోసం వార్తాదినపత్రిక చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు.

# టూ టౌన్ పరిధిలో మౌలిక వసతులు మెరుగు పర్చాలి

మిర్యాలగూడ. ఆగష్టు 23 ప్రభాతవార్త

పట్టణం లోని టూ టౌన్ పరిధిలో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు మెరుగు పర్చాలని టూ టౌన్ బిజెపి పార్టీ నాయకులు శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. హనుమాన్ పేట ప్లైఓవర్ నుంచి రైల్వే ట్రాక్ వరకు, రవీంద్ర నగర్ కాలనీల్లో రాత్రిపూట వీధి దీపాలు వెలగడం లేదన్నారు. గుంతలమయమైన రోడ్లతో పాటు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. నందిపాడు రోడ్డులో నత్త నడక న సాగుతున్న అండర్గ్రౌండ్ డ్రైనేజీ పనుల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా పనులు పూర్తి చేయాలని కోరారు. దోమలు వ్యాప్తి, నీటి వృధా పై కమిషనర్ దృష్టి పెట్టాలని వినతి పత్రం లో కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ టూ టౌన్ బీజేపీ అధ్యక్షులు పెద్ద బోయిన వెంకటరమణ యాదవ్, నాయకులు, నందికొండ హరిప్రసాద్, నిరంజన్ రెడ్డి, కనపర్తి రాంప్రసాద్, కంచుకొమ్ముల వేణు, చిలుకూరు శ్యాము, కొండేటి



శేఖర్, భాష, సృజన , సోమలింగ యాదవ్, మేడి నవీన్ , సైదులు, జిల్లా నాయకులు రేపాలపురుషోత్త రెడ్డి , తుమ్మలపల్లి హనుమంత రెడ్డి , బంటు సైదులు, ఎడ్ల రమేష్, సజ్జల నాగిరెడ్డి, లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్ రావు, కనపర్తి సత్య ప్రసాద్. సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

మిర్యాలగూడ. ఆగష్టు 23 ప్రభాతవార్త:

గణేష్ నవరాత్రి ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా శాంతి సామరస్యాలతో కూడి న సౌరుద్భావ వాతావరణంలో పరమత సహనాన్ని పాటించి ప్రశాంతంగా జరుపుకోవాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్) అన్నారు. శనివారం స్థానికంగా ఐఎంఏ ఫంక్షన్ హాల్లో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పండుగలు ప్రజలందరూ సంప్రదాయబద్ధంగా ఆందోళ్ళ వాల మధ్య ఘనంగా నిర్వహించుకోవాలని. అందుకు అందరి సహకారం అవసరమన్నారు. అనంతరం డిఎస్పీ రాజశేఖర్ రాజు మాట్లాడుతూ మిర్యాలగూడ సబ్ డివిజన్ పోలీస్ పరిధిలో ఈనెల 27 నుండి నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజా భాగస్వామ్యంతో అన్ని శాఖల సమన్వయ సహకారంతో ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు. వినాయక చవితి మండపాల ఏర్పాటు పట్ల నిర్వాహకులు నిర్దేశించిన నమూనాలో అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోవాలని, విగ్రహాల ఏర్పాటు, మండపాలకు విద్యుత్ సౌకర్యం, నిమజ్జన స్థలము తేదీలను ముందస్తుగానే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. నిమజ్జన, ఇతరత్రా సందర్భాలలో డీజేలను నిషేధించినట్లు అన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని, ప్రజలు, నిర్వాహకులు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ వేడుకల్లో అసాంఘిక శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అందుకు శాంతికమిటీ సభ్యులు సహకరించాలన్నారు. సబ్ డివిజన్ పరిధిలో



వాడపల్లి, నాగార్జునసాగర్, వేములపల్లి, 14వ మైలు వద్ద ఏర్పాట్లు చేస్తున్నామని, సీసీ కెమెరాలు పర్యవేక్షణలో పోలీసుల నిఘా ఉంటుందన్నారు. సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాట్లాడుతూ మున్సిపల్, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక, ప్రజారోగ్య శాఖల ఆధ్వర్యంలో అందరూ సమన్వయంగా సహకరించి వేడుకలను శాంతియుతంగా ముగిసేలా చూడాలన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, విద్యుత్ డి శ్రీనివాస చారి. మున్సిపల్ డి ఈ వెంకన్న.పట్టణ ఒకటి, రెండవ సర్కిల్ ఇన్స్పెక్టర్లు మోతిరామ్, సోమనర్సయ్య, పి ఎన్ డి ప్రసాద్, ఎస్ ఐ లు రాంబాబు, సైదిరెడ్డి, చల్ల శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, పార్టీ 25వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, భాస్కర్ నాయక్. సాయిల్ యాదవ్. ఉత్సవ కమిటీ సభ్యులు, అఖిలపక్ష నాయకులు తదితరులున్నారు

# గోగు వారి గూడెం లో పనుల జాతర

మిర్యాలగూడ. ఆగష్టు 23 ప్రభాతవార్త.

రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం గ్రామాల సత్వర, సమగ్ర అభివృద్ధితో పాటు మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా గత ఏడాది నిర్వహించిన ప్రజా పనుల జాతర స్పూర్తితో మిర్యాలగూడ మండలం గోగువారిగూడెంలో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పనతో పాటు గ్రామానికి అవసరమైన రహదారులు, మంచినీటి సరఫరా, వనరుల, సంపదసృష్టి , ఉపాధి హామీ పథకం అమలు తదితర కార్యక్రమాల నిర్వహణపై సమీక్షి ంచి ప్రతిపాదనలు చేశారు. అనంతరం గ్రామంలో ఉత్తమ సేవలందించిన మల్టీపర్పస్ వర్కర్, ఉపాధి హామీ పథకంలో వంద రోజులు పూర్తి చేసిన వారిని సన్మానించారు. ఈ



కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జగదీష్. టెక్నికల్ టి రేణుక. ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీలత. అంగన్వాడి టీచర్లు జంగా మల్లేశ్వరమ్మ. బంధన కంటి ర్యూన్సీ. గ్రామ సిబ్బంది దైద నాగయ్య. ముద్ద మట్టయ్య. నీరుడు రాములు తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు స్వయం ఉపాధి సాదించాలి

మిర్యాలగూడ. ఆగష్టు 23 ప్రభాతవార్త

దివ్యాంగులు మానసిక సంకల్పం తో స్వయం ఉపాధి సాదించాలని మిర్యాలగూడ ఎంపిడివో శేష గిరి శర్మ అన్నారు. డాక్టర్ రెడ్డీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పీ డబ్ల్యూ డీ డైరెక్టర్ శ్రీనివాస్, ట్రైనీ లు సాయితేజ, ఓం ప్రకాష్ లు అర్హులకు శిక్షణ కల్పించగా సంస్థ ప్రతినిధులు రూ. 25 వేల నగదు సహాయం అందజేశారు. దివ్యంగులు ఆత్మ న్యూనత కు గురవకుండా స్వయం ఉపాధి సాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రామలింగయ్య, సీడీపీఓ. మమత, ఏపీఎంలు దిలీప్ కుమార్. నిజాముద్దీన్. సీసీలు హైమావతి. వినీల. రాజేష్. అన్నపూర్ణ.రాణి తదితరులు పాల్గొన్నారు



# మండల అధికారులతో సమీక్షా

మాడుగులపల్లి, ఆగష్టు 23ప్రభాతవార్త

మండల అధికారులతో విస్తృత సమావేశం నిర్వహించిన జిల్లా డిప్యూటీ కలెక్టర్, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు. ఈ సమావేశం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లో జరుగుతున్న పనుల పర్యవేక్షణ, లబ్ధిదారుల కల్పించాల్సిన అవగాహన పై పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణ ఉండాలని, రైతులకు అందాల్సిన యూరియా విషయం లో ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలనీ, గత కొద్ది రోజులుగా కురిసిన వర్షాలకు వాతవరణం లో కలిగిన మార్పులకు, దోమల వలన, మురుగు నీటి నిల్వల వలన వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశం అధికారులకు సూచనలు చేసిన మండల ప్రత్యేక అధికారి. ఈ సమావేశం లో తహసీల్దార్ సరోజ పావని, ఇంచార్జి ఎంపిడిఓ సంగీత, మండల విద్యాధికారి వెంకటమ్మ, మండల వ్యవసాయ అధికారి శివరాం పశు వైద్యాధికారి వినయ్ కుమార్,మాడుగులపల్లి సెక్రటరీ ఖాసీం, పంచాయతీ కార్యదర్శులు. మొదలగువారు పాల్గొన్నారు.

మిర్యాలగూడ



# ఎన్ ఎఫ్ బి ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం. ప్రభాతవార్త:



దారిద్ర్య రేఖకు దిగువ నుండి 18 నుండి 59 ఏళ్ల వయసు గల కుటుంబ యజమాని చనిపోతే అతని కుటుంబాన్ని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని సద్వినియోగం పథకాన్ని( ఎన్ ఎఫ్ బి ఎస్ ) చేసుకోవాలని తహశీ ల్దార్ గాజుల ప్రమీల అన్నారు. శని వారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ 12 ఏప్రిల్ 2017 తర్వాత కుటుంబ యజమాని చనిపోతే ఆ కుటుంబాన్ని పోషించే బాధిత మహిళా కుటుంబానికి రూ 20 వేల రూపాయల ప్రయోజనం కొరకు అవసరమైన ధృవపత్రాలతో తమ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలన్నారు. దరఖాస్తు తో పాటు మరణ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, రూ 60,000/ లోపు వార్షికాదాయం గల ఆదాయ ధ్రువీకరణ పత్రం తదితరములును జత చేయాలన్నారు. అ దనపు సమాచారం కొరకు కార్యాలయ పని వేళల్లో సంప్రదించాలన్నారు. ఆమె వెంట ఆర్ ఐ లు గుండెబోయిన సైదులు యాదవ్, సంతోష, సీనియర్ సహాయకులు తుమ్మురుగోటి కల్పన తదితరులున్నారు.

# గురుకుల విద్యార్థులకు బదిలీ అవకాశం కల్పించండి

మిర్యాలగూడ. ఆగష్టు 23 ప్రభాతవార్త:



వివిధ గురుకులాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను మెరిట్ ప్రాతిపదికన సొంత జిల్లాలో కాకుండా ఇతర జిల్లాల్లో చదువుతున్న వారికి బదిలీ అవకాశం కల్పించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు మెంది కత్తి లింగయ్య అన్నారు. శని వారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన దళిత విద్యార్థులు గురుకులాల్లో సీట్లు పొంది అన్ని వసతులతో కూడిన కార్పొరేట్ విద్యను పొందేందుకు ప్రతిభ ప్రామాణికంగా ఇతర జిల్లాలో సీట్లు పొందిన విద్యార్థులకు తన సొంత జిల్లాలకు బదిలీ చేయాలన్నారు.

# ఎన్ ఎఫ్ బి ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వేములపల్లి,ఆగష్టు 23ప్రభాత వా

తహశీ ల్దార్ హేమలత ఎన్ ఎఫ్ బి ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి. దారిద్ర్య రేఖకు దిగువ నుండి 18 నుండి 59 ఏళ్ల వయసు గల కుటుంబ యజమాని చనిపోతే అతని కుటుంబాన్ని ఆదుకునేం దుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని సద్వినియోగం పథకాన్ని( ఎన్ ఎఫ్ బి ఎస్ ) చేసుకోవాలి . శని వారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ 12 ఏప్రిల్ 2017 తర్వాత కుటుంబ యజమాని చనిపోతే ఆ కుటుంబాన్ని పోషించే బాధిత మహిళా కుటుంబానికి రూ 20 వేల రూపాయల



ప్రయోజనం కొరకు అవసరమైన ధృవపత్రాలతో తమ కార్యాలయంలో దరఖాస్తు సమర్పించాలన్నారు. దరఖాస్తు తో పాటు మరణ ధ్రువీకరణ పత్రం, బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, రూ 60,000/ లోపు వార్షికాదాయం గల ఆదాయ ధ్రువీకరణ పత్రం తదితరములును జత చేయాలన్నారు.

## ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ విడుదల

*హుజూర్ నగర్ రూరల్ ,ఆగష్టు 23, ప్రభాతవార్త*

హుజూర్ నగర్ మండల పరిధిలోని లింగగిరి గ్రామంలో వేం చేసియున్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానమునకు ధర్మకర్తల మండలి నియామకానికి ఉత్తర్వులు వెలువడినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గుజ్జుల కొండారెడ్డి శనివారం ప్రకటన ద్వారా తెలిపారు. ఆసక్తి ఉన్న వారు సెప్టెంబర్ 10 లోపు సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్లగొండ లేదా ఉప కమిషనర్ దేవాదాయశాఖ హైదరాబాద్ వారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలిపారు.

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం.

*మఠంపల్లి. ఆగష్టు 23 ప్రభాతవార్త:*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్షీ ్మనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి ్మ చెంచులక్ష్మి ్మ సమేత శ్రీ లక్షీ ్మనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్షీ ్మనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయ కళాశాలకు మా భూములు వద్దు

## .. మంత్రిగారు మా పొట్టలు కొట్టొద్దు ...



*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 23 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ నియోజకవర్గకేంద్రమైన పట్టణానికి సమీపంలో మగ్దూంనగర్ గ్రామం వద్ద ప్రభుత్వం వ్యవసాయ కళాశాల నిర్మించడం కోసం తమ భూములు ఇవ్వమని మాకు ఉపాధి లేకుండా చేసి పొలాలు లాక్కొని పొట్టలు కొట్టవద్దంటూ రైతులు సర్వేనెం.1041లో సర్వే నిర్వహించడానికి వచ్చిన అధికా రులను అడ్డుకొని అనంతరం ర్యాలీగా వచ్చి శనివారం ఆర్డీవో కార్యాలయం ఎదుట పురుగుల మందు డబ్బాలు చేతిలో పట్టుకొని ఆందోళన, నిరసనకు ది గారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గత 60, 70 సంవత్సరాలుగా చిన్న, సన్నకారు రైతులు సేద్యం చేసుకుంటున్న భూమిని తమ నుంచి లాక్కొని వ్యవసాయ కళాశాల నిర్మించాలని చూడటం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. సాగర్ ఎడమ కాలువ ప్రారంభమైన సమయంలో బీ డు భూములను చదును చేసుకొని అనేక సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటూ ఈ భూమే ఆధారంగా బతుకుతున్నామని, ఆడపిల్లలకు కట్న కానుకల రూపంలో భూములు ఇచ్చామని ఇప్పుడు అధికారులు మా భూములు లాగేసుకుంటే మా పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ ప్రాంత ఎమ్మెల్యేగా, మంత్రిగా అభివృద్ధి చేయడం మాకు ఎంతో సంతోషంగా ఉందని కానీ అభివృద్ధి కోసం చిన్న, సన్నకారు రైతుల భూములు స్వాధీన ం చేసుకోవద్దని ప్రాధేయపడుతున్నామన్నారు. మండలంలో కానీ, నియోజకవర్గంలో ఇతర ప్రాంతంలో కళాశాల నిర్మించే విధంగా కృషి చేసి తమ కుటు ంబాలను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## సిపిఐ నేత సురవరం మృతి పట్ల సంతాపం

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 23 ప్రభాతవార్త*

సిపిఐ జాతీయ కార్యదర్శి, మాజీ ఉత్తమ పార్లమెంట్ అవార్డ్ గ్రహీత సురవరం సుధాకర్‌రెడ్డి మృతి పట్ల శనివారం సిపిఐ పార్టీ నాయకులు పార్టీ కార్యా లయంలో, ఇందిరాచౌక్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి శ్రద్ధాంజలి ఘటించి విప్లవ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కౌన్సి ల్ సభ్యులు కొప్పోజు సూర్యనారాయణ, ఎల్లావుల రాములులు మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లా పార్లమెంట్ సభ్యునిగా రెండుసార్లు పనిచేయడం తోపాటు కరువుతో అల్లాడుతున్న నాటి పాలమూరు అంబలి కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు కరువు పెన్షన్లను మంజూరు కోసం, విద్యుత్ ఉద్యమం లో ఆయన స్ఫూర్తిదాయకమైన పోరాటం నిర్వహించారని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకు లు ఎల్లావుల రమేష్,నాయకులు మామిడి వెంకయ్య,జక్కుల రమేష్,మామిడి నర్స య్య,సోమగాని కృష్ణ,చెనగాని సైదులు,జక్కుల రమణ,ఎల్లావుల శివతే జ తదితర నాయకులు పాల్గొన్నారు.

## అన్నదానానికి అనూహ్య స్పందన



*నేరేడుచర్ల ఆగస్టు 23 ప్రభాతవార్త*

నేరేడుచర్లలో శనివారంవాసవి కాన్యక పరమేశ్వరి సేవ కమిటీఅద్వర్యంలో అమావాస్య సందర్భంగా దాతల సహకారంతో నిర్వహించినమహా అన్నదానాని కీ అనుహ్యా స్పందన లభించింది, ఈకార్యక్రమంలో వాసవి సేవా కమిటీ సభ్యులు రాచకొండ శ్రీనివాసరావు, కొత్త లక్ష ్మణ్ , వుటుకురి నటరాజు, కందిబండ శ్రీనివాసరావు, పోలిశెట్టి వెంకటేశ్వర్లు,జులరి అశోక్ బోనగిరి అంజయ్య, పోతుగంటి సత్యనారయణ , పాల్వాయి కృష్ణమూర్తి ,నిలా శ్రీనివాస్, చెరుకు రాము,గుంటూరు శ్రీనివాసు, నోముల రామారావు, పాల్వాయి గోపాలకృష్ణ విరవెల్లి శ్రీనివాస్, పయిడిమర్రి వాసు, కంది బండ రవి,కొత్తరాము, వజ్రపు చిన్న వెంకటేశ్వర్లు, వుటుకురి చిన్న సైయిదయ్య ,కంది బండ సైయిదయ్య,చక్క గురునాథం , అనిల్ గుప్త ,చారి తదితరులు పాల్గొన్నా రు

## గ్రామ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తా..



*హుజూర్నగర్ రూరల్, ఆగస్టు 23, ప్రభాతవార్త..*

బూరుగడ్డ గ్రామ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ,సహకారం అందిస్తానని గ్రామానికి చెందిన యువ నాయకుడు యరగాని నాగరాజు అన్నారు. శనివారం గ్రామపంచాయితీ వారికి ఎల్ఈడి బల్బులను బహుకరించారు. గ్రామంలో అక్కడక్కడ వీధి లైట్లు వెలగకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారనే విషయం తెలుసుకొని గ్రామ పంచాయితీకి సుమారు 130 ఎల్ఈడి బల్బులను అందజేశారు. గతంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూ, బెల్టులను కూడా నాగరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముఖ్ ,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యరగాని భిక్షం ,బూరుగడ్డ దేవాలయ చైర్మన్ యరగాని గురవయ్య,గడ్డం నాగయ్య ,వేణుగోపాల స్వామి, యరగాని నరసింహారావు , యరగాని సైదులు, యరగాని మట్టపల్లి ,గువ్వల అయోధ్య ,తాళ్ళ వెంకన్న ,గుళ్లపల్లి పాండు ,సురభి గురవయ్య , పెండెం మట్టపల్లి ,పెనుబల్లి హనుమంతరావు ,గడ్డం లక్ష ్మణ్ ,పిట్టల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

*నేరేడుచర్ల ఆగస్టు 23 ప్రభాతవార్త*




విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని ఇంపాక్ట్ ట్రైనర్ పోలిశెట్టి శ్రీధర్ అన్నారు ఆయన శనివారం నేరేడుచర్ల లోనిశ్రీవాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఎస్ ఐ రవీందర్, ప్రిన్సిపల్ కొణతం సీతారాం రెడ్డి లతో కలిసివిద్యార్థులకు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ హరివిల్లు క్లబ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల పై నిర్వహించిన అవగాహన ఈ కార్యక్రమంలో పలు సూచనలు ఇచ్చారు,ప్రతి విద్యార్థి కి విద్యార్థి దశ అనేది చాలా ముఖ్యమైనదని లక్ష్యాలు నిర్దేశించుకుని సాధించే విధంగా కృషి చేయాలని చైతన్యపరిచారు,నారీసెల్ రీజనల్ డైరెక్టర్ యాంటీ డ్రగ్ సోల్జర్ వీరవెల్లి శ్రీలత మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులకు అందుబాటులో చాక్లెట్లు బిస్కెట్లు ఐస్ క్రీమ్ ల రూపంలో వస్తున్నాయి కాబట్టి జాగ్రత్తగా ఉండాలని మాదకద్రవ్యాల వద్దు జీవితం ముద్దు అని పేర్కొన్నారు తెలంగాణ ప్రభుత్వం మాదక దవ్యాల ప్రతిజ్ఞను చేయించారు. ఈ కార్యక్రమంలొ ప్రధానోపాధ్యాయులు వెంకటాచారి, పిఇటి శ్రవణ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు




## విద్యార్థులు లక్ష్యంతోవిద్యనభ్యసించాలి




*నేరేడుచర్ల ఆగస్టు 23 ప్రభాతవార్త*

విద్యార్థులులక్ష ్యంతోవిద్యనభ్యసించాలని మోటివేషనల్ స్పీకర్, యాంటీ డ్రగ్ సోల్జర్ సరికొప్పుల నాగేశ్వరరావు అన్నారు, ఆయన శనివారం నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలోవిద్యార్థినీ విద్యార్థులకు యువ వికాస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు, విద్యార్థులు ఎలాంటి చెడు అలవాట్లకు గురి కాకుండా సక్రమంగా విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరాలన్నారు, మాదకద్రవ్యాలు వాడకం వలన శరీరం లో మెదడు లో వచ్చే మార్పులు గురించి విద్యార్థులకి వివరించారు, ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డిసైదిరెడ్డి,పాఠశాలప్రధానఉపాధ్యాయులు బాలు నాయక్ , లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు ఎడవెల్లి సత్యనారాయణ రెడ్డి , లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు కీత కనకయ్య , సీనియర్ సభ్యులు కర్రి సూర్యనారాయణ రెడ్డి , ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి గా ధనంజయ నాయుడు

*నేరేడుచర్ల ఆగస్టు 23 ప్రభాతవార్త*



సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడీ గా నేరేడుచర్లకు చెందిన ధూళిపాల ధనుంజయ నాయుడు ఎన్నికయ్యారు, మేడ్చల్ జిల్లా గాజుల రామారం లో జరిగిన సిపిఐ నాలుగవ రాష్ట్ర మహాసభల్లో ఎన్నుకున్నారు హుజూర్ నగర్ కు చెందిన ధనుంజయ నాయుడు 1980 సంవత్సరంలో సిపిఐ అనుబంధ ఏఐఎస్ఎఫ్ లో 25 పైసల సభ్యత్వంతో విద్యార్థి సంఘంలో చేరి సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల లో పనిచేస్తూ నాట్యాచార్యుడిగా, ఈ ప్రాంతంలోని అనేకమంది కి నాట్యాబ్యాసలో శిక్షణ ఇస్తూ ప్రజానాట్యమండలి హుజూర్ నగర్ పట్టణ కార్యదర్శిగా ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ గా ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సుమారు 15 సంవత్సరాలు పనిచేసే ఆ తర్వాత మిర్యాలగూడ లో పట్టణ సిపిఐ బాధ్యులుగా ఉంటూ హుజూర్నగర్ నియోజకవర్గం గా ఏర్పడగానే నేరేడుచర్ల ప్రాంతంలో పార్టీ ఆదేశాల ప్రకారం ఈ ప్రాంతంలో సిపిఐ పార్టీ నిర్మాణం కోసం వచ్చి నేరేడుచర్ల లోనే స్థిరపడి నేరేడుచర్ల పాలకీడు మఠంపల్లి పెన్ పహాడ్ మండలాల సిపిఐ పార్టీ నిర్మాణ బాధ్యుడిగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహంచారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ఎన్నిక సహకరించిన సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి కి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కు సూర్యాపేట జిల్లా సిపిఐ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లకుకృతజ్ఞతలు తెలిపారు సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నిక కావడం పట్ల, నేరేడుచర్ల మండల సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి పట్టణ సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ లక్షి ్మ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా సహాయ కార్యదర్శి కొమర్రాజు వెంకట్, ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షుడు పరికె భరత్, పాలక వీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్యులం హ్నర్ష వ్యక్తం చేశారు

# యాదగిరిశుడి ఆలయంలో భక్తుల సందడి

**యాదగిరిగుట్ట, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి ఆలయంలో శనివారం నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్సవ మండపంలో సుదర్శన నరసింహహోమం ను వేదమంత్రోచ్ఛారణ, మంగళ వాయిద్యాల మధ్య లక్ష్మీనృసింహస్వామి అమ్మవారుల కళ్యాణాన్ని నిర్వహించారు. విశ్వక్‌కేసన్న ఆరాధన రక్షాబంధనం మాంగల్య ధారణ తలంబ్రాల కార్యక్రమాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తమ భక్తి భావాన్ని చాటుకున్నారు. దివ్య క్షేత్రంలో నిత్య సుదర్శన నారసింహ హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయం మొదటిప్రాకార మండపంలో విష్వక్సే నారాధన, పుణ్యాహవాచనం నిర్వహించి అగ్ని ప్రతిష్ఠ గావించిన ఆలయ అర్చకులు, అనంతరం సుదర్శన నారసింహుడిని కొలుస్తూ హవనం చేశారు. వంద సుదర్శన శతకాలను పఠిస్తూ ఆహుతులు జరిపారు.



స్వయంభూనారసిసంహుడికి నిత్యోత్స వాలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున బ్రహ్మీముహూర్తంలో సుప్రభాతసేవతో స్వయంభూ నారసింహుడిని మేల్కొలిపిన అర్చకులు తిరువారాధన, ఉదయం ఆరగింపు చేపట్టారు. అనంతరం పంచామృతాలతో అభిషేకం జరిపారు. ఈ సందర్భంగా భక్తులకు స్వామివారి నిజరూప దర్శనం కల్పించారు. ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వొచ్చారు. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడాయి. రద్దీతో క్యూలైన్లో ఎక్కువ సేపు



వేచి ఉండాల్సింది వొస్తుందని భక్తులు తెలిపారు. భక్తులకు స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి రెండు గంటలు, ప్రత్యేక దర్శనానికి దాదాపు గంట సమయం పట్టింది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాదవిక్రయశాలలు, సత్యనారాయణస్వామివ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి, కారుపార్కింగ్, బస్ స్టాండ్ లో భక్తులతో కిక్కిరిసింది. భక్తుల రద్దీకి తగినట్లుగా భక్తుల సౌకర్యార్థము కొండ పైన, బస్టాండ్, శివాలయం వద్ద లడ్డుప్రసాద కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో ఎస్ వెంకట్రావు తెలిపారు.

## తుర్కపల్లి లో ఘనంగా టీఎల్ఎం మేళ

**తుర్కపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం మండలంలోని ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలల టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ ప్రదర్శించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాలతి ఆధ్వర్యంలో తహసిల్దార్ దేశనాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి లు రిబ్బన్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుడు అందరూ లో కాస్ట్, నో కాస్ట్ మెటీరియల్లు అనగా ఖర్చు లేని అతి తక్కువ ఖర్చుతో కూడినటువంటి మెటీరియల్లు తయారు చేయడం జరిగిందన్నారు. వారు నిత్యం పాఠశాలల్లో ఈ మెటీరియల్ ఉపయోగిస్తూ విద్యార్థుల్లో నైపుణ్యాలు వెలికి తీసే ప్రయత్నం చేస్తున్నారని ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. అనంతరం స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రాంపల్లి శ్రీనివాస్, మంజూష రాణి, స్వరూపారాణి, బాలమణి ఆధ్వర్యంలో బెస్ట్ టి ఎల్ ఎం ను సెలెక్ట్ చేశారు. తెలుగు సబ్జెక్టులో ప్రథమ స్థానం ప్రాథమిక పాఠశాల ఎంజి బండల్, ద్వితీయ స్థానం ప్రాథమిక పాఠశాల కోనాపురం, ఇంగ్లీషులో మొదటి స్థానం ప్రాథమిక పాఠశాల ములకలపల్లి, ద్వితీయ స్థానం ప్రాథమిక పాఠశాల మాదాపురం, గణిత విభాగంలో మొదటి స్థానం ప్రాథమికోన్నత పాఠశాల తిరుమలపురం ,ద్వితీయ స్థానం ప్రాథమిక



పాఠశాల రాంపూర్ తండా, పరిసరాల విజ్ఞానంలో మొదటి స్థానం ప్రాథమిక పాఠశాల నాగాయపల్లి, ద్వితీయ స్థానం ప్రాథమిక పాఠశాల తుర్కపల్లిలు నిలిచాయి. ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన పాఠశాలలు జిల్లా స్థాయిలో జరిగే టీఎల్ఎం మేలుకు ఎంపిక కాబడతాయని ఎంఈఓ మాలతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన పాఠశాలలకు బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్క ృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరై ఉపాధ్యాయులకు గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చిన్న కిష్టయ్య భోజన సదుపాయం కల్పించారు. మెమెంటోలను ఇటికాల మల్లేశం, శాలువలు జక్కుల సుభాషిని సౌజన్యంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల మండల బాధ్యులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**యాదగిరిగుట్ట, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



యాదగిరిగుట్ట మండలం మల్లాపురం గ్రామంలో భారీ వర్షాల నేపథ్యంలో పారిశుద్ధ్య పనులును పరిశీలించారు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, పారిశుద్ధం పనులు జరుగుతున్నాయని, ఆయిల్ బాల్స్ పై గ్రామస్థులందరికి అవగాహన తెలుపుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకి గ్రామాల్లో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా కలెక్టర్ గ్రామస్థులతో మాట్లాడుకొని తెలుసుకున్నారు. గ్రామంలో వర్షపు నీరు నిలిచిన గుంతల్లో ఆయిల్ బాల్స్ వేశారా, ఫాగింగ్ చేశారా అని ఆరా తీసి తెలుసుకున్నారు గ్రామంలో విషజ్వరాలు వచ్చాయా అని గ్రామస్థులను వివరాలు తెలుసుకొని మల్లాపురం గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని నిర్మాణ పనులు ఏ దిశలో ఉన్నాయని ఎంపిడిఓ నవీన్ కుమార్ తో మాట్లాడీ పేదవారు ఎవరైనా కట్టుకోలేని పరిస్థితిలో ఉంటే గ్రామంలో అర్హులైన వారికి ఇవ్వాలని తెలిపారు.

## సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలి

**తపస్ జిల్లా అధ్యక్షులు**
**ఆలేరు, ఆగస్టు 23 ,ప్రభాతవార్త:**




ఉపాధ్యాయుల సీపీఎస్ రద్దు, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని తపస్ అధ్యక్షులు రేపాక ఉమా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించారు. ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున సభ్యత్వం తీసుకుని సంఘంలో చేరారు. ఈ సందర్భంగా ఆమె ఉద్యోగులకు ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ మేరకు సీపీఎస్ రద్దు చేయాలని లేదంటే ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణను ప్రకటిస్తామని ప్రభుత్వానికి తెలియజేశారు. ప్రభుత్వం హామీ ఇచ్చి నమేరకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్ల పెండింగ్ డీఏ, పీఆర్సీ, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా సాలరీ లు ఇచ్చేలా తగు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే చెల్లించాలని అన్నారు. కేజీబీవీ మహిళా ఉపాధ్యాయినులకు ఎంటీఎస్ ఇవ్వాలని, కేర్ టేకర్ ని నియమిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు పల్ల రామకృష్ణారెడ్డి జిల్లా బాధ్యులు కే సుభాషిణి వెంకటేశ్వర్లు, దూడల వెంకటేశ్, జైని వెంకటేశ్వర్, సైదారావు, మండల బాధ్యులు రాఘవరెడ్డి, కల్పన, యెడ్ల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## వార్త జాతీయ దినపత్రిక 29 వార్షికోత్స సంచిక ఆవిష్కరణ

**ఆలేరు ,ఆగస్టు 23, ప్రభాతవార్త:**



వార్త తెలుగు జాతీయ దినపత్రిక 295 వార్షికోత్స వ ప్రత్యేక సంచికను ఆలేరు ఎస్ హెచ్ ఓ యాలాద్రి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మద్య వారధిగా పత్రికలు పని చూస్తూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వినయ్, హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ, చెంద్రశేఖర్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూర్ స్థానిక సంస్థలపై తాసిల్దార్‌కు వినతిపత్రం

**మోటకొండూర్, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



మోటకొండూర్ స్థానిక సంస్థల పై శనివారం బిజెపి జిల్లా కార్యదర్శి కారి కృష్ణ , మండల అధ్యక్షులు యెల్లంల శ్రీదర్ రెడ్డి ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి సబ్ రిజిస్టర్ తాసిల్దార్ నాగ దివ్య కు వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ వంగపల్లి నుండి వయా మోటకొండూర్ మీదుగా ఖప్రాయి పల్లి వరకు డబుల్ రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మోట కొండూర్ వంగపల్లి నుండి ఖప్రాయి పల్లి, ఆలేరు నుండి కాటేపల్లి వరకు డబల్ రోడ్ మంజూరు చేయా లని, మార్టూరు నుండి వయా రాయకుంటపల్లి మీదుగా మోట కొండూరు మండల కేంద్రానికి బిటి రోడ్, మోటకొండూరు నుండి చాడకు లింకు రోడ్, మోటకొండూర్ నుండి ముత్యాలపల్లి మీదుగా జిల్లా కేంద్రానికి లింకు రోడ్, ఇక్కుర్తి నుండి చిన్న కందుకూరు మీదుగా నేషనల్ హైవే కు లింక్ రోడ్లు మంజూరు చేయాలని కోరా రు. మోటకొండూరు మండల కేంద్రంలో తాహసిల్దార్, ఎంపీడీవో నూతన భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బిసి గురుకుల పాఠశాలకు పక్కా భవనం నిర్మించి విద్యార్థులకు మంచి విద్య అందిం చాలని ప్రభుత్వం పై డిమాండ్ చేశారు. మోటకొండూరు మండల కేంద్రంలో నలుమూలల డబల్ రూట్ ఏర్పాటు చేస్తూ మండల కేంద్రాన్ని అభివృద్ధి చేయాలని తహసిల్దారుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయ కులు పిసరి తిరుమలరెడ్డి, తండ కృష్ణ, చిర్ర రవీందర్, గాజుల బాలరాజు, అనంతల పాండు రంగారెడ్డి, పల్లా జితేందర్ రెడ్డి, మల్గ అశోక్, దాసం నాగరాజు, రేగు మల్లేష్, గాజుల ప్రవీణ్, మహేష్, హరికృష్ణ, నాగరాజు, నరసింహ, మణికుమార్, శ్రీను, కృష్ణ, క్రాంతి కుమార్, మల్లికార్జున్, పరశురా ములు, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సి పి ఎస్ కు వ్యతిరేకం నల్ల బ్యాడ్జిలతో నిరసన

*పెన్ పహాడ్, ఆగస్టు 23 ( ప్రభాత వార్త)*

పెన్ పహాడ్ మండల ప్రజా పరిషత్ కార్యాలయములో శనివారం సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా కోశాధికారి గుయ్యని ప్రసాద్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేసారు. గుయ్యని ప్రసాద్ మాట్లాడుతూ 2004 నుండి ప్రవేశ పెట్టిన నూతన పెన్షన్ విధానము (సి. పీ. ఎస్ ) రద్దు చేసి పాత పెన్షన్ విధానము ఇవ్వాలని టి. ఎస్ సి పి ఎస్. ఎ యూ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేశామని మండల స్థాయి నుండి దేశ స్థాయి వరకు మన పోరాటాన్ని ఢిల్లీ లెవ్వల్లో చేశాము.జూన్ 2 2014 నూతన రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడ్డ తరువాత నాటి కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రము సి. పి. ఎస్ విధానం లో కొనసాగుతారా? లేక సి. పి. ఎస్ విధానం నుండి వైదోలుగుతారో తెలియజేయవలసినదిగా కోరిందని కానీ నాటి తెలంగాణ ప్రభుత్వం సి. పి.ఎస్ విధానము నుండి వైదోలిగి నాలుగు లక్షల సి. పి. ఎస్ ఉద్యోగ,



ఉపాధ్యాయులకు గొప్ప వరాన్ని అందిస్తుంది అని ఆశిస్తే 2014 ఆగస్టు 23 న జి. ఓ నెంబర్. 28 ద్వారా మా తెలంగాణ రాష్ట్రము సి. పి. ఎస్ విధానం లోనే కొనసాగుతాము అని కేంద్రానికి తెలియజేసి నాలుగు లక్షల కుటుంబాలను రోడ్డున పడేలా చేసిన జి. నెంబర్. 28 ఇచ్చిన ఈ ఆగస్టు 23 ను సి. పి. ఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట బ్లాక్ డే. తెలియజేస్తూ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేసినారుఈ కార్యక్రమం లో సంపత్ కుమార్, మోనిష్ వర్మ, మహేష్, హృదయ్ కుమార్, మోక్షి త్, సైదయ్య, విశ్వం, శివ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కృషిచేస్తుంది

*తుంగతుర్తి . ఆగస్టు 23. (ప్రభాత వార్త)*

ప్రభుత్వం క్రీడాభివృద్ధికి కృషి చేస్తుందని డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు.శనివారం మండల పరిధిలోని వెలుగు పల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరిగిన వాలీబాల్ మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలను ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం కోసం రాష్ట్రంలో క్రీడా యూనివర్సిటీని ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.క్రీడలతో మానసిక సంతృప్తి కలుగుతుందని అన్నారు క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని అన్నారు . క్రీడలలో గెలుపు ఓటములు సహజమని అన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. అనంతరం క్రీడల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు . వాలీబాల్ అండర్ 17 గర్ల్స్ విభాగంలో జడ్పిహెచ్ఎస్ వెలుగు పల్లి ప్రథమ స్థానం ,ట్రైబల్ స్కూల్ తుంగతుర్తి ద్వితీయ స్థానం, వాలీబాల్ అండర్ 14 గర్ల్స్ విభాగంలో జడ్పిహెచ్ఎస్ వెలుగుపల్లి ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం



జడ్పీహెచ్ఎస్ తుంగతుర్తి , వాలీబాల్ అండర్ 17 బాయ్స్ టిజిఆర్ఎస్ తుంగతుర్తి ప్రథమ స్థానం ,మైనార్టీ స్కూల్ తుంగతుర్తి ద్వితీయ స్థానం , వాలీబాల్ అండర్ 14 బాయ్స్ మైనారిటీ స్కూల్ తుంగతుర్తి ప్రథమ స్థానం ,జడ్పీహెచ్ఎస్ తుంగతుర్తి ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నాయి . ఈనెల 25 26న మండల పరిధిలోని వెంపటి పాఠశాలలో మండల స్థాయి ఎస్ జి ఎఫ్ కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ బోయిని లింగయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దయానందం ,ఎంపీడీవో శేష కుమార్ , మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, క్రీడల కన్వీనర్ కొండగడుపుల యాకయ్య , ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి , గ్రామ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ నరేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన దేశ్ముఖ్ జెన్నారెడ్డి శ్యాంసుందర్ రెడ్డి అంత్యక్రియలు.

*..నూతనకల్. ఆగస్ట్ 23 ప్రభాత వార్త..*



మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో జెన్నారెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి అంత్యక్రియలు శనివారం కుటుంబ సభ్యులు, రాజకీయ ప్రముఖులు, నియోజకవర్గ,మండల,గ్రామ ప్రజల నడుమ తన వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించారు.వారిని చివరిసారిగా చూసేందుకు ఆయా గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చారు.గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యుల నడుమ వారి అంతిమయాత్రను గ్రామంలో రెండు గంటలపాటు నిర్వహించారు.ఆధునిక వ్యవసాయం చేయడంలో మంచి పట్టున్న శ్యామ్ సుందర్ రెడ్డి తాను చిన్ననాటి నుండి నివసించిన తనకిష్టమైన వ్యవసాయ క్షేత్రంలోనే తన అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి,గోపాల్ రెడ్డి,తన సోదరి విజయరెడ్డిని చూసి రోదించారు.అంత్యక్రియల్లో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ లు కొప్పుల వేణా రెడ్డి,తీగల గిరిధర్ రెడ్డి,డిసిసి అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి వివేక్ రెడ్డి, గుడిపాటి నరసయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు,శ్యాంసుందర్ రెడ్డి కుటుంబ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య,మాజీ సర్పంచ్ గుర్రం సత్యనారాయణ,జలగం యాగానందం,లింగాల వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,చిర్ర శ్రీనాథ్ గౌడ్,పసుల వెంకన్న యాదవ్,మూడగుండ్ల జనార్ధన్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జీవితం లో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధనకు ప్రయత్నించాలి.

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

*సూర్యాపేట, ఆగస్టు 22, ప్రభాతవార్త:*



పట్టణం లోని మహాత్మా జ్యోతి బాపూలే బి సి వెల్ఫేర్ రెసిడెన్సీయల్ పాఠశాల, కళాశాలను ఆకస్మిఖంగా తనిఖీ చేసిన కలెక్టర్ అనంతరం విద్యార్థినిలతో కలిసి మధ్యాహ్నంభోజనం చేశారు.విద్యార్థినీలతో భోజనం చేస్తూ చదువు ,ఇతర అంశాలపై అభిప్రాయాలు, తల్లిదండ్రుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.తదుపరి డిగ్రీ రెండవ సంవత్సరం విద్యార్థినిలతో మాట్లాడుతూ జీవితంలో ఏం అవ్వాలనుకుంటున్నారని ప్రశ్నించారు. అవినీతి రహిత సమాజాన్ని రూపొందించేందుకు సివిల్స్, గ్రూప్స్ పరీక్షలు రాసి ప్రభుత్వ అధికారులమవుతామని,డాక్టర్,టీచర్,సిఏ ఇండియన్ ఫారెస్ట్ అధికారి,జూనియర్ లెక్చరర్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అవ్వాలని ఉందని కలెక్టర్ కు విద్యార్థినిలు తెలిపారు.కలెక్టర్ విద్యార్థినిలకు కెరియర్ పై దిశా నిర్దేశం చేస్తూ.ఒకసారి జీవితంలో ఏమి అవ్వాలో నిర్ణయించుకున్న తర్వాత మధ్యలో మార్చుకోకూడదని, అన్ని అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ గమ్యాన్ని చేరేంతవరకు కష్టపడి చదువుకోవాలని సూచించారు.ప్రస్తుతం సమాజంలో డిమాండ్ ఏ రంగంలో ఉందో తెలుసుకోని, అనుభవం ఉన్న వారి సలహా తీసుకోని , నైపుణ్యాల ను అభివృద్ధి చేసుకోవాలని చెప్పారు.ఐటీ, మెడికల్, సివిల్ సర్వీసెస్, గ్రూప్స్,టీచర్ బిజినెస్, సి ఏ,వంటి ఏ రంగాల్లో ఇష్టమో, ఏ రంగంలో ప్రతిభ ఉందో గుర్తించి ఆదిశగా అడుగులు వేయాలని అన్నారు.వాటిని చేరుకునేందుకు ప్రణాళికలు రూపొందించుకోవాలని,జీవితంలో విజయం సాధించడానికి పట్టుదల, సహనం, ఆత్మవిశ్వాసం అవసరమని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆ భవనం పరిశీలించి మంచిగా పెయింట్స్ వేయాలని,తరగతి గదులలో లైటింగ్స్, ప్యాన్స్ ఏర్పాటు చేయాలని, టాయిలెట్స్, బాత్ రూమ్ లు వేరు వేరుగా ఏర్పాటు చేయాలని, ప్రతి ఫ్లోర్ లో టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బి సి వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్ నాయక్, ఆర్ సి ఓ స్వప్న, డి సి ఓ లక్షి ్మ, ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

# ఘనంగా పొలాల అమావాస్య సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు

*తిరుమలగిరి ఆగస్టు 23 ప్రభాతవార్త.*

తిరుమలగిరి మండల కేంద్రంలోని గ్రామదేవతలైన వ వద్ద తిరుమలగిరి గ్రామ మహిళలు శ్రావణమాసం చివరి శనివారం నాడు పట్టణంలో పోలేరమ్మ మరియు ముత్యాలమ్మ అమ్మవారు గ్రామదేవతగా పూజలు అందుకుంటూ ఉంటుంది. ఊరి పొలిమేర్లలో కొలువుదీరి భక్తులకు రక్షణగా ఉంటుంది. అమ్మవారు సంతానం లేని వారికి సంతానం ప్రసాదిస్తుందని, సంతానం ఉన్న వారిని చల్లగా చూస్తుందని ప్రజల విశ్వాసం. అలాంటి గ్రామదేవతను పూజిస్తూ చేసే వ్రతమే పోలాల అమావాస్య. వ్రతాల మాసంగా ప్రసిద్ధి గాంచిన శ్రావణమాసంలో ఆచరించే వ్రతాల్లో పోలాల అమవాస్య వ్రతం కూడా ఒకటి. ఈ వ్రతాన్ని శ్రావణ మాసంలో బహుళ పక్ష అమవాస్య రోజు ఆచరిస్తారు. ఈ వ్రతం ఆచరించడం వల్ల పిల్లలకు అపమృత్యు భయం తొలగి.. ఆయురారోగ్యాలు కలుగుతాయని నమ్మకం. ప్రజల యొక్క నమ్మకం అందువల్ల తిరుమలగిరి పట్టాల మహిళలు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

*తుంగతుర్తి . ఆగస్టు 23. ప్రభాతవార్త.*



కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని ఏ ఐ టి యు సి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాజారాం. కోట రామస్వామి అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రం లో సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు అమరవీరులు సురవరం సుధాకర్ రెడ్డి గారిచిత్రపటాని కి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి విద్యార్థి సంఘం నుండి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా వివిధ రంగాల్లో సుదీర్ఘంగా పేద బడుగు బలహీన వర్గాల కోసం అనునిత్యం పోరాడిన మహానీయుడని నల్లగొండ పార్లమెంట్ సభ్యులుగా ప్రజా సమస్యలు పరిష్కరించడం లో ఎనలేని కృషి చేస్తూ పేద బడుగు బలహీన వర్గాల కోసం కార్మికుల ,రైతాంగం కోసం అనునిత్యం పార్లమెంట్లో తన గళాన్ని విప్పిన మహనీయుడని ఆయన లేని లోటు తీరనిధని అన్నారు. పేద ప్రజల కోసం పోరాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి ఎన్నో త్యాగాలు చేసిన చరిత్ర సురవరం సుధాకర్ రెడ్డి కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి సతీష్ , నరసయ్య, ప్రతాప్ ,నాగయ్య ,బిక్షం, సతీష్ ,శ్రీను ,ఆంధ్రయ ,హైమద్ ,నరేష్, నజీర్, సైదులు ,మహేష్ ,వెంకన్న ,మధు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షులుగా చిన్నపాంగి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నిక

పెన్ పహాడ్, ఆగస్టు 23( ప్రభాత వార్త)మండల కేంద్రంలో శనివారం జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం మూడో మండల మహాసభ కు ముఖ్యఅతిథిగ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు రాంబాబు ఇరువురు మాట్లాడుతూ బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికి మాత్రమే ఖర్చు చేయాలని



అన్నారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ పాల్గొని మాట్లాడారు అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా చిన్నపంగి నాగరాజ. ఉపాధ్యక్షులుగా కొన్ని వెంకన్న. ప్రధాన కార్యదర్శి షేక్ నజీరుద్దీన్. సహాయ కార్యదర్శి షేక్ ఉస్మాన్. కోశాధికారిగా. వెన్న రమణ. మండల కమిటీ సభ్యులుగా రణపంగ సైదులు.. కొండూరి నాగరాజు. కర్నాటి రాంబాబు. నెమ్మాది పీరయ్య. రణపంగవెంకన్న . ఒగ్గు రాములు. కొండలు నాగయ్య నాగేష్ పాల్గొన్నారు.

## రెడ్ జోన్‌లో వీధి వ్యాపారాలు చేయవద్దు

: మున్సిపల్ కమీషనర్ వెంకటరాంరెడ్డి

*చౌటుప్పల్, ఆగస్టు 23 ప్రభాతవార్త*

రెడ్ జోన్‌లో వీధి వ్యాపారాలు చేయవద్దని, వీది వ్యాపారుల సమస్యల పరిష్కారం కోసం తమవంతు కృషి చేస్తామని మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి అన్నారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో కలిసి పట్టణంలోని వీధి వ్యాపారుల వద్దకు వెళ్లారు. వీధి వ్యాపారులను గ్రీన్‌జోన్, అంబర్ జోన్, రెడ్ జోన్‌లుగా విభజించారు. గతంలో వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి వ్యక్తిగతంగా రూ.10 వేలు, రూ.20 వేలు, 50 వేల రుణాలు ఇప్పించామని, ప్రస్తుతం వీధి వ్యాపారులను సంఘాలుగా చేయించి బ్యాంకుల నుంచి రుణాలను ఇప్పిస్తామన్నారు. రెడ్ జోన్‌లో వ్యాపారం



చేయకూడదని, వారికి గ్రీన్ జోన్‌లో స్థలం కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజయ్య, శానిటేషన్ ఎస్ఐ హనుమాన్ ప్రసాద్, టిఎంసి కవిత, రేణుకుమార్, టిపిఓ సెక్షన్ ఇంచార్జీ ధనంత్, ఆర్‌పిలు తదితరులున్నారు.




## రక్తదానం చేసిన ప్రాణదాతలు కండి

*చౌటుప్పల్, ఆగస్టు 23 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదాలు, అత్యవసర సమయాల్లో క్షతగ్రాతులకు రక్తం అవసరమౌతున్న తరుణంలో వారికి ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని చౌటుప్పల్ ఇన్స్‌పెక్టర్ మన్మదకుమార్ అన్నారు. శనివారం గాంధీ పార్కులో ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో బ్రహ్మకుమారీస్ ఆద్వర్యంలో ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం పూర్వపు చీఫ్ ప్రకాష్ మణిదాదీ 18వ పుణ్య తిథి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ విజయ్ భార్గవ్, బ్రహ్మకుమారీస్ సెంటర్ ఇంచార్జీ స్వర్ణలత, కళాశాల కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపల్ చిలివేరు శ్రీనివాస్, అధ్యాపక బృందం, వాలంటీరీస్ ముత్యాలు, లక్ష్మి, మురళి, సుధాకర్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో

కన్నుల పండుగగా మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం



*చౌటుప్పల్, ఆగస్టు 23 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రావణమాసం ముగింపు సందర్భంగా శనివారం దేవాలయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర లింగార్చన కార్యక్రమాలను వేద పండితులు పెద్ది సుధాకర్‌శర్మ ఆధ్వర్యంలో అర్చకుల మంత్రోత్సవాల మధ్య భక్తులు కన్నుల పండుగగా నిర్వహించారు. శ్రావణ మాసం మొదటి శుక్రవారం ఆలయంలో కుంకుమార్చన, మూడో శుక్రవారం వరలక్ష్మీ వ్రనం నిర్వహించారు. ముగింపు సందర్భంగా ఉదయం నుంచి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన కర్యక్రమలను నిర్వహించారు. అనంలతరం భక్తులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి-సంధ్య దంపతులు, మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకటరాంరెడ్డి, మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ధర్మకర్తలు కాంశెట్టి చంద్రశేఖర్‌గుప్తా, గుర్రం వెంకటేశం, వర్కాల వెన్నెల రవి, తూర్పాటి నర్సింహా, ఉప్పల కృష్ణ-కుసుమ, మంచికంటి భాస్కర్‌గుప్తా-ప్రమీల, సుర్వి నర్సింహా, సామిడి రాఘవరెడ్డి, గాంధీ గ్లోబల్



ఫ్యామిలీ అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, డా॥ఉజ్జిని మంజుల, సందగళ్ల విజయ, సతీష్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, దాచెపల్లి రాజు, నాంపల్లి శ్రీనివాస్, దాచెపల్లి శ్రీను, కాంశెట్టి వెంకన్న, మునుకుంట్ల సత్యనారాయణ, పద్మ, కొసనం రాంరెడ్డి, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, గుజ్జల రవీందర్‌రెడ్డి, వివిఎల్‌కె.శ్రీనివాస్, నీళ్ల రమేష్‌గుప్తా, సింగిరికొండ శ్రీనివాస్, సముద్రాల వాణి, ఉప్పల కేథార్, వీరమల్ల సూర్యనారాయణ, పోలోజు జ్యోతి, కీరతన, దాడి పద్మ, అండాలు, కౌసల్య, వర్కాల మంజుల, మౌనిక, శ్రీలత, బొడ్డు నిర్మల, అరుణ భూపాల్‌చారి తదితరులున్నారు. అదే విధంగా మారుతీనగర్‌లోని శ్రీ పెరుమాండ్ల ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రావణమాస ముగింపు పూజలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఆలయ వ్యవస్థాపక కుటుంబీకులు ముత్యాల సత్తిరెడ్డి, ముత్యాల లక్ష్మారెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, ముత్యాల మోహన్‌రెడ్డి, ముత్యాల పాపిరెడ్డి, ముత్యాల హనుమంతరెడ్డి, ముత్యాల రామనర్సమ్మ, పుష్పలత, ధనలక్ష్మి, సామిడి రాగవరెడ్డి, ఆలయ అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, పోలోజు శ్రీనివాసచారి, మంచికంటి భాస్కర్‌గుప్తా, దండ అరుణ్‌కుమార్, పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె బాలక్రిష్ణ, బిక్షపతి, వీరేశం, బాలరాజు, జనార్ధన్, చంద్రయ్య తదితరులున్నారు.

## సురవరం మరణం వామపక్ష ఉద్యమాలకు తీరనిలోటు

*చౌటుప్పల్, ఆగస్టు 23 ప్రభాతవార్త*



సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ నల్లగొండ పార్లమెంట్ సభ్యులు సురవరం సుధాకర్‌రెడ్డి మరణం దేశ వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక ఉద్యమాలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్‌రెడ్డి అన్నారు. స్థానిక ఆర్టీసి బస్టాండ్ ముందు సురవరం సుధాకర్‌రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆయన ఉఐఎస్ఎఫ్ విద్యార్థి ఉద్యమాలతో మొదలైన రాజకీయ ప్రస్తానం సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు ఎక్కడ రాజీ పడకుండా మిలిటెంట్ ఉద్యమాలను రూపొందించడం ఆయనకు ఎవ్వరు సాటిలేరన్నారు. డిండి ఎత్తిపోతల పథకం, నక్కలగండి పథకాల కోసం పాదయాత్ర సైతం చేసిన మహోన్నత వ్యక్తి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్‌రెడ్డి, కొండూరి వెంకటేశం, టంగుటూరి రాములు, నర్సింహా, బద్దుల సుధాకర్ యాదవ్, దాసరి అంజయ్య, బోయ మంకులు, నీళ్ల భిక్షపతి, రహమాన్, యాదయ్య, నర్సింహా, దర్శన్, మేడి మహేష్, ఈశ్వర్, స్వామి, బాబు, యాదయ్య, సంజీవ తదితరులున్నారు.

## లోక్ అదాలత్ ప్రచార గోడపత్రిక ఆవిష్కరణ

*భువనగిరి రూరల్ ఆగస్టు 23 ప్రభాతవార్త:*



సెప్టెంబర్ 13న నిర్వహించే లోక అదాలత్ లో అత్యధిక కేసులు పరిష్కరించే విధంగా అధికారులు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు అన్నారు. శనివారం జిల్లా కోర్టు ఆవరణలో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలో పెండింగ్ లో ఉన్న అన్ని క్రిమినల్ కేసులు, ముద్దాయిలపై జారీ చేయబడిన నాన్ బెయిలబుల్, అరెస్ట్ వంటి కేసుల పరిష్కారానికై తగు సూచనలు చేశారు, జాతీయ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికై తీసుకోవలసిన చర్యలలో పోలీసులు, న్యాయవాదులు తగిన విధంగా సహకరించి జాతీయ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులను పరిష్కరించె విధంగా అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు న్యాయమూర్తి ముక్తిదా, న్యాయ సేవ కార్యదర్శి మాధవి లత, పెదనాపు సీనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, జూనియర్ సివిల్ జడ్జి స్వాతి, జిల్లా అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ లక్షీ ్మనారాయణ, ట్రాఫిక్ ఏసిపి ప్రభాకర్, యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, ఎక్సైజ్ సీఐలు, బాలల సంరక్షణ సమితి అధ్యక్షులు బండారు జయశ్రీ, జిల్లా పరిరక్షణ అధికారి నరసింహా రావు, బాల రక్షా భవన్ కోఆర్డినేటర్ అనంతలక్షి ్మ, కౌన్సిలర్ అలివేలు, సఖి సెంట్రల్ అడ్మిన్ వినీల తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వేడుకలను నిర్వహించుకోవాలి

*గుండాల, ఆగస్టు 23 ప్రభాతవార్తగుండాల*



మండలంలో వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, సామరస్యంతో నిర్వహించాలి అని స్థానిక పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ తేజం రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో నిర్వహించిన శాంతి భద్రతా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసే వినాయక మండపాలు ముందుగానే పోలీసుల కుసమాచాం మివ్వాలన్నారు, శోభాయాత్రల మార్గాలను ముందుగానే నిర్ణయించి, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. విగ్రహాల నిమజ్జనం కోసం గ్రామ పంచాయతీ సూచించిన చెరువులు, వాగులు లేదా ప్రత్యేకంగా గుర్తించిన ప్రదేశాలను మాత్రమే ఉపయె ాగించాల న్నారు. పర్యావరణ హితమైన మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని ఆయన సూచిం చారు. గుండాల మండలంలో వినాయక చవితి వేడుకలు శాంతి, సామరస్యం, పర్యావరణ హితం అనే మూడు ప్రధాన లక్ష్యాలతో జరగాలని ఎస్సై తేజం రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కే .ప్రకాష్ ,సిబ్బంది మహేష్, సైదులు, జహంగీర్, వసంతరావు తో పాటు అ ఖిలపక్షాల నాయకులు సింగారం ఉప్పలయ్య, ఇమ్మడి దశరథ ,తాళ్లపల్లి లక్షీ ్మనారాయణ, దార సైదులు, పొన్నగానినారాయణ పాల్గొన్నారు

## బాధితుల కుటుంబాలను పరామర్శించిన బిక్షమయ్య గౌడ్

*గుండాల ,ఆగస్టు 23 ప్రభాతవార్త*

ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురైన బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్ తల్లిని మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ పరామర్శించారు. అనంతరం వస్తా కొండూరు గ్రామంలో మహేశ్వరం మహేందర్ రెడ్డి తాత చనిపోవడంతో మృతిని కుటుంబాన్ని ఆయన పరామర్శించారు .ఈ సందర్భంగా మృతుని కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గిరి కత్తుల శ్రీనివాస్ గౌడ్ ,మాజీ జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్, నాయకులు మద్దుల బాల్ రెడ్డి,బబ్బురి సుధాకర్, పిట్టల సోమయ్య, పిట్టల పూర్ణచందర్, మాదర బోయిన శ్రీనివాస్ మాదరబోయిన రామ్మల్లు ,అన్నపర్తి కిష్టయ్య ,అన్నపర్తి బిక్షం, అట్లా నర్సిరెడ్డి, మచ్చ చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలి

*మిర్యాలగూడ ఆగస్టు 23 ప్రభాతవార్త*

భారత రాజ్యాంగ మౌలిక అంశాలను చదివినప్పుడే స్వేచ్ఛ సమానత్వం అర్థమవుతుందని జనవిజ్ఞాన వేదిక జాతీయ కన్వీనర్ డాక్టర్ ముప్పా రామారావు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో భారత రాజ్యాంగం శాస్త్రీయ దృక్పథం అనే అంశంపై జన విజ్ఞాన వేదిక నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని 51 ఏ హెచ్ ఆర్టికల్ ప్రకారం దేశంలోని ప్రతి ఒక్కరూ శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మహోన్నతమైనదని అన్నారు. తెలంగాణ విద్యా వికాస వేదిక కన్వీనర్ కస్తూరి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు పుస్తక పఠనంపై శ్రద్ధ




వహించాలని. సోషల్ మీడియా రీల్స్ పిచ్చిలో పడి జీవితాలని నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్. ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస్, జన విజ్ఞాన వేదిక నాయకులు జె కొండల్ రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## జానకిరామ్ రెడ్డి ఆధ్వర్యంలో వీధిలైట్ల ఏర్పాటు

*మిర్యాలగూడ. ఆగస్టు 23 ప్రభాతవార్త*

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆదేశానుసారం పట్టణంలోని 25వ వార్డు సంతోష్ నగర్, శివాజీ నగర్, కృష్ణ కాలనీల్లో అన్ని వీధుల్లో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం తో పాటు వీధి దీపాలు ఏర్పాటు చేసినట్లు వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి శనివారం తెలిపారు. ఆయన వెంట కార్యకర్తలు శ్రీనివాస్ రాథోడ్ సైదిరెడ్డి శంకర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు



# మెనూను పాటించి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

*త్రిపురారం.ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనంతో పాటు సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూను కచ్చితంగా అమలు చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేక అధికారి లీల అన్నారు. శనివారం ఆమె మండల కేంద్రంలోని గిరిజన బాలికల మినీ గురుకుల పాఠశాల తో పాటు వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాలను ( బాలుర,బాలికల) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాల పరిసరాలను పరిశీలించి, పా రిశుద్ధం వంటగది, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వ నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని, తాజా వంటకాలతో శుభ్రమైన పదార్థాలతో వం డాలన్నారు. అనంతరం భవిత కేంద్రాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకోవడంతో పాటు మౌలిక వసతులు కల్పనను అడిగి తెలుసుకున్నారు. మాటూర్, బెజ్జికల్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె



మాట్లాడుతూ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో కనీస మౌలి క వసతుల కల్పనలో నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తరచూ వైద్య పరీక్షలు చేపట్టేలా చూడాలన్నారు. ఆమె వెంట మండల విద్యాధికారి రమావత్ ర వినాయక్, సంక్షేమాధికారి మండడి సునీత రెడ్డి తదితరులున్నారు.

## నేషనల్ ఫ్యామిలీ బెన్ఫిషరీ పథకానికి దరకస్తూ చేసుకోవాలి

*మాడుగులపల్లి ,ఆగష్టు 23 ప్రభాతవార్త*

జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద, కుటుంబ యజమాని మరణించిన వారు కేంద్ర ప్రభుత్వం అందించే ఎన్ఎఫ్బిఎస్ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని తహసీల్దార్ సరోజా పావని తెలిపారు. స్థానిక మండల పరిధిలోని మహిళలు, 12 ఏప్రిల్ 2017 తర్వాత కుటుంబ యజమాని చనిపోతే ఆ కుటుంబాన్ని పోషించే బాధిత మహిళా కుటుంబానికి రూ 20 వేల రూపాయల ప్రయోజనం కొరకు సంబంధిత ధృవపత్రాలతో తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.



## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి

*మాడుగులపల్లి, ఆగస్టు 23ప్రభాతవార్త*

పల్లె దావఖాన పరిధిలోని ప్రజలు, ముఖ్యంగా ఇందుగుల గ్రామస్తులు ఇటీవల కురిసిన వ ర్షాలకు, వాతావరణం లో వచ్చిన మార్పులకు, వృద్ధులు,చిన్న పిల్లలు, గర్భిణీలు, బాలింతలు తగు జాగ్రత్తల పాటించ ాలని,ముఖ్యంగా అపరిశు భ్రమైన నీరు తాగవద్దని,దోమలు, పాములు,తేళ్ళు, వంటి వాటినుంచి రైతులు జాగ్రత్తగా ఉండాలని ఇందుగుల పల్లె దావఖాన డాక్టర్ ఫిర్దోస్ గ్రామస్తులకు సూచించారు.



## వినాయకుడి విగ్రహాల వద్ద జాగ్రత్తలు పాటించాలి

*మాడుగులపల్లి, ఆగస్టు 23ప్రభాత వార్త*

మండల వ్యాప్తంగా గణేష్ నవరాత్రి వేడుకలకు మండపాలు, విగ్రహాల ఏర్పాటు వద్ద భక్తులు, నిర్వాహకులు తగు జాగ్రత్తలుపాటించాలని, ఎలాంటి హై వొల్టేజ్ సౌండ్ సిస్టమ్ ను ఏర్పాటు చేయవద్దని, వాహన దారులకు, పాదచారులకు, దారి ఉండే విధంగా చూసి రోడ్లపై మండపాలనుఏర్పాటు చేసుకోవాలని, విగ్రహాల ఏర్పాటుకు అంతర్జాలం నందు దరఖాస్తు చేసుకో వాలని, పోలీసు వారి ముందస్తు అనుమతి పొందాలని మాడుగులపల్లి పోలీసులు మండల ప్రజలకు, భక్తులకు సూచించారు.



## ప్రమాదశాత్తు కతువాలో పడి రైతు మృతి

*నూతనకల్... ఆగస్టు 23 ప్రభాత వార్త..*

.. ప్రమాదవశాత్తు కాలుజారి రైతు కత్తువ లో పడి మృతి చెందిన సంఘటన శనివారం మండల పరిధిలోని బికుమల్ల గ్రామ శివారులో జరిగింది స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బికుమల్ల గ్రామానికి చెందిన కప్పల అంజయ్య (73) వ్యవసాయ క్షేత్రంలో కొలిశెట్టి రాజయ్య కతువాలో బోరు బయటికి తీస్తుండగా ప్రమాదశాత్తు కాలుజారి పడడంతో మృతి చెందాడు మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు



## వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలి

### ఎస్సై బుగ్గ శ్రీశైలం నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

*బొమ్మలరామారం ఆగస్టు 23 ప్రభాతవార్త*



: బొమ్మలరామారం మండలంలోని 35 గ్రామపంచాయతీలో వినాయక పండుగ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని ఎస్సై బుగ్గ శ్రీశైలం సూచించారు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో అఖిలపక్షం మరియు మండపాల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ వినాయకుడి ఉత్సవాలలో భాగంగా ప్రతి గ్రామంలో మండపాలు ఏర్పాటు చేస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో వారి వివరాలు నమోదు చేసుకోవాలని 11 రోజుల్లోపు వినాయకుడి శోభాయాత్ర నిర్వహించాలని శోభాయాత్ర సమయంలో ఘర్షణలు లేకుండా భక్తిశ్రద్ధలతో వినాయకుని శోభాయాత్ర నిర్వహించాలని ఆయన సూచించారు ముందుగానే ఏ రోజు నిమజ్జనం చేస్తారో స్థానిక పోలీస్ స్టేషన్కు చెప్తే ట్రాఫిక్ ఆంక్షలు లేకుండా పోలీసుల బందోబస్తు మధ్య శోభాయాత్ర నడుస్తుందని ఆయన అన్నారు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రతి గ్రామంలో మండపాల దగ్గర పోలీస్ బందోబస్తు తో పాటు సీసీ కెమెరాలు పర్యవేక్షణ ఉంటుందని ఆయన అన్నారు. ఎవరైనా ఘర్షణలు దిగితే వారిపై కఠిన చర్యలు ఉంటాయని గ్రామ నాయకులు పూర్తిగా పోలీసు యంత్రాంగానికి సహకరించాలని ఆయన కోరారు అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పోలీస్ యంత్రాంగానికి తమ పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి మల్లేశం. బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ధీరావత్ వినోద్ నాయక్. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పొలాగొని వెంకటేష్ గౌడ్. వివిధ గ్రామాల నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు...

# నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం

*త్రిపురారం.ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్ర పరిధిలో11 కె.వి టౌన్ ఫీడర్ నందు11 కేవీ లైన్ పనులు జరుగుతున్నందున ఆదివారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో స్వల్ప అంతరాయం ఏర్పడనున్న ట్లు విద్యుత్ ఏఈ అడా వత్ బాలు తెలిపారు. శనివారం ఆయన ఈమేర కు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ చేపడుతున్నందున మండల కేంద్రంలోని తహశీ ల్దార్ కార్యాలయం నుండి భారత్ గ్యాస్ ఆఫీసు వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడ నున్నందున అన్ని కేటగిరిలవినియోగదారులు విద్యుత్ సిబ్బందికి అధికారులకు సహకరించి నాణ్యమైన, మెరుగైన విద్యుత్ సేవలు పొందాలన్నారు.

## జీవో నెంబర్ 28 ని రద్దు చేయాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*



పాత పెన్షన్ విధానం స్థానంలో 2024లో ప్రవేశపెట్టిన కంట్రిబ్యూటరీ పెన్షన్ వి దానం( సిపిఎస్)ను అమలు చేస్తున్న జీవో నెంబర్ 28న వెంటనే రద్దు చేయాలని బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథ నాయక్ అన్నారు. సిపిఎస్ రద్దు కొరకు వివిధ మార్గాలు నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయ,ఉద్యోగ సంఘాలు శనివారం చెన్నాయి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధ రించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లకు పైగా ఉద్యోగం చేసిన ఉద్యోగ,ఉపాధ్యాయులకు పెన్షన్ లేకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి, ఉపాధ్యాయులు సత్యనారాయణ, సైదయ్య, నరసింహస్వామి, లక్ష్మీ శ్రీనివాస్,విజయలక్ష్మి నరేందర్, రూఫ్సీ, లలిత, నీలిమ, విజయలక్ష్మి తిరుపతమ్మ, రాము,సరస్వతి తదితరులున్నారు.

# బీసీ రిజర్వేషన్ కు అన్ని పార్టీలు మద్దతు పలకాలి

*హుజూర్ నగర్ టౌన్, ఆగస్టు 23, ప్రభాతవార్త :*

బీసీల రిజర్వేషన్ సాధనకు అన్ని పార్టీలు మద్దతు పలికి రిజర్వేషన్ల సాధనకు సహకరించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణం లోని బీసీ భవన్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధూళిపాల శ్రీనివాస మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ఆమోదం తెలిపి పార్లమెంట్ ఆమోదం కోసం పంపించడం జరిగిందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర జనాభాలో 52 శాతం ఉన్న బీసీలకు రాజ్యాంగ పరంగా అందవలసిన వాటా అందలేదని ఇప్పటికైనా అన్ని పార్టీలు బీసీలకు న్యాయం చేసే విధంగా కలిసికట్టుగా రిజర్వేషన్ కు మద్దతు



ఇవ్వాలని కోరారు. అనంతరం జాతీయబీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ మండల ప్రధాన కార్య దర్శిగా ఎరగాని గురుస్వామి గౌడ్, గోపాలపురం యూత్ అధ్యక్షుడి గా చికూరి అశోక్ గౌడ్, పట్టణంలోని 20 వార్డు అధ్యక్షుడిగా గొట్టే ఆంజనేయు లు, 28 వ వార్డు ప్రధాన కార్యదర్శి గా ఆవుల వెంకటేశ్వర్లు గౌడ్, 26వ వార్డు అధ్యక్షుడి గా సంగిశెట్టి వెంకటేశ్వర్లు ను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీ య బీసీ సంక్షేమ సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి రావూరి ఇందిరమ్మ, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహచారి, కడియాల అశోక్, ఒరుగంటి మధు, ముత్యం నాగమణి, సురభి వాణి, కంబాల సీతమ్మ, సరస్వతి, కే సీతమ్మ, కుమ్మరి కుంట్ల లలిత, గంజి శివ, కొట్టు శేఖర్, శెట్టి శ్రీనివాస్, కొత్తూరి బ్రహ్మ చారి, హనీఫ్, వేముల అఖిల్, వట్టి కూటి శ్రీనివాస్ గౌడ్, నిమ్మన గోటి శివ మేకల సైదయ్య, శివ, కర్నే కృష్ణ, పిల్లి శివ, జక్కుల వెంకటేశ్వర్లు, తదితరు లు పాల్గొన్నారు

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**న్యాయమూర్తులు రాధాకృష్ణ చౌహాన్, మారుతీ ప్రసాద్, ఆయేషా సరీనా**

*హుజూర్‌నగర్ క్రైమ్,ఆగష్టు 23,ప్రభాతవార్త:*

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్ అన్నారు. శనివారం స్థానిక ప్రియదర్శిని డిగ్రీ కళాశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. మాదక ద్రవ్యాలను వినియోగించడం, అమ్మడం, కొనడం, నిల్వ చేయడం చట్ట విరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు విధించబడతాయి అన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపించటం చట్ట విరుద్ధమన్నారు. అందుకు పాల్పడిన వారికి కఠిన



శిక్షలు విధించబడతాయన్నారు. 18 సంవత్సరాలు నిండిన అమ్మాయి, 21 సంవత్సరం నిండిన అబ్బాయి వివాహానికి అర్హులన్నారు. బాల్య వివాహాలలో పాల్గొన్న వారికి కూడా శిక్షలు విధించబడతాయన్నారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన మాట్లాడుతూ మైనర్ బాలికలపై లైంగిక వేధింపులను నివారించడానికి ఫోక్సో చట్టం రూపొందించబడి 2012 వ సంవత్సరం నుండి ఆది అమలులోకి వచ్చింది అన్నారు. మైనర్ బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తులు ఏ స్థాయిలో ఉన్న యావజ్జీవ కారాగార శిక్ష, ఉరి శిక్ష లాంటి కఠిన శిక్షలు విధించబడతాయన్నారు. బాలికలు మోసగాళ్ల మోసపూరిత మాటలకు, భౌతిక వ్యామోహాలకు లోను కాకుండా సంయమనం పాటిస్తూ భవిష్యత్తులో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధన కొరకు కృషి చేయాలని ఆమె సూచించారు. ఆయా కార్యక్రమాలలో ఆయా పాఠశాలల అధిపతులు పశ్య శ్రీనివాసరెడ్డి, నర్సి రెడ్డి, శ్రీనివాసరావు, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, సుంకర ప్రదీప్తి, పాలేటి శ్రీనివాసరావు, కొట్టు సురేష్, షేక్ సైదా హుస్సేన్, ఏజీపీలు రేణుకా దేవి, సురేష్ కుమార్, న్యాయశాఖ సిబ్బంది వేముల అనిత, భూక్య సుశీల, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్‌ను రద్దుకోసం మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

*చింతపల్లి,23ఆగష్టు,ప్రభాతవార్త:*

సిపిఎస్‌కు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న ఇందిరా పార్క్‌వద్ద పిఆర్‌టియు టిఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు మండల అధ్యక్షుడు పాల్వాయి వాసుదేవరెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలో సిపిఎస్ అంతంకావాలని ఓపిఎస్ కావాలని జరగబోయే మహాధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుదేవరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగవర్గాల భద్రత, భరోసాకు ముప్పుగా పరిణమించిన సిఎస్ విధానాన్ని రద్దుచేసి కాంగ్రెస్‌ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించినవిదంగా పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్‌లో



ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగవర్గాలలో వ్యక్తం అవుతున్న ఆంధోళనను దృష్టిలో ఉంచుకొని యుపిఎస్‌విధానాన్ని ప్రవేశపెట్టవద్దని కోరారు. 30సంవత్సరాలు పనిచేసిన వ్యక్తికి మలి వయసులో భద్రతకోసం పాతపెన్షన్ విధానమే సరైందని ఆయన అన్నారు. సెప్టెంబర్ 1వతేదీన ఇందిరాపార్క్‌వద్ద నిర్వహించతలపెట్టిన ధర్నా ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్‌రెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ధర్నాకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్టీయు ప్రధాన కార్యదర్శి బసవరాజు శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడు మారెడ్డి నారాయణరెడ్డి, వివిద పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా రాములు

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 23 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లావుల రాములు రాష్ట్ర కమిటీలో కౌన్సిల్ సభ్యుడిగా రెండవసారి ఎన్నికయ్యారు. శుక్రవారం హైద్రాబాద్‌లో జరిగిన సిపిఐ పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలో ఈ ఎన్నిక జరిగినట్లు ఆయన తెలిపారు. మాట్లాడుతూ హుజూర్‌నగర్ పాత తాలుకాలో కార్మిక, రైతు సమస్యలపై పోరాడుతూ 1982 నుంచి క్రియాశీలక సభ్యుడిగా, యువజన ప్రజానాట్యమండలి నాయకుడిగా పనిచేశానని తెలిపారు. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ఎన్నో ప్రజా, కార్మిక, రైతు ఉద్యమాలు చేసినట్లు తెలిపారు. హుజూర్ నగర్ పట్టణ కార్యదర్శి గా పదిసార్లు పాత గ్రామపంచాయితీ ఉప సర్పంచ్‌గా, మున్సిపాల్టీ వైస్ చైర్మన్‌గా పట్టణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించానని తెలిపారు. నూతనకౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికైన ఎల్లావుల రాములుకు పట్టణానికి చెందిన పార్టీ ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# అధ్యాపకులు పెన్షన్ విద్రోహ దినోత్సవం



*నేరేడుచర్ల ఆగస్టు 23 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారంపెన్షన్ విద్రోహ దినోత్సవం లో భాగంగా అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. సిపిఎస్ రద్దు ఓ పి ఎస్ ముద్దు అంటూ నినాదాలు చేశారు. వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేస్తూ. సిపిఎస్ రద్దుచేసి ప్రభుత్వం వెంటనే ఓ పి ఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మద్దిమడుగు సైదులు, ప్రణతి, కర్నాటి శ్రీనివాస్, సిహెచ్ వెంకన్న, నరేందర్, అంజయ్య, నరసింహ చారి, సునీత, ప్రసాద్, వీరు, వెన్నెల, అధ్యాపకేతర సిబ్బంది అన్వేష్, సుశాంత్, వెంకన్న, జాన్ ఆఫ్ ఖాన్, దుర్గయ్య, మహమూద బేగం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో దోమలను నివార



*నేరేడుచర్ల ఆగస్టు 23 ప్రభాతవార్త*

పరిసరాల పరిశుభ్రతతో దోమలను నివారించవచ్చుని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు, ఆయన నేరేడుచర్ల లో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా83 వ రోజు శనివారం వివిధ వార్డులలో దోమల నివారణకు నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో బాల్స్ వేసిన సందర్భంగా మాట్లాడుతూ పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని పేర్కొన్నారు, 8వ వార్డులోని రామాపురం కోట్లగడ్డ నందు తడి చెత్త పొడి చెత్త మీద ఇంటిలో కంపోస్ట్ ఎరువు తయారు చేసుకోవడం గురించి డెంగ్యూ మలేరియాపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే ని డ్రై డే గా పాటించవల్సినదిగా వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు, రోడ్డు వెంట వున్న పిచ్చి మొక్కలు తొలగించారు. నిరుపేద మహిళలను గుర్తించి సమ సంఘాలు విధి వ్యాపారులు సిఐజి గ్రూపులు ఏర్పాటు చేయుటకు మెప్మా ఆర్ పి లు సర్వే నిర్వహించారు, ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, మెప్మా ఆర్ పి లు, ప్రజా ప్రతినిధులు, సమ భావన సంఘాంసభ్యులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

*హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్ట్ 23 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణం వాసవి క్లబ్, వాసవి వనితాక్లబ్ లెజెండ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో పలువురు దాతల సహకారంతో శనివారం 450 మందికి అమావాస్య అన్నదానం నిర్వహించారు. ఎస్ఐ బండి మోహన్‌బాబు ప్రారంభించార పేదలకు అన్నదానం చేసే కార్యక్రమంతోపాటు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న వాసవి క్లబ్ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు, ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు, వాసవి వనితాక్లబ్ లెజెండ్ అధ్యక్షురాలు పొలిశెట్టి ఝూన్సీరాణి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తిపిరిశెట్టి ప్రవల్లిక హరీష్, మాజీ కౌన్సిలర్ ఒరుగంటి నాగేశ్వరరావు, ఊరె ఇందిర, ఊరె వెంకయ్య, ఉప్పల ంచు సతీష్, బూరుగు శ్రీనివాసరావు, వరగాని శ్రీనివాసరావు, మట్టపల్లి శ్రీమన్నారాయణ, పారేపల్లి సత్యనారాయణ, దోర్నాల దయాకర్, గెల్లి పురుషోత్తం, పెం డ్యాల నాని, దాసా నాగేశ్వరరావు, అత్తలూరి నర్సింహారావు, కామిశెట్టి కళావతి, స్వామి శ్రీనివాసరావు, చిల్లంచర్ల గీత ఆనంద్, స్రవంతి, పావని, సుభాషిణి, మౌనిక, వాణి, శ్యామల, వెంకటలక్ష్మి, ఇందిర, కళావతి, రాజేశ్వరి, స్థానికులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్

**తుర్కపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని ఎంపీడీవో లెంకల గీతారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నిర్మాణ పనులు జరిగినంత వరకు ఫోటోలు క్యాప్చర్ పూర్తి చేశారా లబ్ధిదారులకు వాళ్ళ ఎకౌంట్లో డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవెల్



పూర్తయిన వారికి ప్రతి సోమవారం లక్ష రూపాయలు వారి ఖాతాలో జమవుతాయని తెలిపారు. గ్రామంలో రెండు ఇండ్ల లబ్ధిదారుల పేర్లు తప్పు పడ్డా యని తెలపడంతో వెంటనే కరప్షన్ చేసి ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరారు. లబ్ధిదారులందరూ త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగనారాయణరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకెన వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, వంగ కరుణాకర్ రెడ్డి, చాడ కరుణాకర్‌రెడ్డి, వట్టిపల్లికృష్ణ, రత్నాల చంద్రశేఖర్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

**నడిగూడెం, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

మండలంలోని రత్నవరం గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్న మొలుగూరి నర్సయ్య మృతి బాధాకరమని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మృతి పట్ల నివాళులర్పించి సంతాపం తెలిపారు. ప్రభుత్వము మృతుని కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిల్లల చదువు బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల రవిచంద్ర, జిల్లా కోశాధికారి గుండు సురేష్, యూనియన్ జిల్లా నాయకుడు చిమట నాగరాజు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నడిగుడ మండల అధ్యక్షుడు సుభాని షేక్, చేకూరి నాగరాజు, శీను, నాయకులు తమలపాకుల విజయ్ ఉపేంద్రమ్మ వెంకటమ్మ, వెంకటరామయ్య, మందుల శ్రీను, రాములు, కమలాకర్, భువనేష్, ప్రమోద్, తీగల అంజయ్య, అల్లి వీరస్వామి, సతీష్, వెంకన్న, మన్సూర్ తదితరులు నరసయ్య మృతికి సంతాపం తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ఆలేరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం డిమాండ్ చేశారు. బిజెపి ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆలేరు ఎమ్మార్వో ఆంజనేయులుకు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో వాగుపై బ్రిడ్జి నిర్మించాలని అదేవిధంగా గుండ్ల గూడెం రైల్వేగేటు వద్ద అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా ఇచ్చినప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల బ్లాక్ మార్కెట్ కు తరలించాలని దీంతో ఎరువుల కొరత ఏర్పడిందన్నారు. రైతులకు పంట రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలన్నారు. కెనాల్ కాలువలను పూర్తి చేసి రైతన్నలకు సాగునీరందించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడ్డదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు స్థానిక సమస్యలు పరిష్కరించడం కోరుతూ కొలను పాక గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ భోగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు అంకిరెడ్డి శ్రీనివాస్, శేషత్వం, అమరేందర్, వెంకటేష్, జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి తీరాల శంకర్, రాజు, బైరి మహేందర్, కట్ట అమరేందర్ రెడ్డి, గడ్డం సందీప్, గిరిబోయిన పరుశరాములు, శివ, పృధ్వి, సంతోష్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

**ఆలేరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



సిపిఐ అఖిలభారత మాజీ కార్యదర్శి, నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సేవలు చిరాత్మరణీయమని ఎన్ ఆర్ ఐ కొండం పవన్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను గుర్తుచేస్తూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఆలేరు పట్టణ కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పెరపు రాములు, శ్రీశైలం, సంగి మైసయ్య, వస్పరి అయిలయ్య, దొంతుల కళ్యాణ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మమత, వట్టిపల్లి వినయ్, ఉదయ్, పవన్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ములకలపల్లి నుండి గొల్లగూడెం రోడ్డు పనులను ప్రారంభించాలి

**తుర్కపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామం నుండి గొల్లగూడెం గ్రామం వరకు బీటీ రోడ్డు పనులను ప్రారంభించాలని మాజీ ఎంపీటీసీలు ప్రతిభా రాజేష్, బద్దు నాయక్‌లు అన్నారు. శనివారం ములకలపల్లి గ్రామంలోని ప్రధానరోడ్డు వరకు ర్యాలీతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 2023 వ సంవత్సరంలో ఎస్టీ కార్పొరేషన్ డెవలప్మెంట్ పండ్లు కింద మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ల ఆధ్వర్యంలో 3 కోట్ల 37 లక్షల 50 వేల రూపాయలతో నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, పిఏసిఎస్ డైరెక్టర్ దుబ్బాల రామచంద్రయ్య, మల్లేష్ యాదవ్, కనకరాజు యాదవ్, ఐలేష్ యాదవ్, వీరేశం యాదవ్, లాలు, రఘు, భాష, బాలరాజు, రంజానాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

## బోనమెత్తిన రాజపేట ఆర్యవైశ్యులు

**రాజపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య మహిళలు శనివారం బోనాలను సామూహికంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న రాజపేట ఆర్యవైశ్యులు పట్టణ కేంద్రంలో ఉన్న మహిళలు డప్పు చప్పుళ్లతో సామూహికంగా బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామదేవతలకు పూజలు చేయడంతో పాటు గడికోటలోని పోచమ్మకు బోనం కుండలోని నైవేద్యాన్ని సమర్పించారు ప్రత్యేక పూజలు చేశారు. మొక్కలు చెల్లించుకున్నారు. మంగళహారతులతో అమ్మవారిని కొలుస్తూ పాటలు పాడారు. ప్రజలను గ్రామాన్ని సంతోషంగా చూసుకుంటూ ఆశీర్వదించాలని ఆర్య వైశ్య మహిళలు కోరారు.

## వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

**తుర్కపల్లి, ఆగస్టు 23 ప్రభాత వార్త:**

సిపిఐ అఖిలభారత మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ లింగయ్య, తలారి మత్తయ్య ఆవుల కలమ్మ, కోట నాగరాజు, భూక్య లక్ష్మి, సిఐటియు నాయకులు గుండెబోయిన బలరాం, కట్కూరి వెంకటేశం, పల్లె వెంకటేశం, ప్రజాసంఘాల నాయకులు హిరాలాల్, బోళ్ల ప్రహల్లాద, భాస్కర్ పాల్గొన్నారు.

## చేయూత పెన్షన్ దారుల మహాగర్జన సన్నాహక సదస్సును విజయవంతం చేయాలి

**అనంతగిరి, ఆగస్టు 23:**



ఈనెల 31న కోదాడలో నిర్వహించే వికలాంగుల, వితంతుల, వృద్ధులు చేయూత పెన్షన్ దారులకు మహా గర్జన సన్నాక సదస్సు పాల్గొని విజయవంతం చేయాలని విహెచ్పిఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు రావి స్నేహలత చౌదరి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని రంగయ్య గూడెం గ్రామంలో పింఛన్దారులను కలిసి రాష్ట్ర ప్రభుత్వ నుండి జరుగుతున్న అన్యాయాన్ని వారికి వివరించి సన్నాహక సదస్సుకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావి స్నేహలత చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు 6000 వృద్ధులకు వితంతువులకు నేత గీత బీడీ కార్మికులకు 4000 చేయూత పెన్షన్లు అందిస్తానని ఇచ్చిన మాట తప్పిందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు సెప్టెంబర్ 9న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జన విజయవంతం చేసేందుకుగాను కోదాడ లో నిర్వహిస్తున్న మహాగర్జన సన్నాహక సదస్సు లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంజీ చాంద్ కోసం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారు

**తుర్కపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని కాంగ్రెస్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెబోయిన కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములకలపల్లి గ్రామపంచాయతీని కనీవిని ఎరగని రీతిలో అన్ని విధాలుగా బీర్ల ఐలయ్య అభివృద్ధి చేశారని, శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, కీమా తండా, బొజ్జ తండాకు 12 అంగన్వాడీ సెంటర్లు, జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్ కు ఐదు లక్షల రూపాయలతో ప్రహరీ గోడ, కీమా తండా, బొజ్జా తండాలో నీటి ఎద్దడి నివారణకు బోరు పాయింట్ మంజూరు చేశారని అన్నారు. గ్రామంలో బీర్ల ఐలయ్య అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ రోడ్ల మీదికి వస్తే నమ్మే ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట భిక్షపతి, బొడ్డు బాల నరసింహ, బానోతు వీరన్న, తునికి రాజు, గుండెబోయిన రమేష్, జిట్ట రాజు, సిల్వేరు నాగరాజు, సిల్వేరు స్వామి, కొసిర బోయిన మల్లేష్, గుండెబోయిన భరత్, వల్లపు వేణుగోపాల్, మల్లెబోయిన దయాకర్ బానోతు చింటూ, రాసాల జీవన్ యాదవ్ పాల్గొన్నారు.

## సమస్యలపై బిజెపి వినతి

**నడిగూడెం, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

నడిగూడెం చౌదరి చెరువు అలుగుపై బ్రిడ్జి నిర్మించే విధంగా అక్రమ కట్టడాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకులు శనివారం తహసిల్దార్ రామకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేశారు. స్థానికంగా నెలకొన్న సమస్యలపై వినతి పత్రం అందజేశారు. రైతులకు సరిపడా యూరియా అందించేలా చూడాలన్నారు. గ్రామాల్లో తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దోమల బెడద నివారణ చర్యలు చేపట్టాలని గ్రామాల్లో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, మురుగు కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ లకు 42/ రిజర్వేషన్ అమలు చేసి ఎన్నికలు జరపాలని బిజెపి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నడిగూడెం మండల జడ్పిటిసి,ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల ప్రభారీ వంగవీటి శ్రీనివాసరావు ,ఎంపీటీసీ ఎన్నికల ఇంచార్జ్ ఓరుగంటి పురుషోత్తం ,జడ్పిటిసి ఎన్నికల కన్వీనర్ మూల బిక్షం రెడ్డి, నడిగూడెం



మండల అధ్యక్షులు బండారు వీరబాబు యాదవ్, నడిగూడెం మండల ప్రధాన కార్యదర్శిలు రౌత్ కళ్యాణ్, కేశవాణి పాపయ్య, మండల ఉపాధ్యక్షులు నూకపొంగు గురవయ్య,నడిగూడెంమండల యూత్ అధ్యక్షులు చెన్నకేసి గోపాలకృష్ణ, నడిగూడెం మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు దుస్స గోపి, మండల కార్యదర్శులు మొగల్ గాని వీరన్న గౌడ్, బండారు రవి, బిక్షపతి, మండల యూత్ ఉపాధ్యక్షులు శ్రీధర్, గుండుజు ఉపేందర్, మండల నాయకులు ముప్పా నరసింహారావు, బీరవెల్లి గోపాల్ రెడ్డి బూత్ అధ్యక్షులు కాసాని వినోద్, మహేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి మృతి దేశానికి తీరని లోటు

**మునగాల ఆగస్టు 23 ప్రభాతవార్త:**



సురవరం సుధాకర్ రెడ్డి మృతి దేశానికి తీరనిలోటు అని సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్ అన్నారు. శనివారం చిల్లంచర్ల రఘునాథం స్మారక భవనం, సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నతనంలో ఉద్యమం బాట పట్టి విద్యార్థి నాయకుడిగా యువజన సంఘం నాయకుడిగా, భారత కమ్యూనిస్టు పార్టీకి జాతీయ ప్రధాన కార్యదర్శిగా, పార్లమెంట్ సభ్యుడిగా సురవరం సుధాకర్రెడ్డి పేద ప్రజల కోసం పనిచేశారని అన్నారు. సమాజంలో పేదలు, కార్మికులు, రైతులు, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు నిర్వహించడంతో పాటు చట్ట సభలలో పోరాడారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు చిన్న రామయ్య, సిపిఎం నాయకులు బుర్రి శ్రీరాములు, చందా చంద్రయ్య, బచ్చలకూరి స్వరాజ్యం, ఉడుం కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల యుగంధర్ రెడ్డి,కాసర్ల వెంకట్, డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్, రాఘవరెడ్డి, స్టాలిన్ రెడ్డి, సైదా తదితరులు పాల్గొన్నారు.

## మృతదేహానికి నివాళులు అర్పించిన టిపిసిసి ప్రధానకార్యదర్శి

**ఆలేరు ఆగస్టు 23 ప్రభాతవార్త:**



ఆలేరు మండల కేంద్రంలోని కోఆపరేటివ్ బ్యాంకు సొసైటీ ఉద్యోగి క్యాదర గళ్ళ మధు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహానికి టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి నివాళులర్పించారు అనంతరం పిఎసిఎస్ చైర్మన్ మొగలు గాని మల్లేశం ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ చింత కింది చంద్రకళ, డైరెక్టర్ బిసు కృష్ణం రాజు,కుళ్ళ సిద్ధులు,మారుపల్లి బిక్షపతి, గాజుల దశరథ, రవి,సి ఈ ఓ వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, సంజయ్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**రాజపేట ఆగస్టు 23ప్రభాతవార్త :**

రాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పుట్టగూడెం ,కాల్వపల్లి బురుగుపల్లి ,పాముకుంట గ్రామాలలో శనివారం స్థానిక వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ అధ్యర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 145 మంది కి వైద్య పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేసి తగు సూచనలు ఇచ్చారు. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు దోమల నివారణ గురించి తెలిపారు ..ఈ కార్యక్రమంలో హెచ్. ఈ. ఓ. భీకు నాయక్ ,ఎం. ఎల్. హెచ్. పి. లు మానస , ఉష , చైతన్య నిర్మల, హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, ఏ.ఎన్.ఎం దయమని, కవిత, అలైఖ్య, మాధవి , ఆశలు పాల్గొన్నారు.

## నవరాత్రుల నిర్వాహకులు నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సిందే

**యాదగిరిగుట్ట ఆగస్టు 23 ప్రభాతవార్త:**



గణేష్ ఉత్సవ్ కమిటీ సభ్యులకు రాచకొండ ట్రాఫిక్ పోలీస్ తరఫున విజ్ఞప్తి చేస్తూ వినాయకుడిని తీసుకొని వచ్చేటప్పుడు తీసుకోని జాగ్రత్తలు అవగాహన విషయలపై యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ కృష్ణ,మాట్లాడుతూ వినాయకుడుని తీసుకురావాల్సిన వాహన పెట్రోల్ డీజిల్ చూసుకోవాలని వెహికల్ కండిషన్ కూడా చెక్ చెయ్యాలని వాహన డ్రైవర్ కండిషన్ కూడా దృష్టి సారించాలని వినాయకుడిని వాహనము ఎక్కించేటప్పుడు క్రేన్ సహాయం తీసుకుంటే ప్రమాదాలకు చాలా మేలుచేస్తుందని ఎట్టి పరిస్థితుల్లో వినాయకుడిని వాహన ఎక్కించిన తర్వాత రివర్స్ తీయకండి అని రివర్స్ తీయాల్సి వస్తే వాహనం వెనుక మీయొక్క ఆర్గనైజర్ ఉండేటట్టు చూసుకోవాలని విగ్రహం ఎత్తు ఎక్కువ ఉన్నట్లయితే స్థానిక పిఎస్ నందు ఇన్ఫర్మేషన్ ఇవ్వాలని ట్రాఫిక్ క్లియరెన్స్ తో పాటు క్షేమంగా వినాయక మండపం తీసుకువెళ్లే మార్గం చూపిస్తామన్నారు,గుంటలు ఉన్న రోడ్డుపై వినాయకుడిని నిమర్జనం చేయొద్దని సూచించారు.వెళ్లే మార్గంలో కరెంటు తీగలు ఉన్నట్లయితే స్థానిక విధ్యుత్ డిపార్ట్మెంట్ కు ఇన్ఫర్మేషన్ చేయాలనీ అన్నారు.

## సి పి ఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**తుర్కపల్లి ,ఆగస్టు 23, ప్రభాతవార్త :**



సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పి ఆర్ టి యు టి ఎస్ తుర్కపల్లి మండల శాఖ అధ్యక్షుడు బాశెట్టి విష్ణు అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సి పి ఎస్ రద్దుకై మహాధర్నా పోస్టర్ను ఆవిష్కరించారౌ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటి పెన్షన్ విద్రోహ దినం రోజున ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సంపత్ రెడ్డి, జిల్లా శాఖ అధ్యక్షుడు కుంట్ల అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గడసంతల మధుసూదన్ ,మండల విద్యాధికారి మాలతి, ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేతావత్ రవీందర్ నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, మంజుషా రాణి, స్వరూపారాణి, బాలమని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పాలిట శాపమైన సిపిఎస్ ను రద్దు చేయాలి

**రాజాపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త :**



క్రాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీస్) విద్రోహ దినం సందర్భంగా టి. పి. యు. ఎస్ (తపస్) రాజాపేట మండల శాఖ ఆధ్వర్యంలో రాజాపేట మండల తహశీల్దార్ ఇంద్రాకర్ అనితకి వినతి పత్రం శనివారం అందజేశారు. ఉద్యోగుల పాలిట శాపంగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీస్) ను రద్దు చేసి పాత పెన్షన్ పథకం పునరుద్ధరించాలని రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వినతి పత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో తపస్ జిల్లా నాయకులు పలుగుల రాజు ,మండల శాఖ అధ్యక్షులు దుడుకు జానయ్య ,ప్రధాన కార్యదర్శి పున్న సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి మృతి

**నడిగూడెం, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన మల్టీపర్పస్ వర్కర్ మెలుగూరి నరసయ్య శనివారం పొలం వద్ద విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందారు. విద్యుత్ మోటార్ వేసేందుకు వెళ్లగా ఈ ప్రమాదం జరిగింది. కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నరసింహారావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి తీరని లోటు అన్నారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి గ్రామ శాఖ అధ్యక్షుడు పోలంపల్లి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కె. శ్రీనివాస్, నాయకులు వీర గోవిందు, వీరబాబు, కాసాని శ్రీను, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, లక్ష్మయ్య, రాములు, కోటయ్య, మిరియాల వెంకటేశ్వర్లు, సైదులు, మధు తదితరులు నరసయ్య మృతి పట్లసంతాపం ప్రకటించారు. అదేవిధంగా కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు, ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు, పర్వతాలు, మాజీ సర్పంచ్ పగడాల పద్మా ప్రభాకర్ రెడ్డి, దేవ బత్తిని వెంకట నరసయ్య, రామిని వినయ్ వర్ధన్ రెడ్డి, నందిగామ రామారావు తదితరులు నివాళులర్పించి సంతాపం తెలిపారు. నరసయ్య మృతి తీరని లోటు అన్నారు.

## ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర

**నడిగూడెం, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



మండలంలోని సిరిపురం మాజీ సర్పంచ్ వెంపటి అప్పారావు మృతి పార్టీకి తీరని లోటు అని నాయకులు అన్నారు. శనివారం జరిగిన ఆయన అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించారు. సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలలో అప్పారావు చురుకైన పాత్ర పోషించారని అన్నారు. కమ్యూనిస్టు ఉద్యమంలో ఎన్ని నిర్బంధాలు ఏర్పడ్డప్పటికీ ధైర్యంగా నిలబడి నాయకులకు రక్షణ కల్పించి ముందుకు సాగారన్నారు. ఆయన ఇల్లే పార్టీ కేంద్రంగా నడిచిందన్నారు. పేదలకు అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారన్నారు. ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడని పేర్కొన్నారు. గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్లు, వెంపటి రామారావు, మాజీ ఎంపీపీ కాసాని విమల కుమారి వెంకటేశ్వర్లు, వట్టికూటి చలపతి, కస్తూరి లక్ష్మయ్య, కొత్తపల్లి తిరుపయ్య, కాంపాటి చిన్న రాములు, శ్రీను, జాలయ్య, నరహరి, రామారావు తదితరులు అంత్యక్రియలో పాల్గొని సంతాపం తెలిపారు.

## సబ్సిడీపై యంత్ర పరికరాలు

**నడిగూడెం, ఆగస్టు23, ప్రభాతవార్త:**

స్మాల్ 2025-26 లో భాగంగా రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు ఇవ్వనున్నట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి దేవప్రసాద్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, సన్న చిన్న కారు రైతులు ఐదు ఎకరాల లోపు ఉన్నవారికి 50 సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపైఇవ్వనున్నట్లు తెలిపారు. వ్యవసాయం చేస్తూ ఇప్పటివరకు లబ్ధి పొందిన రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. బ్యాటరీ, చేతి పంపులు, పవర్ ఆపరేటర్ స్ప్రేయర్లు, రోటవేటర్స్, బ్రష్ కట్టర్, కల్టివేటర్, నాగలి, కేజీ వీల్స్ తదితర యంత్ర పరికరాలను సబ్సిడీపై ఇవ్వనున్నట్లు తెలిపారు. రైతులు తమ ట్రాక్టర్ అర్ సి రైతు పేరున తప్పనిసరిగా ఉండాలన్నారు. దరఖాస్తు ఫారం తో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సి జిరాక్స్ ప్రతులను దరఖాస్తుకు జత చేసి అందజేయాలన్నారు. లబ్ధిదారు ల ఎంపిక అనంతరము సంబంధిత పరికరం సరఫరా చేసే కంపెనీ పేరున డిడి తీయాలని పేర్కొన్నారు. వివరాలకు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలన్నారు.

## పదోన్నతి పై వచ్చిన తడ్క రాజుకు తప సత్కారం

రాజాపేట ఆగస్టు 23 ప్రభాతవార్త:



పదోన్నతి పై నూతనంగా రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజస్వ ప్రధానోపాధ్యాయులు గా బాధ్యతలు స్వీకరించిన తడక రాజు ని శనివారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ( తపస్ ) రాజాపేట మండల శాఖ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిసి చేనేతశాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## రాజపేటలో సురవరం కు ఘన నివాళులు

రాజాపేట ,ఆగస్టు 23, ప్రభాతవార్త:



రాజపేటలో భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ జిల్లా పార్లమెంటు మాజీ ఎంపీ రెండు పర్యాయం లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన సురవరం సుధాకర్ రెడ్డి కి శనివారం అన్ని గ్రామాలలో ఫోటోకు పూలమాలలు వేసి ఘనంగా నివాళిని అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ యాదాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులు చిగుళ్ల లింగం, సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిలింగ్ సభ్యులు మూలపోచయ, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల వెంకటయ్య, సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్, రఘునాథపురం దస్తగిరి, రాజేషు, గొల్లూరు రాములు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనలు విజ్ఞానంతో పాటు వినోదాన్ని ఇస్తాయి



రాజాపేట, ఆగస్టు 23 ప్రభాతవార్త

క్షేత్ర పర్యటనలు విద్యార్థులలో విజ్ఞానంతో పాటు వినోదాన్ని కలిగిస్తాయని సెయింట్ జకారియాస్ పాఠశాల కరస్పాండెంట్ బిషప్ జాన్ గొల్లపల్లి, డైరెక్టర్ తిమోతి జాన్ గొల్లపల్లి అన్నారు. శనివారం సెయింట్ జకారియస్ పాఠశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా మండల కేంద్రంలో వివిధ ప్రదేశాలను సందర్శించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్ర పర్యటనల ద్వారా విద్యార్థులు వివిధ అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకుంటారన్నారు.పర్యటనలో భాగంగా విద్యార్థులు రాజపేట పోలీస్ స్టేషన్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,చేనేత మగ్గాలు, రాజపేట కోటను సందర్శించారు. పోలీసులు డాక్టర్లు కార్మికులను ప్రత్యేకంగా కలిసి మాట్లాడటం ద్వారా ఎంతో నేర్చుకున్నామని విద్యార్థులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ అకాడమీక్ కోఆర్డినేటర్ మన్నె వినయ్ కుమార్ పాల్గొన్నారు

## దోమల నివారణకు ఫాగింగ్ చేయాలి

*కామేపల్లి, ఆగష్టు 23 ప్రభాత వార్త :*

కామేపల్లి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో దోమల నివారణకు గాను ఫాగింగ్ చేయాలని కాంగ్రెస్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ రాయల లక్ష్మయ్య శనివారం కోరారు. వర్షాకాలం దృష్ట్యా దోమల బెడద ఎక్కువగా ఉండటంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని తద్వారా అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఈ నేపథ్యంలో మండల అధికారులు, పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకొని తక్షణమే ఫాగింగ్ చేయాలని కోరారు.

## లక్ష్యాలు నెరవేర్చే దిశగా కొనసాగిన రాజపేట టిఎల్ఎం మేళా

ఎంఈఓ చందా రమేష్ ఆధ్వర్యంలో విజయవంతమైన కార్యక్రమం

రాజాపేట ,ఆగస్టు 23 ,ప్రభాతవార్త:



రాజపేట మండల కేంద్రంలో శనివారం జరిగిన టి.ఎల్.ఎమ్ మేళా లక్ష్యసాధన దిశగా కొనసాగింది. మండల విద్యాధికారి చందా రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతమైంది. విలువైన సమాజ నిర్మాణానికి గురువులదే గురుతరమైన బాధ్యతని యాదాద్రి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జానీ ఆఫ్షని అన్నారు. రాజాపేట జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలో బోధన అభ్యసన సామాగ్రి టి ఎల్ ఎం మేళ జరిగింది. మండల విద్యాధికారి విద్యాధికారి చందా రమేష్, రఘునాధపురం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మనోజ్ కుమార్ రాజపేట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు తడక రాజు టిఎల్ఎం మేళా సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలవేసి ఉదయం 9 గంటలకు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏ ఎం ఓ జానీ ఆఫ్షని మాట్లాడారు.బాలల బంగారు భవితకు బోధనాభ్యసన మేళాలు ఉపయోగపడతాయని ఉపాధ్యాయులంతా మంచి హృదయంతో పని చేయాలని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి వారి బంగారు భవిష్యత్తుకు నాంది పలకాలన్నారు. బోధనోపకరణాలు కేవలం వస్తువులుగా చూడకుండా జ్ఞానాన్ని పెంచే సాధనాలుగా మానవ జీవితానికి మార్గదర్శకులుగా భావించడం తెలియజేస్తాయి అని అన్నారు. మండల విద్యాధికారి చందా రమేష్ మాట్లాడుతూ టి ఎల్ ఎం రోజువారి బోధనలో తప్పనిసరిగా వాడాలన్నారు. టిఎల్ఎం మే లతో విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల కృషి పట్టుదల స్పష్టమైందన్నారు. పిల్లలకు చదవడం లేఖనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. టి ఎల్ ఎం మేళాలో 256 మోడల్స్ తెలుగు గణితము ఆంగ్లము పరిసరాల విజ్ఞానము లలో 25 పాఠశాలలు పాల్గొన్నాయని అందులో తెలుగు తెలుగు విభాగంలో ఆర్ అఖిల బొందుగుల. సౌందర్య పుట్టగూడెం నమిల భరత్ కుమార్ నేమిలా. ప్రాథమిక పాఠశాల,శ్రీకాంత్ పుట్టగూడెం పాఠశాలకు బహుమతులు లభించాయి. గణితానికి సిహెచ్ ఉదయ్ కుమార్ రఘునాధపురం. ఎస్ సరిత రేణి కుంట ఆంగ్లంలో కే ధనలక్ష్మి పాముకుంట జై మహేందర్ కొండారెడ్డి చెరువు,పరిసరాల విజ్ఞానంలో సి సంతోష్ కుమారి,ఆకుల భాస్కర్ హరిజనవాడ రాజపేట పాఠశాలకు, ఎండి అఖిల్ దూది వెంకటాపురం పాఠశాలలకు బహుమతులు గెలుపొందారు ఈ కార్యక్రమంలో సీఎంఓ పెసర లింగారెడ్డి,ఎంఈఓ చంద రమేష్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు తడక రాజు,మనోజ్ కుమార్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎం. శశికుమార్, ప్రభాకర్, కోటిరెడ్డి,శ్రీనివాసులు, సింగారం ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి విజయలక్ష్మి, వసంత,శోభ,జిల్లా పరిషత్ బాలికల ప్రధానోపాధ్యాయులు కిరణ్మయి, సామ సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.విజేతలకు జ్ఞాపికలను పంపిణీ జరిగింది.

## వినాయక ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకుందాం

*కామేపల్లి, ఆగష్టు 23 ప్రభాత వార్త:*

కామేపల్లి పోలీస్ స్టేషన్ లో కారేపల్లి రూరల్ సిఐ బి. తిరుపతి రెడ్డి, స్థానిక ఎస్సై బి. సాయి కుమార్ ను శనివారం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.జై గణేష్ భక్తి సమితి జిల్లా బాధ్యులు,వైస్ ప్రెసిడెంట్ రాయల వీరన్నాధ్వర్యంలో ఆర్గనైజర్ దేవేండ్ల కోటేశ్వరరావు,మాజీ వార్డ్ మెంబర్ యు.రాము,యూత్ బాధ్యులు జి.నరసింహారావు డి.పవన్ తదితరులు శాంతి కమిటీ సమావేశం అనంతరం మర్యాదపూర్వకంగా కలిసివారిని సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వినాయక నిమజ్జనంలో పాటించవలసిన నియమ నిబంధనలు, అంతరించిపోతున్న భారత జాతీయ కళ లైన కొమ్ము నృత్యం,కోలాటం,బోనాలు భజన సంకీర్తనలు,ఆది వాసుల నృత్యాలు,గిరిజన నృత్యాలు,సనాతన ధర్మానికి సంబంధించిన కళాకృతులు ను ప్రోత్సహించి వినాయక మండపాలలో ప్రదర్శించి అంతరించిపోతున్న జీవ కలలను ఆదరించి వారి జీవనోపాధికి ఇతోధికంగా సహకరించాలని వీరన్న కోరారు.ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించి మండపాలలో అన్నదానాలు, పాఠశాలల్లో పేద విద్యార్థుల చదువుకు కావలసిన పుస్తకాలు,నోట్ బుక్స్ కమిటీ సభ్యులు ఇచ్చి వారి భవిష్యత్తుకు తోడ్పడవ లసిందిగా కోరారు.సర్వమత పెద్దలకు భారతీయ సౌరభత్వం,సోదర భావం, మత సామరస్యంను వివరించడం జరిగింది.

## అస్తమించిన కామ్రేడ్ ఎర్ర సూరీడు

యాదగిరిగుట్ట ,ఆగస్టు 23 , ప్రభాతవార్త:



భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి నిన్న మృతి చెందడంతో ఈరోజు యాదగిరిగుట్టలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో చిత్రపటానికి సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గోదా శ్రీరాములు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి, వామపక్ష విద్యార్థి ఉద్యమాల ద్వారా ఆకర్షితులై విద్యార్థి యువజన సమాఖ్యలలో రాష్ట్ర దేశ స్థాయిలో పనిచేసిన భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా జాతీయ పార్టీ కార్యదర్శిగా దేశ ప్రజలకు కార్మిక కర్షక ఉద్యోగ నిరుద్యోగ సమస్యల పైన ఉద్యమాలు నడిపించిన నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి తెలిపారు నల్లగొండ పార్లమెంటు సభ్యునిగా రెండు సార్లు ఎన్నికై నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి సమస్యల పైన ఫ్లోరైడ్ సమస్యలపై పార్లమెంటులో ప్రాంత సమస్యలను వినిపించినటువంటి ప్రముఖ పార్లమెంటేరియన్ అని కొనియాడారు అదేవిధంగా భారతదేశంలో లక్షలాదిమంది వ్యవసాయ కూలీలకు సంబంధించి ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడంలో రూపకల్పన చేసినటువంటి ఘనత సుధాకర్ రెడ్డి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ సంతాప సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, పేరబోయిన మహేందర్ సిపిఐ మండల కార్యదర్శి కలపెల్లి మహేందర్ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్ ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు పేర బోయిన పెంటయ్య మహిళా సమాఖ్య మండల ప్రధాన కార్యదర్శి ఆరె పుష్ప సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు పేరబోయిన బంగారి, మాటూరు మల్లయ్య,పట్టణ కార్యదర్శి గోపగాని రాజు,అనంతుల నరసింహ,చందు నాయక్,గుండు వెంకటేష్ పేరబోయిన స్వామి, కోనేరు శ్రీను తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## బిజెపి ఆధ్వర్యంలో రాజపేటలో తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన

రాజాపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:



రాజపేట మండల కేంద్రంలో బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. రాజాపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి రాజాపేట మండలంలో ఉన్న అన్ని గొలుసు కట్టు చెరువులకు నీళ్లు అందించాలని, రాజాపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలను ఏర్పాటు చేయాలని, రాజపేట ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ ఏర్పాటు చేసి గైనకాలజిస్ట్ నియమించి 24 గంటల వైద్య సౌకర్యం కల్పించాలని, మదర్ డైరీ లో పెండింగ్ లో ఉన్న పాడి రైతుల పాల బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేసారు. రాజాపేట మండల కేంద్రంలో బైక్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించి ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసనను తెలియజేసి స్థానిక ఎమ్మార్వో ఇంద్రాకర్ అనిత కి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మేకల రమేష్, సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు దాచేపల్లి రాజు, మండల ప్రధాన కార్యదర్శి,, మెండు భగవాన్ రెడ్డి, ఎర్రగోకుల వినోద్, దాచేపల్లి శ్రీనివాస్, బూరుగు శేఖర్ రెడ్డి, గుజ్జ రామచంద్రం, సాధబోయిన శంకర్, చాపురం శ్రీశైలం, మార్క శివ,బర్మ శ్రీశైలం, బిమనపల్లి రమేష్, కటికం నగేష్ , బూరెల శ్రీనివాస్, బొంగోని నర్సింలు, సంగం వేణు, విజయ్ కుమార్, ఉప్పరి మల్లేశం, పారుపల్లి సంజీవరెడ్డి, కాకల్ల నవీన్, గణేష్ నాయక్, రమేష్ నాయక్, కాకల్ల బీరప్ప, బూరుగు వెంకట్, పిట్టల పోచయ్య పోచంగల్ల బాబు, డొంకెన సంపత్, మెండు మాణిక్ రెడ్డి,చెప్పాలా శ్రీశైలం, బొల్ల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్

**తుర్కపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని ఎంపీడీవో లెంకల గీతారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు నిర్మాణ పనులు జరిగినంత వరకు ఫోటోలు కాప్చర్ పూర్తి చేశారా లబ్ధిదారులకు వాళ్ళ ఎకౌంట్లో డబ్బులు జమ అయ్యాయా అని అడిగి తెలుసుకున్నారు. బేస్మెంట్ లెవెల్



పూర్తయిన వారికి ప్రతి సోమవారం లక్ష రూపాయలు వారి ఖాతాలో జమవుతాయని తెలిపారు. గ్రామంలో రెండు ఇండ్ల లబ్ధిదారుల పేర్లు తప్పు పడ్డా యని తెలపడంతో వెంటనే కరప్షన్ చేసి ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరారు. లబ్ధిదారులందరూ త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తిచేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఎంపీఓ వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఏఈ నరేష్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగనారాయణరెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంకెన వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ సముద్రాల వెంకటేష్, వంగ కరుణాకర్ రెడ్డి, చాడ కరుణాకర్‌రెడ్డి, వట్టిపల్లికృష్ణ, రత్నాల చంద్రశేఖర్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి

**నడిగూడెం, ఆగస్టు 23, ప్రభాతవార్త:**

మండలంలోని రత్నవరం గ్రామపంచాయతీలో మల్టీపర్పస్ వర్కర్ గా పనిచేస్తున్న మొలుగూరి నర్సయ్య మృతి బాధాకరమని సిఐటియు జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మృతి పట్ల నివాళులర్పించి సంతాపం తెలిపారు. ప్రభుత్వము మృతుని కుటుంబానికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలన్నారు. భార్యకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిల్లల చదువు బాధ్యత ప్రభుత్వమే తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్యాల రవిచంద్ర, జిల్లా కోశాధికారి గుండు సురేష్, యూనియన్ జిల్లా నాయకుడు చిమట నాగరాజు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నడిగుడ మండల అధ్యక్షుడు సుభాని షేక్, చేకూరి నాగరాజు, శీను, నాయకులు తమలపాకుల విజయ్ ఉపేంద్రమ్మ వెంకటమ్మ, వెంకటరామయ్య, మందుల శ్రీను, రాములు, కమలాకర్, భువనేష్, ప్రమోద్, తీగల అంజయ్య, అల్లి వీరస్వామి, సతీష్, వెంకన్న, మన్సూర్ తదితరులు నరసయ్య మృతికి సంతాపం తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ఆలేరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం డిమాండ్ చేశారు. బిజెపి ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం ఆలేరు ఎమ్మార్వో ఆంజనేయులుకు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో వాగుపై బ్రిడ్జి నిర్మించాలని అదేవిధంగా గుండ్ల గూడెం రైల్వేగేటు వద్ద అండర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని ప్రభుత్వ ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి యూరియా ఇచ్చినప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల బ్లాక్ మార్కెట్ కు తరలించాలని దీంతో ఎరువుల కొరత ఏర్పడిందన్నారు. రైతులకు పంట రుణమాఫీ పూర్తి స్థాయిలో చేయాలన్నారు. కెనాల్ కాలువలను పూర్తి చేసి రైతన్నలకు సాగునీరందించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించక పోవడం వల్ల గ్రామాల్లో అభివృద్ధి కుంటుబడ్డదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందు స్థానిక సమస్యలు పరిష్కరించడం కోరుతూ కొలను పాక గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, జిల్లా కౌన్సిల్ నెంబర్ భోగ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు అంకిరెడ్డి శ్రీనివాస్, శేషత్వం, అమరేందర్, వెంకటేష్, జిల్లా బీజేవైఎం అధికార ప్రతినిధి తీరాల శంకర్, రాజు, బైరి మహేందర్, కట్ట అమరేందర్ రెడ్డి, గడ్డం సందీప్, గిరిబోయిన పరుశరాములు, శివ, పృధ్వి, సంతోష్, రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ములకలపల్లి నుండి గొల్లగూడెం రోడ్డు పనులను ప్రారంభించాలి

**తుర్కపల్లి, ఆగస్టు 23, ప్రభాతవార్త:**




తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామం నుండి గొల్లగూడెం గ్రామం వరకు బీటీ రోడ్డు పనులను ప్రారంభించాలని మాజీ ఎంపీటీసీలు ప్రతిభా రాజేష్, బద్దు నాయక్‌లు అన్నారు. శనివారం ములకలపల్లి గ్రామంలోని ప్రధానరోడ్డు వరకు ర్యాలీతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 2023 వ సంవత్సరంలో ఎస్టీ కార్పొరేషన్ డెవలప్మెంట్ పండ్లు కింద మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ల ఆధ్వర్యంలో 3 కోట్ల 37 లక్షల 50 వేల రూపాయలతో నాలుగు కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, పిఎసిఎస్ డైరెక్టర్ దుబ్బాల రామచంద్రయ్య, మల్లేష్ యాదవ్ , కనకరాజు యాదవ్, ఐలేష్ యాదవ్, వీరేశం యాదవ్, లాలు, రఘు, భాష, బాలరాజు, రంజానాయక్, రాజు నాయక్ పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దారుల మహాగర్జన సన్నాహక సదస్సును విజయవంతం చేయాలి

**అనంతగిరి, ఆగస్టు 23:**



ఈనెల 31న కోదాడలో నిర్వహించే వికలాంగుల, వితంతులు, వృద్ధులు చేయూత పెన్షన్ దారులకు మహా గర్జన సన్నాక సదస్సు పాల్గొని విజయవంతం చేయాలని విహెచ్పిఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు రావి స్నేహలత చౌదరి పిలుపునిచ్చారు. శనివారం మండల పరిధిలోని రంగయ్య గూడెం గ్రామంలో పింఛన్దారులను కలిసి రాష్ట్ర ప్రభుత్వ నుండి జరుగుతున్న అన్యాయాన్ని వారికి వివరించి సన్నాహక సదస్సుకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా రావి స్నేహలత చౌదరి మాట్లాడుతూ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగులకు 6000 వృద్ధులకు వితంతువులకు నేత గీత బీడీ కార్మికులకు 4000 చేయూత పెన్షన్లు అందిస్తానని ఇచ్చిన మాట తప్పిందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు సెప్టెంబర్ 9న హైదరాబాద్ పరేట్ గ్రౌండ్లో జరిగే చేయూత పెన్షన్ దారుల మహా గర్జన విజయవంతం చేసేందుకుగాను కోదాడ లో నిర్వహిస్తున్న మహాగర్జన సన్నాహక సదస్సు లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాంజీ చాంద్ కోసం తదితరులు పాల్గొన్నారు.

# సురవరం సుధాకర్ రెడ్డి సేవలు చిరస్మరణీయం

**ఆలేరు, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



సిపిఐ అఖిలభారత మాజీ కార్యదర్శి, నల్లగొండ మాజీ పార్లమెంట్ సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి సేవలు చిరాత్మరనీయమని ఎన్ ఆర్ ఐ కొండం పవన్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం ఆలేరు మండలం బహదూర్ పేట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను గుర్తుచేస్తూ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు. ఆలేరు పట్టణ కేంద్రంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ఆధ్వర్యంలో సిపిఐ పార్టీ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో పెరపు రాములు, శ్రీశైలం, సంగి మైసయ్య, వస్పరి అయిలయ్య, దొంతుల కళ్యాణ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మమత, వట్టిపల్లి వినయ్, ఉదయ్, పవన్, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# బోనమెత్తిన రాజపేట ఆర్యవైశ్యులు

**రాజపేట, ఆగస్టు 23, ప్రభాతవార్త:**



రాజాపేట మండల కేంద్రంలోని ఆర్యవైశ్య మహిళలు శనివారం బోనాలను సామూహికంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న రాజపేట ఆర్యవైశ్యులు పట్టణ కేంద్రంలో ఉన్న మహిళలు డప్పు చప్పుళ్లతో సామూహికంగా బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. గ్రామదేవతలకు పూజలు చేయడంతో పాటు గడికోటలోని పోచమ్మకు బోనం కుండలోని నైవేద్యాన్ని సమర్పించారు ప్రత్యేక పూజలు చేశారు. మొక్కలు చెల్లించుకున్నారు. మంగళహారతులతో అమ్మవారిని కొలుస్తూ పాటలు పాడారు. ప్రజలను గ్రామాన్ని సంతోషంగా చూసుకుంటూ ఆశీర్వదించాలని ఆర్య వైశ్య మహిళలు కోరారు.

# వామపక్ష ఉద్యమానికి తీరని లోటు

**తుర్కపల్లి, ఆగస్టు 23 ప్రభాత వార్త:**

సిపిఐ అఖిలభారత మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురవరం సుధాకర్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ లింగయ్య, తలారి మాతయ్య ఆవుల కలమ్మ, కోట నాగరాజు, భూక్య లక్ష్మి, సిఐటియు నాయకులు గుండెబోయిన బలరాం, కట్కూరి వెంకటేశం, పల్లె వెంకటేశం, ప్రజాసంఘాల నాయకులు హిరాలాల్, బోళ్ళ ప్రహల్లాద, భాస్కర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారు

**తుర్కపల్లి, ఆగస్టు 23 ప్రభాతవార్త:**



ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని కాంగ్రెస్ మండల మాజీ యూత్ అధ్యక్షుడు బాలు యాదవ్ అన్నారు. శనివారం తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లెబోయిన కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములకలపల్లి గ్రామపంచాయతీని కనీవిని ఎరగని రీతిలో అన్ని విధాలుగా బీర్ల ఐలయ్య అభివృద్ధి చేశారని, శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, కీమా తండా, బొజ్జ తండాకు 12 అంగన్వాడీ సెంటర్లు, జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ కు ఐదు లక్షల రూపాయలతో ప్రహరీ గోడ, కీమా తండా, బోజ్జా తండాలో నీటి ఎద్దడి నివారణకు బోరు పాయింట్ మంజూరు చేశారని అన్నారు. గ్రామంలో బీర్ల ఐలయ్య అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ రోడ్ల మీదికి వస్తే నమ్మే ప్రజలు లేరని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట బిక్షపతి ,బొడ్డు బాల నరసింహ, బానోతు వీరన్న, తునికి రాజు, గుండెబోయిన రమేష్, జిట్ట రాజు, సిల్వేరు నాగరాజు, సిల్వేరు స్వామి, కసిర బోయిన మల్లేష్, గుండెబోయిన భరత్, వల్లపు వేణుగోపాల్, మల్లెబోయిన దయాకర్ బానోతు చింటూ, రాసాల జీవన్ యాదవ్ పాల్గొన్నారు.